ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 22.06.2025 | సంపుటి : 11 సంచిక : 334 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370





తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# యోగాతో విశ్వశాంతి

## ఇది ప్రపంచాన్ని ఏకం చేసింది: మోదీ

- గిన్నిస్ రికార్డును సాధించిన 'యోగాంధ్ర'
- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక
- విశాఖ తీరంలో యోగా చేసిన వేసిన లక్షలాది జనం
- ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వేసిన ప్రధాని

విశాఖ సముద్రతీరంలో రహదారి పొడవునా యోగాసనాలు వేస్తున్న ప్రజలు




'యోగాంధ్ర' గిన్నిస్ సృష్టించిన సందర్భంగా అందుకు సంబంధించిన పత్రాన్ని చూపుతున్న ప్రధాని మోదీ,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాఖపట్టణం(జనంసాక్షి):విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2లో..

## తెలంగాణలోనూ..

- గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా యోగా డే వేడుకలు
- తరలివచ్చిన నగరవాసులు
- వేడుకల్లో చోటుచేసుకున్న స్వల్ప తొక్కిసలాట

హైదరాబాద్(జనంసాక్షి):నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో యోగా డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, మిగతా 2లో..





## కృష్ణానదీ యాజమాన్యబోర్డు ప్రత్యేక సమావేశం 27న..

హైదరాబాద్(జనంసాక్షి):కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం ఈనెల 27న జరగనుంది. బోర్డులో పనిచేస్తున్న ఇంజనీర్లు, ఉద్యోగులకు గతంలో ఇచ్చిన ప్రత్యేక ఇన్సెంటివ్‌లకు సంబంధించిన అంశంపై కేఆర్ఎంబీ ప్రత్యేకంగా భేటీ కానుంది. ప్రత్యేక ఇన్సెంటివ్‌లకు సంబంధించిన మొత్తాన్ని వారి నుంచి రికవరీ చేయాలన్న అంశం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వరకు వెళ్లింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు కూడా ఇచ్చింది. ఇందుకు సంబంధించి రెండు రాష్ట్రాలతో చర్చించి ఓ నిర్ణయానికి రావాలన్న ఉద్దేశంతో బోర్డు ఈనెల 27న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. కృష్ణా బోర్డు 20వ ప్రత్యేక సమావేశం హైబ్రిడ్ విధానంలో జరగనుంది. ఈ మేరకు బోర్డు సభ్యకార్యదర్శి డీఎం రాయిపురే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారులకు సమాచారం ఇచ్చారు.

## డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లు

ప్రభుత్వం కీలక నిర్ణయం 2లో

## తెలంగాణలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరిస్తాం

- రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 8.58లక్షల దరఖాస్తులు వచ్చాయి
- భారాస భ్రష్టుపట్టించిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి): భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా ఇవాళ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, మిగతా 2లో..

## జనంసాక్షి ఎడిటర్‌కు ముందస్తు బెయిల్





ప్రముఖ సీనియర్ న్యాయవాది టి మనోహర్

- రహమాన్‌పై అక్రమ కేసు భావప్రకటన స్వేచ్ఛకు విరుద్ధం
- ప్రముఖ సీనియర్ న్యాయవాది టి మనోహర్ వాదనలు
- యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం

గద్వాల నడిగడ్డ (జనంసాక్షి) : జోగులాంబ గద్వాల రాజోలి మండలం పెద్దధన్వాడ గ్రామంలో పెల్లుబికిన ప్రజాగ్రహం కేసులో జనంసాక్షి ఎడిటర్ ఎంఎం రహమాన్‌కు ముందస్తు బెయిల్ మంజూరైంది. ఆయనను అరెస్టు చేయకుండా గద్వాల జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి ప్రేమలత ఆదేశాలు జారీచేశారు. ఈ నెల 23లోగా మిగతా 2లో..



## కౌశిక్‌రెడ్డి అరెస్టు.. బెయిల్

హైదరాబాద్(జనంసాక్షి):క్వారీ యజమానిని బెదిరించిన కేసులో హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టు అయ్యారు. వరంగల్ సుబేదారి పోలీసులు ఆయనను శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేశారు. అనంతరం వరంగల్‌కి తరలించారు. ఆయనపై బీఎన్ఎస్ సెక్షన్ 308 (2), 308(4), 352 కింద కేసులు నమోదు చేశారు. క్వారీ యజమానిని బెదిరించిన కేసులో హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్న పోలీసులు సుబేదారీ పోలీస్‌స్టేషన్ నుంచి వైద్య పరీక్షల నిమిత్తం అతడిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మిగతా 2లో..

## దేశంలోకెల్లా తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

నాడు అన్ని కంపెనీలకు సులువుగా అనుమతులు

దేశంలో రాష్ట్రానికి ప్రత్యేక స్థానం ఉంది : కేటీఆర్



హైదరాబాద్(జనంసాక్షి):స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. మిగతా 2లో..



## హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్‌ట్యాపింగ్

సీఎంవోను అడ్డాగా చేసుకుని ప్రభాకర్‌రావు తతంగం నడిపించారు : బండి సంజయ్

హైదరాబాద్(జనంసాక్షి):ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పింది తానేనన్నారు. "హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్‌ట్యాపింగ్ జరిగింది. ప్రభాకర్‌రావు చాలా మిగతా 2లో..

## విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి దిక్సూచి కావాలి

- భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి
- ప్రభుత్వం, విద్యుత్ సిబ్బంది ఒక ఆదర్శ కుటుంబం
- ఉద్యోగులు, పెన్షనర్లకు 2 శాతం డీఏ పెంపు
- 71,417 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం
- పెంచిన డిఏ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి
- డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్(జనంసాక్షి):విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలవాలని, రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు డిఏ ప్రకటించి ప్రసంగించారు. ఉద్యోగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతానికి పెంచి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మనసుతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ పెంచిన డిఏ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్ల తోపాటు ఆర్టిజన్స్ కు వర్తిస్తుందని అన్నారు. గతంలో 14.074% గా ఉన్న డీఏను 16.018% శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మిగతా 2లో..

## ఎవరి ఆదేశాల మేరకు ట్యాపింగ్ చేశారు?

ప్రణీత్‌రావును మరోసారి విచారించిన సిట్ అధికారులు వార్త 2లో

## రైతు రాజ్యం కాదు.. బేడీల రాజ్యం



- రాష్ట్రంలో ఆరాచక పాలన నడుస్తోంది
- 22 వేల కుటుంబాలతో ఓఆర్ఆర్ ముట్టడిస్తాం
- రైతు మహాధర్నాలో హరీశ్‌రావు హెచ్చరిక

జిన్నారం(జనంసాక్షి):కేసీఆర్ పాలనలో అందరికీ రైతుబంధు వచ్చిందని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న చాలా ఎకరాలకు రైతుభరోసా రాలేదని తెలిపారు. కేసీఆర్ పెట్టిన పథకాలకు మిగతా 2లో..

## 'మేకిన్ ఇండియా' కార్యక్రమం పూర్తిగా విఫలమైంది

- దీని వల్ల మనకు కేవలం అతుకులు మాత్రమే మిగులుతున్నాయి
- ఈ కార్యక్రమం వల్ల మనకంటే చైనాకే ఎక్కువ లాభం
- దేశంలో తయారీ రంగం తగ్గుతుండడంతో నిరుద్యోగం పెరిగింది: రాహుల్ గాంధీ



2లో

## 'సింధూ' ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదు

ఆ నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తాం

పాక్ గొంతు ఎండాల్సిందే

అమిత్ షా పునరుద్ఘాట



2లో



## గాజా, ఇరాన్‌లపై ఇజ్రాయిల్ దాడులు సరికాదు

ఈ విషయంలో భారత్ మౌనం వీడాలి: సోనియా

న్యూఢిల్లీ (జనంసాక్షి):ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఖండించారు. మోదీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై సోనియా స్పందించారు. మిగతా 2లో..

## ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం




- దాడుల్లో 'ఖుద్స్ ఫోర్స్' కమాండర్ మృతి
- యుద్ధంలో అమెరికా చేరితే మాకే కాదు.. ప్రతి ఒక్కరికీ ప్రమాదమే: ఇరాన్ మంత్రి
- ఇజ్రాయెల్‌కు అంత సీన్‌లేదు : ట్రంప్
- తమ సాయం లేకుండా ఇరాన్ భూగర్భ అణుకేంద్రాన్ని ధ్వంసం చేసే సామర్థ్యం ఆ దేశానికి లేదని వెల్లడి
- ఇరాన్ అణ్వాయుధాలే తయారుచేస్తోందనడానికి ఆధారాల్లేవు: పుతిన్

టెల్అవీవ్,టెహ్రాన్(జనంసాక్షి):ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య యుద్ధం తొమ్మిదో రోజుకు చేరింది. టెహ్రాన్‌లోని అణు కేంద్రాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దళాలు దాడులు కొనసాగిస్తున్నాయి. తాజాగా ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. ఇరాన్‌లోని కీలక అణు కేంద్రానికి నిలయమైన ఇస్ఫహాన్ నగరంపై ఇజ్రాయెల్ దళాలు దాడులు జరిపినట్లు ఇరాన్ తాజాగా పేర్కొంది. అయితే, ఈ దాడిలో ఎలాంటి ప్రమాదకర వాయువులు లీక్ అవ్వలేదని తెలిపింది. అక్కడ అణ్వాయుధాల తయారీకి అవసరమయ్యే పరికరాలు, ప్రాజెక్టులు ఉన్నట్లు వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడులతో ఇస్ఫహాన్ నగరం పేలుళ్లతో దద్దరిల్లినట్లు తెలిపింది. మరోవైపు ఖొండాబ్ అణు పరిశోధనా రియాక్టర్ సమీపంలోని ప్రాంతంపై కూడా ఇజ్రాయెల్ మిగతా 2లో..

## ఇరాన్‌లో భూకంపం..

అణు పరీక్షలే కారణమా? వార్త 9లో



## ట్రంప్ మళ్లీ పాతపాటే..

భారత్- పాక్ యుద్ధం నేనే ఆపా.. ఇదే కాదు ఇతర దేశాల మధ్య యుద్ధాల్నీ ఆపుతున్నాను అయినా నాకు నోబెల్ రాదేమో.. ట్రంప్ నైరాశ్యం

నోబెల్ శాంతి బహుమతి 2026కి అమెరికా అధ్యక్షుడి పేరును ప్రతిపాదించిన పాక్

వాషింగ్టన్(జనంసాక్షి):భారత్–పాక్‌ల మధ్య తానే యుద్ధం ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాతపాటే పాడారు. తాను ఇలా ఎన్ని దేశాల మధ్య యుద్ధాలు ఆపినా మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
22.06.2025

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ నారాయణ ప్రభంజనం




**కరీంనగర్ బ్యూరో, (జనంసాక్షి) :** ఇంటర్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ నారాయణ ప్రభంజనం సృష్టించినది. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మార్కుల సునామి సృష్టించి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారని ఏజిఎం తిరుపతి తెలిపారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు గాను టి. సిద్ధార్థ్ 468, బి. అక్షిత్ సాయి 467, కే. హన్సిక 467, డి. మణికంఠ 466, కే. ప్రీతిక 466, బి. లక్ష్మీ నిహల్ 466, డి. వినూత్న 466, టి. వంశీకృష్ణ 466, బి. విజ్ఞతేజ 466, ఏం. సాయి గణేష్ 466, ఎం. శివ వెంకట్ శాస్త్ర 465, జే. నిహాల్ 465, కే. కౌసల్య 465, కే. కశ్యప్ 465. బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను అలీనా ఇక్రా 438, జి. లక్ష్మీ ప్రసన్న 437, ఎం. శ్రీ సంహిత 436, ఏ. అర్చన 433, మార్కులు సాధించి రికార్డ్ సృష్టించడం సంతోషకరమైన విషయం అన్నారు. తల్లిదండ్రుల కళ నెరవేర్చే విధంగా విద్యార్థులకు కృషి కొనసాగాలని సూచించారు. జిఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు, కోర్ డీన్ నటరాజన్, అసోసియేట్ కె. రమేష్ రెడ్డి, ఏజియం ఎస్ తిరుపతి విద్యార్థులను తల్లిదండ్రులను అభినందించారు.


**తెలంగాణ ప్రభుత్వము**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)**
**నాగర్‌కర్నూల్ జిల్లా**

జి2/636/2025 తేది: 23-05-2025
గెజిట్ నెం.44/2025

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

**ఫారం - 6**
**ప్రాథమిక ప్రకటన**

[illegible]

షెడ్యూల్
గ్రామము: లట్టుపల్లి మండలం: బిజినేపల్లి జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 449 | పట్టా | మెట్ట | 1.08 | [illegible] | 479 | 452 | 436 | 450 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 2 | 450 | పట్టా | మెట్ట | 0.14 | [illegible] | 479 | 479 | 479 | 479 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 3 | 479 | [illegible] | మెట్ట | 1.37 | [illegible] | 449 | 452 | 446 | 467 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 4 | 487 | పట్టా | మెట్ట | 0.09 | [illegible] | 490 | 479 | 479 | 479 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | మొత్తం | | | 3.28 | | | | | | | | | |

[illegible]

DIPR RO.No.255/LA/PP/Advt/Pub/2025-26


# యోగాతో విశ్వశాంతి

వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ... 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు.

### గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది.

### తెలంగాణలోనూ..

సీఎస్ రామకృష్ణారావు హాజరయ్యారు. ప్రజలకు యోగా విశిష్ఠతను వివరించారు. నగరవాసులు పెద్దఎత్తున పాల్గొని ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో యోగా వేడుకలు నిర్వహించారు. అయితే.. ఈ కార్యక్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. గేట్ నంబర్2 వద్ద బ్రేక్‌ఫాస్ట్ పంపిణీ దగ్గర స్వల్ప తోపులాట జరిగింది. ఈ ఘటనలో స్పృహ కోల్పోయిన ఓ యువతిని సమీపంలోని ఆస్పత్రికి పోలీసులు తరలించారు. ఆమెను గాంధీ మెడికల్ కాలేజీ నర్సింగ్ విద్యార్థినిగా గుర్తించారు.

## ఎవరి ఆదేశాల మేరకు ట్యాపింగ్ చేశారు?

**హైదరాబాద్(జనంసాక్షి):** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు మరోసారి విచారించారు. 5 గంటల పాటు ప్రణీత్ రావును సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఉదయం 11గంటలకు హాజరయిన ప్రణీత్ రావు...విచారణ ముగిసిన తర్వాత సాయంత్రం 4గంటలకు తిరిగి వెళ్లిపోయారు. ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారు, అప్పటి పోలీసు ఉన్నతాధికారుల ప్రమేయం ఈ వ్యవహారంలో ఏ మేరకు ఉందనే కోణాల్లో విచారణ కొనసాగినట్లు సమాచారం.

## రైతు రాజ్యం కాదు.. బేడీల రాజ్యం

కోతలు పెట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు. సంగారెడ్డి జిల్లాలోని జిన్నారంలో భారాస ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో హరీశ్‌రావు, భారాస ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రైతు భరోసా రాని రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రెండు రైతుభరోసా నిధులు సీఎం ఇవ్వలేదని చెప్పారు. కరోనా వచ్చినా భారాస హయాంలో రైతుబంధు ఇచ్చారని పేర్కొన్నారు. రైతులకు బేడీలు వేసి జైలులో పెట్టిన చరిత్ర రేవంత్‌రెడ్డిదని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది రైతు రాజ్యం కాదు.. బేడీల రాజ్యమని ఎద్దేవా చేశారు. గతంలో రేవంత్‌రెడ్డి తనపై కేసు పెట్టారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రియల్ ఎస్టేట్ పడిపోయిందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్‌ఆర్‌ను దిగ్బంధం చేస్తామని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు.

## 'మేకిన్ ఇండియా' కార్యక్రమం పూర్తిగా విఫలమైంది

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రం చేపట్టిన 'మేకిన్ ఇండియా' కార్యక్రమం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. దాని వల్ల మనకు కేవలం అతుకులు మాత్రమే మిగులుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమం వల్ల మనకంటే ఎక్కువగా చైనానే లాభాలు ఆర్జిస్తోందని ఆరోపించారు. దేశంలో తయారీ రంగం తగ్గుతుండడంతో నిరుద్యోగం పెరిగిందన్నారు. దిల్లీలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ 'నెహ్రూ ప్లేస్'లో పర్యటించిన రాహుల్ గాంధీ.. అక్కడ పనిచేసే ఇద్దరు టెక్నీషియన్లతో ముచ్చటించారు. అందుకు సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో పంచుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంపై విమర్శలు గుప్పించారు. "మేకిన్ ఇండియా తో ఫ్యాక్టరీ రంగం అమాంతం పెరుగుతుందని కేంద్రం చెప్పింది. మరి ఎందుకు తయారీ రికార్డు కనిష్ఠానికి పడిపోయింది? యువత నిరుద్యోగిత రేటు ఎందుకు భారీగా పెరిగింది? అని అన్నారు

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సరికాదు

భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్- భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్- ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని అన్నారు

## డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లు

ప్రభుత్వం రూ. 2016 మంజూరు చేసింది. బీఆర్ఎస్ హయాంలో కేవలం 4011 మందికి మాత్రమే డయాలసిస్ పేషెంట్లకు ఆసరా పింఛన్లు వచ్చేవి. ఒక్క మే నెలలోనే అంతకు మంచి పెన్షన్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది.

## 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య

**హైదరాబాద్(జనంసాక్షి):** అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్యనభ్యసించేందుకు ఇక నుంచి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఫైలుపై తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం చేశారు. సచివాలయంలో 2వ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రిగా శనివారం ఉదయం ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 844 మంది దివ్యాంగులకు రూ.5 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే యూనిట్ల మంజూరు, అదేవిధంగా దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా 2367 మందికి 3.50 కోట్లను పంపిణీ చేసే ఫైలుపై సంతకం చేశారు.

## కౌశిక్‌రెడ్డి అరెస్టు..బెయిల్

వైద్య పరీక్షలు ముగిసిన తర్వాత కోర్టులో హాజరుపరచనున్నారు.

**కౌశిక్‌రెడ్డికి బెయిల్ మంజూరు**

వరంగల్ న్యాయ విభాగం: హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట లభించింది. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన న్యాయస్థానం అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వారీ యజమానిని బెదిరించిన కేసులో పోలీసులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కాజీపేట రైల్వే కోర్టులో హాజరుపర్చారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేశారని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌశిక్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. భారాస నేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. కాజీపేట కోర్టు.. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన అనంతరం భారాస నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి పోరాడుతున్నందుకే అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్ల క్రితం కేసులో అరెస్టు చేసి, కుట్ర పూరితంగా సెక్షన్లు మార్చారని ఆరోపించారు. పోలీసులు పెట్టిన సెక్షన్లు సరైనవి కావని తమ న్యాయవాదులు వాదించారని తెలిపారు.

## విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి దిక్సూచి కావాలి

పెంచిన డిఎ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. పెంచిన డీఏతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల 11.193 కోట్ల రూపాయల భారం పడుతుందని తెలిపారు. భవిష్యత్తు డిమాండ్‌కు పెట్టిపు విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటినుంచే రాష్ట్ర ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 తీసుకువచ్చి 2029-30 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఒక ఆదర్శ కుటుంబం అని అభివర్ణించారు. ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రత్నాకర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శివాజీ, యూనియన్ నేతలు సాయిబాబా, శ్రీధర్ , పవర్ డిప్లమా నాయకుడు బేసిరెడ్డి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకుడు శ్యామ్ మనోహర్, 1535 యూనియన్ నాయకులు వజీర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు సత్యనారాయణ, టీఆర్‌వీకేఎస్ పాల్గొన్నారు.

## తెలంగాణలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరిస్తాం

వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముం దురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితం గా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రెవెన్యూ సదస్సులకు ముం దురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలనుఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అం దజేయడం జరిగిందన్నారు

## .దేశంలోకెల్లా తెలంగాణలోనే స్టార్టప్ అత్యంత విజయవంతమైంది

2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు.

## ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం

దాడులు జరిపినట్లు పేర్కొంది. మరోవైపు టెహ్రాన్‌లోని దజనుకుపైగా సైనిక స్థావరాలపై గురువారం రాత్రి 60కి పైగా తమ ఫైటర్ జెట్లు దాడి చేశాయని, 120కిపైగా బాంబులను ప్రయోగించాయని ఇజ్రాయెలీ వైమానిక దళం శుక్రవారం వెల్లడించింది. క్షిపణి భాగాలను తయారుచేసే సైనిక పారిశ్రామిక ప్రదేశాలపైన, క్షిపణి ఇంజిన్ల కోసం ఉపయోగించే ముడి పదార్థాలను తయారు చేసే ప్రదేశాలపైన ఫైటర్ జెట్లు దాడి చేసినట్లు ఎక్స్ వేదికగా ఇజ్రాయెల్ వైమానిక దళం తెలిపింది.

### 'ఖుద్స్ ఫోర్స్' కమాండర్ హతం

ఇరాన్‌లోని ముఖ్య ప్రదేశాలు, కీలక నేతలే లక్ష్యంగా ఇజ్రాయెల్ బాంబు దాడులతో టెహ్రాన్‌పై విరుచుకుపడుతోంది. టెల్ అవీవ్ దాడుల్లో ఇప్పటికే ఎందరో కీలక నేతలను కోల్పోయిన టెహ్రాన్‌కు మరో దెబ్బ తగిలింది. తాజాగా ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ ఆయుధాల సరఫరా విభాగం కమాండర్ బెహ్నామ్ షాహరియారీ హతమయినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. యుద్ధంలో ఇజ్రాయెల్‌తో అమెరికా జట్టు కడితే కేవలం ఇరాన్‌కే కాకుండా ప్రతి ఒక్కరికీ ప్రమాదం పొంచి ఉన్నట్లే అని ఇరాన్ మంత్రి అన్నారు.

### ఇజ్రాయెల్‌కు అంత సీన్‌లేదు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెల్‌అవీవ్‌ను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ సాయం లేకుండా ఫోర్డ్‌లోని భూగర్భ అణుకేంద్రాన్ని నాశనం చేసే సామర్థ్యం ఇజ్రాయెల్‌కు లేదన్నారు. అమెరికా సాయం లేకుండా ఇరాన్‌కు చెందిన ఫోర్డ్ భూగర్భ అణుకేంద్రాన్ని నాశనం చేసే సామర్థ్యం టెల్‌అవీవ్‌కు లేదన్నారు. ఇప్పుడా దేశాన్ని ఆపకపోతే.. అతి తక్కువ సమయంలోనే అణ్వాయుధాలను తయారు చేస్తోందని.. అది ఇజ్రాయెల్‌కు పెను ప్రమాదంగా పరిణమిస్తుందని తెలిపారు. నాజీల దురాగతాల నుంచి తాము పాఠాలు నేర్చుకున్నాం కాబట్టి.. మరోసారి బాధితులుగా మిగలాలనుకోవట్లేదని అందుకే 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో టెహ్రాన్‌పై దాడులు కొనసాగిస్తున్నామని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేస్తోందని ఆరోపించారు. దీనిని నివారించడానికి తమ దేశంతో అణు ఒప్పందం చేసుకోవాలని సూచించారు. అలా కాని పక్షంలో పరిస్థితులు మరింత తీవ్రంగా ఉంటాయని పలుమార్లు ఇరాన్‌ను హెచ్చరించారు. ఈ యుద్ధంలో అమెరికా చేరికపై స్పష్టతనివ్వనప్పటికీ.. టెహ్రాన్ ఇప్పటికే హద్దులు దాటిందని, దీనిపై స్పందించడం ఆలస్యమైందన్నారు.

### ట్రంప్ మళ్లీ పాతపాటే..

తనకు నోబెల్ శాంతి బహుమతి రాదని ఆయన నైరాశ్యం వ్యక్తంచేశారు. నోబెల్ శాంతి బహుమతి-2026కి ట్రంప్ పేరును పాక్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తన ట్రూత్ సోషల్ వేదికగా పెట్టిన ఓ పోస్టులో ట్రంప్ ఇలా పేర్కొన్నారు. కాంగో- రువాండా మధ్య అద్భుతమైన ఒప్పందాన్ని ఏర్పాటుచేశానని పేర్కొన్న ఆయన అందుకు తాను చాలా సంతోషంగా ఉన్నానన్నారు. ఇది హింసాత్మక రక్తపాతానికి, పౌరుల మరణాలకు దారితీసిన ఇతర యుద్ధాల కన్నా పెద్దదని, దశాబ్దాలుగా కొనసాగుతుందన్నారు. ఇరువర్గాలు ఒప్పందపత్రాలపై సంతకం చేసేందుకు వాషింగ్టన్‌కు రానున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఇది ఆఫ్రికాకు, ప్రపంచం మొత్తానికి గొప్ప రోజుగా అభివర్ణించారు. అయితే, తాను ఇలాంటివి ఎన్ని చేసినా నోబెల్ బహుమతి లభించదన్నారు. భారత్-పాక్‌ల మధ్య లేదా సెర్బియా-కొసావో మధ్య యుద్ధాలను ఆపినందుకు తనకు నోబెల్ శాంతి బహుమతి లభించదని అసహనం వ్యక్తంచేశారు.

## జనంసాక్షి ఎడిటర్‌కు ముందస్తు బెయిల్

రాజోలి పోలీస్ స్టేషన్‌లో హాజరై స్టేషన్ బెయిల్ తీసుకునేలా యాంటిసిపెటరీ బెయిల్‌ను న్యాయస్థానం మంజూరుచేసింది. ప్రముఖ సీనియర్ న్యాయవాది టి మనోహర్ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని వాదించారు. జనంసాక్షి పత్రిక ఎడిటర్ రహమాన్ ఒక కాలుష్య పరిశ్రమను వ్యతిరేకిస్తూ కథనాలు రాయడం ఎంతమాత్రం తప్పుకాదని, దీనికి కేసులు నమోదు చేసి వేధించడం భావ ప్రకటన స్వేచ్ఛ ఆర్టికల్ 19(ఎ)కు విరుద్ధమని పేర్కొన్నారు. మహిళా రైతు మరియమ్మపై ఇథనాల్ ఫ్యాక్టరీ ప్రైవేటు సైన్యం దాడి చేయడం వల్లనే ఆత్మరక్షణ కోసం రైతులు ప్రతిఘటించారని, ప్రాణ రక్షణ, ఆస్తి రక్షణ సెల్ఫ్ డిఫెన్స్ కిందకే వస్తాయని తన వాదనలు వినిపించారు. 16 సెక్షన్లపై కేసులు నమోదు చేయడం పట్ల విస్మయం వ్యక్తంచేసిన న్యాయవాది మనోహర్.. ఇకపై పెట్టడానికి పోలీసులకు సెక్షన్లే మిగల్లేదని అన్నారు. రైతుల పోరాటాలను, కాలుష్య కారకాలను కండ్లకు కట్టినట్టు ప్రచురించడం నేరమెట్లా అవుతుందని, ఇలాంటి వార్తలు రాసిన పత్రికా ఎడిటర్లపై కేసు నమోదు చేయడమంటేనే పత్రికా స్వేచ్ఛకు విరుద్ధమని వాదించారు. ఇటీవల సుప్రీం కోర్టులో కొమ్మినేని శ్రీనివాసరావుపై ఏపీ పోలీసులు బనాయించిన అక్రమ కేసులో వచ్చిన తీర్పును ఆయన ఉదాహరించారు. భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రతిక స్వేచ్ఛను కాపాడాలని కోరారు. ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపితే రాజ్యాంగ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. సంఘటన జరిగిన జూన్ 4 నాడు రహమాన్ పెద్ద ధన్వాడలో లేరని, హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షా కేంద్రంలో ఉన్నారని ఆధారాలతో సహా కోర్టుకు తెలిపారు. న్యాయవాది మనోహర్ వాదనలతో ఏకీభవించిన కోర్టు.. జనంసాక్షి ఎడిటర్‌ను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. 25 వేల పూచీకత్తుతో ఈ నెల 23లోగా రాజోలి పోలీస్ స్టేషన్‌లో హాజరై స్టేషన్ బెయిల్ తీసుకునేలా యాంటిసిపెటరీ బెయిల్‌ను మంజూరు చేసింది.

## హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్‌ట్యాపింగ్

మంది జీవితాలను నాశనం చేశారు. భారాస నేతలు, వారి భార్యల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలి. పెద్దాయన చెబితే ఫోన్ ట్యాపింగ్ చేశామని ఇప్పటికే రాధాకిషన్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభాకర్‌రావు అండ్ కోను కాపాడే ప్రయత్నాలు చేస్తోంది. ప్రభాకర్‌రావు భారత్‌కు వచ్చేముందు కేటీఆర్ అమెరికా ఎందుకు వెళ్లారు? నాకు సిట్ అధికారుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వారు వచ్చి విచారిస్తామన్నారు" అని బండి సంజయ్ తెలిపారు.

## 'సింధూ' ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఈ ఒప్పందం నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని ఆయన మండిపడ్డారు. ఇన్నాళ్లూ దాయాది అన్యాయంగా నీళ్లు అందుకుందని, ఇకపై నీటి కొరతతో అల్లాడిపోవాల్సిందేనని దుయ్యబట్టారు.


**తెలంగాణ ప్రభుత్వము**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)**
**నాగర్‌కర్నూల్ జిల్లా**

జి2/722/2025 తేది: 05-06-2025
గెజిట్ నెం.60/2025

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

**ఫారం - 6**
**ప్రాథమిక ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా **తాడూర్** మండలములోని **గోవిందాయిపల్లి** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.1.07** గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరి కెనాల్ -28** (MINOR-left 9) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టరు నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ॥లు 1.07 గుం॥** భూమి **డిస్ట్రిబ్యూటరి కెనాల్ -28** (MINOR-left 9) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము: గోవిందాయిపల్లి మండలం: తాడూర్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 226 | పట్టా | మెట్ట | 0.13 | కె.వాసుగౌడు తండ్రి రాములు గౌడు(0.03) కె.పెంటయ్య గౌడు తండ్రి రాములు గౌడు (0.10) కౌకుంట్ల నిర్మల భర్త నరెందర్ గౌడు బెట్టరి నర్సయ్య తండ్రి పాపయ్య [illegible] | 224 | బాట | 225 | 224 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 225 | బావి పట్టా | మెట్ట | 0.22 | [illegible] | 204 | బాట | 201 | 226 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 3 | 204 | పట్టా | మెట్ట | 0.12 | [illegible] | 202 | 225 | 201 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | మొత్తం | | | 1.07 | | | | | | | | | |

[illegible]

DIPR RO.No.250/LA/PP/Advt/Pub/2025-26

# అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉపాధ్యక్షురాలు అనితకు డాక్టరేట్



హైదరాబాద్ (జనంసాక్షి) : అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉపాధ్యక్షురాలు అనితకు డాక్టరేట్ లభించింది. "మిత్ర కవిత్వం – సమగ్ర పరిశీలన" అనే అంశంపై ప్రొఫెసర్ చింతకింది కాశీం పర్యవేక్షణలో ఆమె పరిశోధన పూర్తి చేశారు. ఆరు అధ్యాయాలుగా విభజించుకున్న మిత్ర కవిత్వాన్నంతా సమగ్రంగా పరిశీలించారు. మొదటి అధ్యాయంలో కరీంనగర్ జిల్లా వేములవాడ లో పుట్టి పెరిగిన మిత్ర జీవిత విషయాల్లో బాల్యం, విద్యాభ్యాసం, ఉద్యమ జీవితం, అజ్ఞాత జీవితం, శాంతి చర్చలు, జైలు జీవితం వంటి విషయాలను గురించి చర్చించి కవిగా మారిన పరిస్థితులను వివరించారు. రెండవ అధ్యాయంలో మిత్ర కవిత్వంలోని విప్లవ దృక్పథాన్ని గురించి వివరిస్తూ పాటల్లో విప్లవ దృక్పథాన్ని, వచన కవిత్వంలో ఉన్న విప్లవ దృక్పథాన్ని ఎత్తి చూపారు. మూడవ అధ్యాయంలో మిత్ర కవిత్వంలోని అస్తిత్వ దృక్పథంలో భాగంగా తెలంగాణ అస్తిత్వాన్ని, దళితవాదం, స్త్రీవాదం, ఇతర అస్తిత్వాలలోని బీసీలు, మైనారిటీలు, ఆదివాసీలు, వికలాంగులకు సంబంధించిన కవిత్వాన్ని అంతటిని పరిశీలనాత్మకంగా వివరించారు. నాల్గవ అధ్యాయంలో మిత్ర కవిత్వం ప్రపంచీకరణ అనే అంశంగా ఎంచుకొని బహుళ జాతి కంపెనీల విధ్వంసకర నమూనాలను ప్రశ్నిస్తూ సాగిన మిత్ర కవిత్వంలోని కులవృత్తుల విధ్వంసం, మానవ సంబంధాల విచ్ఛిన్నం అనే అంశాల గురించి తెలియపరిచారు. ఐదవ అధ్యాయంగా మిత్ర స్మృతి కవిత్వంలో కమ్యూనిస్టు ఉద్యమాల్లో, సామాజిక ఉద్యమాల్లో అసువులు బాసిన ఎందరో వీరుల స్మృతి పాటలను పరిశీలించి వాటిని విప్లవ వీరుల స్మృతి, మేధావుల స్మృతిగా విభజించి విశ్లేషించారు. ఆరవ అధ్యాయంగా మిత్ర కవిత్వంలోని శిల్ప నైపుణ్యాలను అందులోని భాష, ప్రతీకలు, భావుకత, వర్ణనాత్మకత మొదలైన విషయాలన్నింటినీ కవిత్వ లక్షణాలకు అన్వయించి వివరించారు. విప్లవోద్యమంలో విప్లవ నాయకునిగా కొనసాగుతూ ఒక చేతిలో పెన్ను మరొక చేతిలో గన్ను పట్టి 25 సంవత్సరాల కాలం పాటు అజ్ఞాత జీవితం గడిపిన మిత్ర కవిత్వాన్ని సమూలంగా విభజించి విశ్లేషిస్తూ మిత్రను 'విప్లవ కవిగా' తమ పరిశోధన ద్వారా నిరూపించిన సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ సందర్భంగా ఆమెను అభినందించిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు ప్రజా యుద్ధభేరి విమలక్క అనిత జీవిత నేపథ్యాన్ని మీడియాతో పంచుకున్నారు. అనిత కుమారి వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని బొమ్రాస్పేట్ మండలం రేగడిమైలారం గ్రామంలో పుట్టిన పేదింటి బిడ్డ. ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న రోజుల్లోనే తండ్రిని కోల్పోయింది. తల్లి కూలి నాలి చేసి తమ బిడ్డను చదివించుకుంది. తోబుట్టువులు సైతం తన చదువుకు అండగా నిలిచారు. తెలంగాణ ఉద్యమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యలో చేరిన తర్వాత ఉన్నత చదువులు చదివించడం దిశగా మా సంస్థ ఎంతో ప్రోత్సహించింది. అరుణోదయ సంస్థ కార్యాలయంలోనే ఉండి డిగ్రీ ద్వితీయ సంవత్సరం, ఎంఏ తెలుగు పూర్తి చేసింది. ఈ విధంగా ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎంతో తోడ్పాటునందించాము. ఈ క్రమంలో అనిత కుమారి ఉద్యమ పాటలపై, ఉద్యమ సాహిత్యం పై మరింత మక్కువ పెంచుకొని మా సంస్థ ఎక్కువగా ప్రజల్లోనికి తీసుకెళుతున్న మిత్ర కవిత్వం పై పరిశోధన చేయటానికి పూనుకుంది. తెలంగాణ ఉద్యమంతో పాటు మరెన్నో సామాజిక ఉద్యమాల్లో పాల్పంచుకుంటూనే ఉన్నత చదువులను నిర్లక్ష్యం చేయకుండా పీహెచ్డీ పూర్తి చేసింది. ఈ పరిశోధనకు ప్రొఫెసర్ చింతకింది కాశీం పర్యవేక్షణ అందించడం కూడా ఎంతో సంతోషదాయకం. స్ఫూర్తిదాయకం. ప్రగతిశీల భావాలు కలిగిన ఉస్మానియా లా కళాశాల విద్యార్థి నల్గొండ జిల్లా వాస్తవ్యులు పురం వెంకటేష్ ను జీవిత సహచరునిగా స్వీకరించింది. ప్రజా సమస్యలు ప్రజా సాహిత్యమే లక్ష్యంగా చేసుకొని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖలో పార్ట్ టైం అధ్యాపకురాలిగా ఎంతోమంది విద్యార్థులను సాహిత్యకారులుగా, ఉపన్యాసకులుగా తీర్చిదిద్దుతుంది. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా అదే గ్రామీణ ప్రాంతాల నుంచి విశ్వవిద్యాలయానికి ఉన్నత విద్యను అభ్యసించడానికి వచ్చిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. నేను బిడ్డగా స్వీకరించిన నా అరుణోదయ బిడ్డ అనిత అత్యున్నత డిగ్రీని పొందడం నాకే కాదు నా సంస్థ కార్యకర్తలందరికీ ఆదర్శమని తెలియజేశారు. ఈ సందర్భంగా తమ సాంస్కృతిక సైన్యంలో భాగమై ఆటుపోట్లను సైతం లెక్కచేయకుండా ముందుకు సాగిన అనిత కుమారి జీవితాన్ని, ప్రజా ఉద్యమాల పట్ల ఆమెకున్న అంకిత భావాన్ని, సాంస్కృతిక సైన్యాన్ని తయారు చేయడంలో ఆమె పట్టుదలను ఆదర్శంగా తీసుకుని యువతరమంతా ముందుకు సాగాలని పిలుపునిస్తూ అరుణోదయ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి మల్సూర్, ప్రధాన కార్యదర్శి రమేష్ పోతుల, ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి ప్రభాకర్ మరియు రాకేష్, కోశాధికారి భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూతన్, గంగ, లింగన్న, రామన్న, చిన్నన్న, స్వామి తదితరులు అందరూ అభినందనలు తెలియజేశారు.

# కౌశిక్ రెడ్డిని దేశం దాటించే ప్రయత్నం

**డబ్బుల కోసం దందాలు చేస్తూ పట్టుబడ్డాడు**

**ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆగ్రహం**




హైదరాబాద్, జూన్ 21 (జనంసాక్షి) : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఖండిస్తున్నందుకు సిగ్గుండాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడారు. తమ ఎమ్మెల్యే బ్లాక్ మెయిలర్ అని హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు బాధ పడుతున్నారని చెప్పారు. కౌశిక్‌రెడ్డిని గెలిపించినందుకు చాలా బాధపడుతున్నారని పేర్కొన్నారు. పైసల దందాలో కౌశిక్‌రెడ్డి అరెస్ట్ అయ్యారని ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీష్‌రావు ఒక్క దొంగకి సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి ఏమైనా ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు. పైసల కోసం క్రషర్ వాళ్లని బ్లాక్‌మెయిల్ చేసినందుకు కౌశిక్‌రెడ్డిని తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారని చెప్పారు. కౌశిక్‌రెడ్డిది బ్లాక్‌మెయిల్ చరిత్ర అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆరోపించారు. ప్రజలను మోసం చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని విమర్శించారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి కౌశిక్‌రెడ్డి చాలా పైసలు తీసుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దొంగలను బయట దేశాలకు పంపించినట్లుగా కౌశిక్‌రెడ్డిని కూడా దేశం దాటించాలని చూశారని ఆరోపించారు.

# ఆచార్య జయశంకర్ ఒక చారిత్రక పురుషుడు

**పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్**




హన్మకొండ (జనంసాక్షి) : మూడు దశల్లో ముల్కి, జై తెలంగాణ, మలిదశ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని తెలంగాణ ఏర్పాటును చూడకుండానే కన్నుమూసిన ఆచార్య జయశంకర్ ఒక చారిత్రక పురుషుడు అని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మల్లేశ్వర్ అన్నారు. హనుమకొండలోని కేయూ జంక్షన్ లో ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా సారు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ముఖ్య అతిథి గా విచ్చేసిన పాస్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుచూ తెలంగాణ ధ్యాసగా, తెలంగాణ లక్ష్యంగా బతికినటువంటి ప్రొఫెసర్ జయశంకర్ సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. కొత్తపల్లి జయశంకర్ 1995 నుండి సిద్ధాంతకర్తగా రాష్ట్రమంతా కలేతిరిగి, తెలంగాణ రాష్ట్రం రాజకీయ ప్రక్రియ ద్వారానే సాధ్యమని ఉద్యమకారులను ఒప్పించడంలో జయశంకర్ విజయం సాధించారు, తెలంగాణ చారిత్రక పురుషుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆవిర్భావాన్ని చూడకుండానే 21జూన్, 2011న కన్నుమూశారని, సారు ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ జాతి ఎన్నడు మరువపోదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు బాబు యాదవ్, పాస్ నాయకులు, పోశాల రాజకుమార్ గౌడ్ మోతే చిరంజీవి, ప్రనూప్ పు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ విగ్రహానికి బండ ప్రకాష్ నివాళి



వరంగల్ ఎంజీఎం, జూన్ 21(జనంసాక్షి): తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం హనుమకొండ లోని ఏకశిలా పార్కు లో గల ఆ మహనీయుని నిలువెత్తు విగ్రహానికి తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ డా.బండా ప్రకాష్ తో కలిసి బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్, కమిషనర్ పార్క్ ఆవరణలో కలియ తిరిగిన నేపథ్యం లో స్థానిక వాకర్ అసోసియేషన్ సభ్యులు పార్కులో నెలకొని ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువస్తూ పార్కులో ఉత్తరం వైపు ఉన్న ఖాళీ స్థలంలో గ్రంథాలయ ఏర్పాటుకు గతం లో హామీ ఇవ్వడం జరిగిందని, అట్టి స్థలంలో గ్రంథాలయం ఏర్పాటు చేయని క్రమంలో ఆక్రమణకు గురి అయ్యే అవకాశం ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని, పార్కులో పొడవైన చెట్ల తో గ్రీనరీ బాగుందని ఆహ్లాదాన్ని పంచేలా పూల మొక్కలను కూడా నాటాలని ఈ సందర్భం గా మండలి డిప్యూటీ చైర్మన్ కమిషనర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌వి చిల్లర రాజకీయాలు : దాసోజు శ్రవణ్



హైదరాబాద్, జూన్21 (జనంసాక్షి) : సీఎం రేవంత్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలపై నరనరాన విషం నింపుకుని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. మోదీని నొప్పించ కుండా.. చంద్రబాబును మెప్పించాలి అనే ధోరణితో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. మిడిమిడి జ్ఞానంతో మిడతలా ఎగిసిపడు తున్నాడు. తెలంగాణకు శాపంగా మారాడు రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజల గురించి రేవంత్ రెడ్డికి పట్టదా..? చంద్రబాబుకు రేవంత్ రుణపడి ఉండాలి తప్పు లేదు. కొడంగల్‌లోనో, నీ ఫార్మ్ హౌజ్‌లో చంద్రబాబు గుడి కట్టుకో తప్పులేదు. చంద్రబాబు గురించి గోదావరి ,కృష్ణా జలాలను ఫణంగా పెడితే మాత్రం రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెడుదాం జాగ్రత్త అని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు. బుద్ధి జ్ఞానం లేకే రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు నీళ్ల పట్ల చిత్తశుద్ధి లేదంటున్నాడు. కేసీఆర్‌కు నీళ్లపై శ్రద్ధ లేకుంటే తెలంగాణ ఇంత సస్య శ్యామలం అయ్యేదా..? కేసీఆర్ హయంలో తెలంగాణలోని 86 శాతం సాగు యోగ్యమైన భూమిగా మారింది. రేవంత్ హయంలో 2 శాతం తగ్గింది. కేసీఆర్ గోదావరి జలాలను వాడుకుని తెలంగాణను సస్యశ్యామలం చేశాక రాయలసీమకు నీళ్లివ్వాలి అన్నాడు. ఇందులో తప్పు ఏం ఉంది..? అపెక్స్ కౌన్సిల్‌లో కేసీఆర్ చేసిన వాదనలు రేవంత్ రెడ్డి తప్పుగా ప్రచారం చేస్తున్నారు. ఎజెండా నెంబర్ 5ను ఉద్దేశపూర్వకంగా రేవంత్ విస్మరించి ఎజెండా 1 గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణ అనుమతి లేకుండా ఏపీలో గోదావరి ప్రాజెక్టులకి అంగీకరించమని కేసీఆర్ స్పష్టం చేశారు. 2020 అక్టోబర్ 2న అప్పటి జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ కు రాసిన లేఖలో సముద్రం లో కలుస్తున్న 3 వేల టీఎంసీ ల్లో 1950 టీఎంసీలు తెలంగాణ కు కేటాయించాలని కేసీఆర్ కోరారు. గోదావరి లో హక్కుగా ఉన్న 968 టీఎంసీలకు తోడు 1950 టీఎంసీలు కావాలని అంటే దాదాపు 3 వేల టీఎంసీలు కావాలని కోరారు. వెయ్యి టీఎంసీలు చాలు అంటున్న రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి కాదా..? నీ తాత జాగీరా రేవంత్ రెడ్డి వెయ్యి టీఎంసీలు చాలు అనడానికి. చంద్రబాబును అడుక్కుం టావా..? అని దాసోజు శ్రవణ్ నిలదీశారు. 2023లో హరీష్ రావు కేంద్రానికి రాసిన లేఖను కళ్లు పెద్దవి చేసుకుని చూడు రేవంత్ రెడ్డి వాస్తవాలు తెలుస్తాయి. 2017 జూన్ 26న కృష్ణా జలాల్లో వాటా కోసం మరో లేఖ కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం రాసింది. 299 టీఎంసీలు తాత్కాలిక అవగాహన మాత్రమే.. ఫైనల్ అగ్రిమెంట్ కాదు. ఇది రేవంత్‌కు కూడా తెలుసు. సెక్షన్ 3 ప్రకారం కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదన జరగాలని 32 సార్లు లేఖలు రాసి కేసీఆర్ చివరకు విజయం సాధించారు అని శ్రవణ్ గుర్తు చేశారు.

# రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ : సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, జూన్21 (జనంసాక్షి) : రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టు చాలా దారుణమని మండి పడ్డారు. ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. విదేశాల నుంచి వస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తప్పుపట్టారు. మనోజ్ రెడ్డి అనే వ్యాపారిని బెదిరించిన కేసులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వరంగల్ సుబేదారి పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేశారు. అనంతరం వరంగల్‌కి తరలించారు. ఎమ్మెల్యే తరచూ బెదిరింపులకు దిగుతున్నాడని, రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని మనోజ్‌రెడ్డి భార్య కట్టా ఉమాదేవి హనుమకొండ సుబేదారి పోలీసులకు ఏప్రిల్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై 308(2), 308(4), 352 బీఎన్ఎస్ సెక్షన్ల కింద సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కావాలనే బీఆర్ఎస్ నేతల అరెస్టులు : మధుసూదనాచారి

హైదరాబాద్, జూన్21 (జనంసాక్షి) : ప్రజల తరపున ప్రశ్నిస్తున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని రాజకీయ దురుద్దేశంతోనే అరెస్టు చేశారని మండలిలో బీఆర్ఎస్ పార్టీ పక్ష నేత మధుసూదనాచారి విమర్శించారు. కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ఆయనపై ఎన్నో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే శని, ఆదివారాలు కోర్టుకు సెలువు రోజులని చూసి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసిందన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం అక్రమం, అన్యాయం

- **బేషరతుగా వెంటనే విడుదల చేయాలి**
- **మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్**

హైదరాబాద్ (జనంసాక్షి) : హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హనుమకొండ పోలీసులు హైదరాబాద్ ఎయిర్ పోర్టులో అక్రమంగా అరెస్టు చేశారని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాడుతున్న కౌశిక్ రెడ్డిని కక్ష పూరతంగా అక్రమంగా అరెస్టు చేయించడం ప్రభుత్వానికి శ్రేయస్కరం కాదని అన్నారు.

# జీహెచ్ఎంసీలో ఒకేసారి 27మంది బదిలీ

హైదరాబాద్, జూన్21 (జనంసాక్షి) : టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రక్షాళన మొదలుపెట్టారు జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ బల్దియాలో టౌన్ ప్లానింగ్‌లో ఒకేసారి 27 మంది అధికారులను బదిలీ చేస్తూ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆకస్మిక బదిలీలతో టౌన్ ప్లానింగ్ అధికారులు షాక్ అవుతున్న పరిస్థితి. ఆరు జోన్ల పరిధిలో భారీగా అధికారుల బదిలీలు జరిగాయి. ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ అధికారులపై ఫిర్యాదులతో ఫోకస్ పెట్టిన కమిషనర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శిలాఫలకం కూల్చివేత

- **పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు**
- **దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



గణపురం, జూన్ 21 (జనం సాక్షి) : మండల కేంద్రంలోని దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో గణప సముద్రం సరస్సు కట్టపై ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈనెల 5న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా సరస్సు సుందరీకరణ కోసం పర్యాటకశాఖ ఆధ్వర్యంలో సాస్కి పథకంలో భాగంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. కేవలం 15 రోజుల్లోనే శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయమై సంబంధిత పర్యటక శాఖ అధికారులు గణపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ ధ్వంసం చేసిన శిలాఫలకాన్ని పరిశీలించి విచారణ ప్రారంభించారు. శిలాఫలకం ధ్వంసం విషయం మండల కేంద్రంలో చర్చనీయాశంగా మారింది. శిలాఫలకం ధ్వంసం విషయమై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీతో మాట్లాడినట్లు సమాచారం.

# మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం యోగా

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి, జూన్ 21(జనంసాక్షి): మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం యోగ అని, చారిత్రాత్మక ప్రదేశంలో యోగా చేయడం మన సాంస్కృతి గొప్పతనాన్నిగుర్తు చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్, పురావస్తు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ కోటలోని కీర్తి తోరణాల మధ్య దాదాపు 1000 మందితో నిర్వహించిన యోగ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూఈ సంవత్సరం 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగ ఫర్ వన్ ఎర్త్ – వన్ హెల్త్ అనే అంశంపై ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని అన్నారు. యోగ విశిష్టత దాని ప్రాముఖ్యత దానివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి కలెక్టర్ వివరించారు. ఆధ్యాత్మిక అనుభూతికి ప్రతి ఒక్కరు యోగాను జీవనశైలిలో అలవర్చుకోవాలన్నారు. మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి యోగ నిదర్శనమని, ఆరోగ్యానికి జీవ ఔషధమని కలెక్టర్ తెలిపారు. తనువు మనస్సు ఆత్మను ఏకం చేసి సాధనమే యోగా అన్నారు. యోగా అనేది ఒక సంపూర్ణ జీవన విధానం అని మన ఆరోగ్యానికి మొన్న శ్రేయస్సుకు చాలా అవసరమైనదని అన్నారు. ప్రతి ఒక్కరు యోగాకు ఉదయం కొంత సమయాన్ని కేటాయించి శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో కలిసి యోగ ఆసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, పోశాల పద్మ స్వామి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ అనసూయ, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి,ఆయుష్ జిల్లా ఇంచార్జ్ మైదం రాజు, డిపిఆర్ఓ అయూబ్ అలీ, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, సిపిఓ గోవిందరాజన్, డి బి సి డి వో పుష్పలత, తాసిల్దార్ లు నాగేశ్వరరావు, ఫణి కుమార్ , యోగా గురువు అమృతవల్లి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, పురావస్తు శాఖ అధికారి కృష్ణారెడ్డి, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 2 రోజుల్లో 600 మందికి 87,200 జరిమానా

**రోడ్డు భద్రత నియమాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి**

**ద్విచక్ర వాహన చోదకులు బాధ్యతగా హెల్మెట్ ధరించాలి**

**ములుగు జిల్లా లో హెల్మెట్ ధారణ పై స్పెషల్ డ్రైవ్ లు**

**ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**



ములుగు ప్రతినిధి, జూన్ 21(జనంసాక్షి) : జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ధారణ పై ములుగు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో జిల్లా పోలీసులు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ములుగు జిల్లాలో రోడ్డు భద్రత నియమాలపై%తీ% ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా, కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇటీవల కాలంలో జరిగినటువంటి రోడ్డు ప్రమాదాలను పరిశీలించగా ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వలన అధిక మరణాలు సంభవించినట్లు తాము గమనించినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలలో ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులలో మార్పు తెచ్చే విధంగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓ లను ఆదేశించామని తెలియజేశారు. ఇట్టి ఆదేశాలనుసారం 19.06.2025 నుండి ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో ఎస్హెచ్ఓ లు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ ల ద్వారా 19.06.2025 నాడు హెల్మెట్ ధరించని 186 మందికి 27800 జరిమానా విధించడం జరిగింది అని, 20.06.2025 నాడు హెల్మెట్ ధరించని 414 మందికి 59400 జరిమానా విదించడం జరిగిందని మొత్తంగా 2 రోజులలో 600 మందికి 87200 జరిమానా విధించడం జరిగిందని తెలియజేశారు. కావున ద్విచక్ర వాహన చోదకులు విధిగా, బాధ్యతగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, రోడ్డు ప్రమాదాలలో విలువైన తమ ప్రాణాలు కోల్పోకూడదు అని అన్నారు. వాహన చోదకులు మరియు ప్రజలలో మార్పు కోసమే ఈ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. అదే విధంగా స్పెషల్ డ్రైవ్ లు మరి కొంతకాలం కొనసాగుతాయని తెలియజేశారు.


# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర.. త్యాగాలు, నిర్బంధాలు, ప్రభుత్వాల వైఖరి

తెలంగాణ ఉద్యమం భారతదేశ చరిత్రలో ఒక సుదీర్ఘ, సంక్లిష్టమైన ప్రజా ఉద్యమం, దీనిలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారు. ఈ ఉద్యమం 1948-2014 వరకు సాగిన దీర్ఘకాల పోరాటం, తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వం, సాంస్కృతిక వారసత్వం, సామాజిక న్యాయం కోసం జరిగిన ఉద్యమంగా చరిత్రలో నిలిచింది. ఈ పోరాటంలో జర్నలిస్టులు సత్యాన్ని వెలుగులోకి తెచ్చేందుకు, ప్రజల గొంతుకను ప్రపంచానికి చాటడానికి అనేక త్యాగాలు చేశారు.హింసాయుత నిర్భంధాలను ఎదుర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జర్నలిస్టుల సంక్షేమం ప్రశ్నార్థకం కావటం, వారిపై ప్రభుత్వ వేదింపులు కొనసాగటం, ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చడంలో లోపాలు ఒక ముఖ్య చర్చనీయాంశంగాలుగా కొనసాగటం దురదృష్టకరం.

**ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర:**

తెలంగాణ ఉద్యమం 1969లో తీవ్ర రూపం దాల్చినప్పుడు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, సాక్షి, విశాలాంధ్ర వంటి తెలుగు పత్రికలు ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాయి. ఈ పత్రికలు విద్యార్థులు, ఉద్యోగులు, రాజకీయ నాయకుల నిరసనలను, సమ్మెలను, నిరాహార దీక్షలను విస్తృతంగా కవర్ చేశాయి. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ఏర్పాటైన తర్వాత, జర్నలిస్టులు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయడంలో సహాయపడ్డారు. కేసీఆర్ నిరాహార దీక్ష (2009), సకల జనుల సమ్మె (2011), మిలియన్ మార్చ్ వంటి కీలక ఘట్టాలను ఈనాడు, నమస్తే తెలంగాణ, సాక్షి వంటి పత్రికలు, టీవీ9, హెచ్ఎంటీవీ వంటి టెలివిజన్ ఛానెల్స్ ప్రముఖంగా ప్రచారం చేశాయి.

జర్నలిస్టులు ఉద్యమకారుల గొంతుకను ప్రజలకు చేర్చడమే కాక, ప్రభుత్వ విధానాలపై విమర్శనాత్మక విశ్లేషణలు అందించారు. ఉదాహరణకు, శ్రీకృష్ణ కమిటీ నివేదిక (2010) విడుదలైనప్పుడు, జర్నలిస్టులు దాని సిఫారసులను విశ్లేషించి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించారు. అలాగే, ఇంటర్నెట్ యుగంలో సోషల్ మీడియా ద్వారా ఉద్యమానికి సంబంధించిన సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారు.



**జర్నలిస్టుల త్యాగాలు - నిర్బంధాలు:**

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. పోలీసు నిర్భంధం, దాడులు, భయాందోళనలు వారి పనితీరును ప్రభావితం చేశాయి. 1969 ఉద్యమంలో సదాశివపేట కాల్పుల సంఘటనను కవర్ చేస్తున్న జర్నలిస్టులు పోలీసు హింసను ఎదుర్కొన్నారు. 2009-2011 మధ్య కాలంలో కేసీఆర్ నిరాహార దీక్ష, సకల జనుల సమ్మె సమయంలో జర్నలిస్టులపై ఒత్తిడి పెరిగింది. కొందరు జర్నలిస్టులు తమ నిష్పక్షపాత రిపోర్టింగ్ కారణంగా ఉద్యోగాలను కోల్పోయారు. మరికొందరు రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొన్నారు. ఉదాహరణకు, స్వతంత్ర జర్నలిస్టులు రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అంశాలపై గ్రౌండ్ రిపోర్టింగ్ చేస్తున్నప్పుడు దాడులకు గురయ్యారని 2024లో రాహుల్ గాంధీ ఇంటి ముందు నిరసనల సందర్భంగా వెల్లడైంది.

**తెలంగాణ ఏర్పాటు తర్వాత జర్నలిస్టుల సంక్షేమం:**

తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పడిన తర్వాత, టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్), కాంగ్రెస్ ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం కొన్ని చర్యలు చేపట్టాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో తెలంగాణ ప్రెస్ అకాడమీని స్థాపించింది, దీని లక్ష్యం జర్నలిజం ప్రమాణాలను పెంపొందించడం, జర్నలిస్టులకు శిక్షణ, సంక్షేమ పథకాలు అందించడం. ఈ అకాడమీ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.20 కోట్ల నిధులను కేటాయించారు, జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారు. అలాగే, మహిళా జర్నలిస్టుల కోసం 2022లో రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. దీనిలో రాష్ట్ర మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత, 2024 ఫిబ్రవరిలో సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్ రెడ్డిని ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించింది. ఈ నియామకం జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని సూచిస్తుంది. అయితే, జర్నలిస్టుల సంక్షేమం కోసం గణనీయమైన పథకాలు లేదా ఆర్థిక సహాయం పరంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా పెద్దగా చర్యలు తీసుకోలేదని విమర్శలు ఉన్నాయి.

**ఎన్నికల వాగ్దానాలు, వాటి నెరవేర్పు:**

టీఆర్ఎస్ 2014, 2018 ఎన్నికలలో జర్నలిస్టులకు గృహ నిర్మాణ పథకాలు, ఆర్థిక సహాయం, ఆరోగ్య బీమా వంటి వాగ్దానాలు చేసింది. ఈ వాగ్దానాలలో కొన్ని, ప్రెస్ అకాడమీ స్థాపన, నిధుల కేటాయింపు ద్వారా నెరవేరాయి. అయితే, గృహ నిర్మాణ పథకాలు, పెన్షన్ వంటి ఇతర వాగ్దానాలు పూర్తిగా అమలు కాలేదని జర్నలిస్టు సంఘాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నిర్దిష్ట వాగ్దానాలు చేయలేదు. కానీ, వారి స్వేచ్ఛ, రక్షణకు కట్టుబడి ఉంటామని పేర్కొంది. ఈ వాగ్దానం ఇంకా పూర్తిగా నెరవేరలేదు. ఎందుకంటే స్వతంత్ర జర్నలిస్టులపై అనేక దాడులు జరుగుతూనే ఉన్నాయి.

**ప్రభుత్వ వేదింపులు - పోలీసు కేసులు:**

తెలంగాణ ఏర్పాటు తర్వాత జర్నలిస్టులపై ప్రభుత్వ వేదింపులు, కేసులు ఒక ప్రధాన సమస్యగా ఉన్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ విధానాలను విమర్శించిన జర్నలిస్టులపై కేసులు నమోదయ్యాయి. ఉదాహరణకు, రైతుల రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై గ్రౌండ్ రిపోర్టింగ్ చేసిన స్వతంత్ర జర్నలిస్టులపై దాడులు, భయాందోళనలు జరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ పరిస్థితిలో పెద్దగా మార్పు రాలేదు. జర్నలిస్టులు తమ వృత్తి స్వేచ్ఛను కాపాడుకోవడానికి నిరంతరం పోరాడుతూనే ఉన్నారు.

**ప్రస్తుత జర్నలిస్టుల డిమాండ్లు:**

ప్రస్తుతం జర్నలిస్టులు ప్రభుత్వం నుండి ఆర్థిక భద్రత, ఆరోగ్య బీమా, గృహ నిర్మాణ పథకాలు, పాత్రికేయ స్వేచ్ఛ రక్షణ, కేసుల నుండి రక్షణ వంటి డిమాండ్లను లేవనెత్తుతున్నారు. అలాగే, స్వతంత్ర జర్నలిస్టులకు రక్షణ కల్పించడం, సోషల్ మీడియా ద్వారా వచ్చే బెదిరింపులను నియంత్రించడం వంటి చర్యలను ఆశిస్తున్నారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ ద్వారా మరింత శిక్షణ, ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.


చివరిగా...తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటడంలో, ఉద్యమ స్ఫూర్తిని రగిలించడంలో కీలక పాత్ర పోషించారు. వారి త్యాగాలు, నిర్భంధాలు ఉద్యమ విజయంలో ఒక ముఖ్య భాగం. అయితే, తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా జర్నలిస్టుల సంక్షేమం, స్వేచ్ఛ కోసం పోరాటం కొనసాగుతోంది. టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొన్ని సంక్షేమ చర్యలు చేపట్టినప్పటికీ, ఎన్నికల వాగ్దానాలు పూర్తిగా నెరవేరలేదు. జర్నలిస్టులపై వేదింపులు, కేసులు వారి వృత్తి స్వేచ్ఛను అడ్డుకుంటున్నాయి. భవిష్యత్తులో, పాత్రికేయ స్వేచ్ఛ, ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమేనా?





ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతల కు గురవుతున్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయవచ్చని ప్రచారం జరుగుతుంది. నేటి బిజీ జీవితాలలో మనిషి ఎదుర్కొం టున్న ప్రధాన సమస్య ఒత్తిడి. దీంతో ప్రజలు రకరకాల జబ్బుల బారిన పడుతున్నారు. వీటి నుంచి విముక్తి పొందడానికి శాస్త్రీ య వైద్య విధానాలు న్నాయి. మరొవైపు యోగాను ప్రత్యామ్నాయ సాంప్రదాయ వైద్యంగా ప్రచా రం చేస్తున్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ యోగా ను ఆయుష్ విభాగంలో చేర్చారు. నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక వికాసం పొందవచ్చునని యోగ సాధకులంటున్నారు. దీంతో యోగాకు ఇటీవల విస్తృత ప్రాధాన్యం పెరిగింది. భారత్ చొరవతో అంతర్జాతీయ యోగ దినోత్సవంను కూడా నిర్వహిస్తోంది. ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుటకై 2014 లో ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ఇప్పటికి పది సంవత్సరాల యోగ డే ప్రయాణం పూర్తయిన సందర్భంగా "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా" అనే నినాదంతో ఈ యేడు నిర్వహించుకొంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమం భారతదేశంలో ప్రభుత్వ సంస్థల్లో అధికారికంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది యోగా డే రోజు ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాల్గొనను న్నారు. ఈ క్రమంలో మానవ జీవనశైలిలో యోగ ఏ మేరకు ప్రభావం చూపుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవ చ్చని కొందరు, యోగ కూడా వ్యాయామం లాంటిదనీ మరికొందరు, యోగాతో ముక్తిని పొందవచ్చని ఇంకొందరు ఎవరికి తోచినట్లు వారు ప్రచారం చేస్తున్నారు. నిజానికి యోగాను ప్రతిపాదించిన పతంజలి దాన్ని మోక్షానికి మార్గం గానే చెప్పాడు తప్ప, ఆరోగ్యాన్ని దానితో ముడి పెట్టలేదు. ఆలోచనలను స్తంభింప చేయడమే యోగ అని పతంజలి భవన. దీనిలో సమాధి, సాధన, విభూతి, కైవల్యం అనే నాలుగు ప్రక్రియలు ఉంటాయి. యోగాకు ఇటీవల ప్రజాదరణ లభించడంతో ఇది వ్యాపార వస్తువుగా, సామాన్యులకందని విద్యగా మారిపోయిం ది. జనాలను ఆకర్షించ డం కోసం ఆరోగ్యాన్ని, వ్యాయామాన్ని, భక్తిని కలగలిపి పలు పేర్లతో యోగాను ప్రజల ముందుకు తెచ్చి, కొందరు గురువులుగా చలామణి అవుతు న్నారు. పట్టణాలలో యోగ, ధ్యాన కేంద్రాలు విపరీతంగా వెలిసాయి. మరోవైపు జిమ్, ఏరోబిక్ వంటి ఫిట్నెస్ కేంద్రాలకు కూడా డిమాండ్ పెరుగు తుంది. ఈ నేపథ్యంలో యోగాను ఒక ఆరోగ్య సైన్స్ గా ప్రచారం చేస్తున్నా రు. మరి ధనికులు, విద్యావంతులే చేసే ఈ యోగా, ధ్యానంలో శ్రమజీవుల పాత్ర ఎంత? వారి ఆరోగ్యం కోసం దేన్నీ అనుసరించాలనేది ప్రశ్న.

**అవాస్తవాలు ప్రచారం చేయవద్దు**

ఇటీవల యోగాకు రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మిక రంగులను రుద్దుతూ విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. రోజు రోజుకు యోగా సాధనం చేసే వారి కన్నా ప్రచారకులే ఎక్కువయ్యారు. జిమ్ ల్లో చేసే వ్యాయామం, రన్నింగ్, వాకింగ్, ఆటల కన్నా యోగాను అద్భుత వ్యాయామంగా పోలుస్తున్నారు. యోగాలో ఒక ప్రక్రియగా గుర్తింపు పొందిన ప్రాణాయామంలో ఊపిరిని చాలా సేపు బిగియ పట్టడం వల్ల కార్బన్ డైయాక్సైడ్ ఎక్కువసేపు శరీరంలో ఉండిపోయి, సరిపడా ఆక్సిజన్ మెదడుకు అందక కొంచెం మత్తుగాను, నిస్సత్తుగాను అనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం మనం పేల్చే గాలిలోని ఆక్సిజన్‌లో 20 శాతంపైగా మెదడు ఉపయోగించుకుంటుంది. ఊపిరి బిగ పట్టడం వల్ల మెదడుకు కావలసినంత ఆక్సిజన్ అందక మరో లోకంలో తేలిపోతున్న భావన కలుగుతుంది. దానివల్ల చిత్తభ్రాంతులు కలుగుతాయి. దాన్నే ఆత్మజ్ఞాన సాధన, మోక్షానికి చేరుకోవడంగా భావిస్తారు. మరి ఇప్పుడు యోగా ఆధ్యాత్మిక మార్గంగా భావించాలా? ఆరోగ్య మార్గమా అనేది ప్రశ్నార్థకంగా మారింది. శ్వాస మీద ధ్యాసతో తరచు ప్రాణాయామం చేయడం వల్ల మెదడుకు హాని జరిగే ప్రమాదం కూడా ఉందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇక్కడ యోగాను తప్పు పట్టడం లేదు, కానీ ప్రజల్లో దీనికి సంబంధం లేని అనేక ఆరోగ్య లాభాలను ప్రచారం చేస్తూ తప్పు దోవ పట్టిస్తున్నారు. ఇప్పటి వరకు ఏ పరిశోధన కూడా యోగాతో మానవునికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చెప్పలేదు. ఈ క్రమంలో ఆధునిక వైద్య శాస్త్రానికి అంతుచిక్కని వ్యాధులు సైతం యోగా ద్వారా తగ్గుతాయని యోగ గురువులు ప్రచారం చేయడం సరికాదు. మన సాంప్రదాయ వైద్య విధానాలైన ఆయుర్వేదం, యోగ మరియు న్యాచురోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి వంటి వాటిపై ఇంకా అధ్యయనాలు జరగాలి. యోగా, ధ్యానం మన ఒత్తిడి, ఆందోళనకు కొంత ఉపశమన సాధనంగానే చూడాలి తప్ప, చికిత్స సాధనంగా చూడవద్దు. మానవ జీవనశైలిలో నడకే ఆరోగ్యాన్ని మంచిదని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. ప్రతిరోజు ఉదయం చేసే చిన్నపాటి వ్యాయామాలే మన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ప్రజలు గుర్తించాలి. వీటిని జీవనశైలిలో భాగం చేసుకోవాలి. ఇదే నిజమైన ఆరోగ్య సైన్స్.



**సంపతి రమేష్ మహారాజ్**
**సామాజిక విశ్లేషకులు**
**7989579428**

# తెలుగులో నిర్దోష్ట కవిత్వాన్వేషణ

## మరిగంటి వెంకట నరసింహాచార్యుల జ్ఞాన సేవ

తెలుగు సాహిత్యంలో "నిర్దోష్య కావ్యం" శుద్ధత, శైలీ సౌందర్యం, వ్యాకరణ నిర్దోషతతో కూడిన సంప్రదాయ కవిత్వానికి ప్రతీక. ఈ శైలికి పునాది వేసిన దశరథరాజనందన చరిత్ర రచయిత మరి గంటి సింగరాచార్యుల వారసుడు మరిగంటి వెంకట నరసింహాచార్యులు (1902%-%1961) తెలుగు కవిత్వంలో ప్రముఖ స్థానం పొందారు. తెలంగాణలో మరిగంటి కవులు సుప్రసిద్ధ కావ్య సంప్రదాయాన్ని కొనసాగించారు. వీరి అసలు ఇంటిపేరు అసూరి, శ్రీమత్ రామానుజుల వైష్ణవ పరం పరకు చెందినది. సింగరాచార్యులు నిర్దోష్య కవిత్వానికి ఆద్యులు. వంశంలో అప్పలాచార్యులు (15 18), జగన్నాథాచార్యులు (16వ శతాబ్దం), వెంకట నరసింహాచార్యులు (1770), వెంకట రాఘవా చార్యులు (19వ శతాబ్దం), చిన్న కృష్ణమాచార్యులు (1850) వంటి ప్రముఖులు సాహిత్య సేవ చేశారు. వెంకట నరసింహాచార్యుల పుత్రుడు పురుషోత్తమాచార్యులు సూర్యాపేట వెంకటేశ్వర కళాశాల లో ఉపన్యాసకులుగా వెంకటేశ్వర యాదగిరి లక్ష్మీనరసింహ ప్రభు శతకం, గోదావరి ప్రబంధం రచించారు.

నల్గొండ జిల్లా కనగల్లు గ్రామంలో 1902లో నరసమ్మ, వెంకట రాఘవాచార్యులకు జన్మించిన నరసింహాచార్యులు 1961లో మరణించారు. వీరి భార్య అండాలమ్మ 1942లో మరణించడంతో జీవితంలో శూన్యత ఏర్పడింది. 1952లో సూర్యాపేటకు, తర్వాత రామగిరికి స్థానం మార్చారు. రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పురాణ అధ్యయనం, ప్రవచనాలతో కాలక్షేపం చేశారు. బాల్యంలోనే పాండిత్యాభిలాషతో ఆరేళ్ల వయసులో ద్వారక క్షేత్రంలో సంస్కృతం, వేదాంతం అభ్యసించారు. తర్వాత తండ్రితో కల్వకుర్తి తాలూకా జూపల్లిలో నివసించి, అక్కడి పండిత సమాజం, వ్యాసపీఠాల నుండి విద్యను సముపార్జించారు.

వీరి రచనలలో వేదాంత విజ్ఞాన రత్నావళి, ధర్మ చింతామణి ప్రసిద్ధం. రాఘవ శతకం (1925) శ్రీరామ భక్తి కావ్యం. సుందరివిలాసం (1926) సామాజిక సమస్యలపై విమర్శ. లలిత నాటకం నిజాం దౌర్జన్యాన్ని ఖండించింది. భార్య వియోగంతో రచించిన మానస ప్రబోధ శతకం (1948) భావోద్వేగ కవిత. గోపాల చూడామణి శతకం (1928), కూర్మ నారాయణ చరిత్ర (1934), ప్రద్యుమ్న విజయం (1935), సత్యనారాయణ వ్రతం (1938), సుమాలి పరిణయం (1945), మాలతి వసంతం (1949), నీలోద్వాహం (1950), సుచిత్రాభ్యుదయం (1950), శశికళ (1950) వంటివి వీరి రచనలు. మిత్రవింద అసంపూర్ణంగా, దుర్యోధన ఏకపాత్రాభినయంగా నాట్యరంగంలో ప్రయోగం.

డా. ఎల్. చంద్రశేఖర్, డా. జి. వెంకట శాస్త్రి, జి. పరమేశ్వర చారి, వి.ఎన్.ఎల్. బి. యతిరాజుల బాలాజీల పరిశోధనలు వీరి సాహిత్య వైవిధ్యం, భక్తి, సామాజిక స్పృహను వెల్లడించాయి.

నరసింహాచార్యుల రచనలలో బలిజేపల్లి లక్ష్మీకాంతకవి నాటక శైలి, కవిత్రయం తాత్విక ప్రభావం కనిపిస్తాయి. వీరి సాహిత్యం భక్తి, సమాజ స్పర్శ, శిల్ప పరిపక్వతల సమ్మేళనం.



**డా. ఐ. చిదానందం**
**తెలుగు అధ్యాపకులు**
**వెల్దండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ**
**నాగర్ కర్నూల్ జిల్లా**
**చరవాణి: 8801444335**




## ఓ విప్లవ కేరటమా అరుణ !

ఓ విప్లవ కేరటమా అరుణ !
నీ సాహసాన్ని చూసి
సంబరపడిందో ఆ అడవి తల్లి
నీ తెగువను చూసి
తెగ మురిసెను ఆ దండాకరణ్యం
నీవు అడుగులో అడుగులు వేస్తుంటే
అన్ని దారులు ఎదురొచ్చెను...
నీ మాటలు తూటాలై
శత్రువుకు వణుకు పుట్టెను
నీ గెరిల్లా యుద్ధం గెరిల్లాలై ప్రతిఘటించెను
బహుళ జాతి సంస్థల దోపిడి పై గురిపెట్టి
అడవి ఖనిజాలను అడవి బిడ్డలకని
ఏఓబిలో మొదలైన నీ పోరాట ప్రస్థానం
దేశమంతా విస్తరించి విరబూసిన ఎర్రని
అరుణతారవు
భగత్ సింగ్ కలలు నిజము చేసి అల్లూరి
వారసురాలవు
బానిస సంకెళ్లను తెంచాయా
ఓ స్వేచ్ఛ గీతమా
ఓ విప్లవ అరుణతార

**దామరపల్లి నర్సింహ్మారెడ్డి**
**9581358696**

# అబద్దపు రాజకీయాల్లో ప్రజల జీవితాలు




వార్తలందు జగము వర్ధిల్లుచునుండు అన్నారు వెనకట! వార్తల్లో సత్యాలు డాలి. అబద్దాలు, పుకార్లు, విశ్లేషణలు వ్యాఖ్యానాలు వార్తలుగా చెలామణిలోకి వస్తుంటాయి. వాటిని గమనించాలి. ప్రజల మౌలిక సమస్యల నుండి దృష్టి మల్లించి మాయ చేసే పార్టీలు ప్రభుత్వాలు. నిజానిజాలు తెలుపడం తో తెలుసుకోవడం అందరి కర్తవ్యం. రాజకీయాల్లో నే కాదు. నిత్య జీవితంలో చిన్న పిల్లలు మొదలుకొని వృద్దుల వరకు చిన్న చిన్న అబద్దాలాడుతూనే వుంటారు. మొహమాటంతో చేసే అతిశయోక్తు లు, మెచ్చుకోల్లు కూడా అబద్దాలే.

అబద్దాలాడడం ఒక కళ. ఒక సైన్సు కూడ. రాజకీయాలు అబద్దాల మీద ఆధారపడి నడుస్తుంటాయి. వాటికి ముద్దు ముద్దగా ఎన్నికల ప్రణాళిక/ హామీలు గ్యారంటీలు అని పేరు పెడుతారు. అబద్దాలకు అనేక కలం పేర్లున్నాయి. రాజకీయాల్లో అబద్దాలకు పెద్దపీట. అటు ప్రతిపక్షాలు ఇటు ప్రభుత్వాలు ఇరువురూ అబద్దాల అ చర్చిస్తూ ప్రజల అసలు సమస్యలు, నిజమైన చైతన్యం వెలికి రాకుండా మైండ్ గేమ్ ఆడుతుంటారు..

చాలా మందికి జీవితమంతా అబద్దాల పుట్ట. రాజకీయాల్లో రోజువారీ అబద్ధాలకు లెక్కేలేదు. వాటికి ఆరోపణలు, అక్రమాలపై నిలదీసే ప్రశ్నలు అనే అందమైన పేర్లు. 24 లక్షలకోట్లు అప్పులు తీసుకుని ఎగవేయడానికి సంస్థ నష్టపోయిందని వారు చెప్పడం ప్రభుత్వం మాఫీ చేసి ఆ భారమంతో ప్రజల మీద రుద్దడం చూస్తున్నదే. అప్పు తీసుకున్నోల్లు బాగానే వున్నారు. వారికే ఉరిశిక్షు పడలేదు. వారి ఆస్తులు ప్రభుత్వం తీసుకోలేదు. విజయమాల్యా తప్ప అందరూ గుజరాతీ వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు. వారు చెప్పేవన్నీ అబద్దాలే తెలిసీ ప్రజలు ఏం చేయలేక పోతున్నారు. అబద్దాలు వెనకటి నుండి అబద్దాలాడడం చూడవచ్చు. ఇంత ఘోరమైనఅబద్దాలు ఎపుడూ చూడలేదు.

**ఎవరికీ ప్రమాదం లేని అబద్దాలు**

ఎవరైనా అవసరం పూర్తికి ఎవరికీ ప్రమాదం లేని అబద్దాలాడ వచ్చు. శుక్రాచార్యుడు ఆడువారిపట్ల, యుద్ధాలు, ప్రమాదాలు సందర్భంగా అబద్దాలడవచ్చు అన్నారు. ఈకాలంలో ఆడవారి పట్ల అబద్దాలాడితే కొంపలంటుకుంటాయి, ఇక తెగ తెంపులే. వెనకట వెయ్యి అబద్దాలాడి పెళ్లి చేయాలన్నారు. ఆమాటకిపుడు కాలం చెల్లింది. ఒక అబద్దం చెప్పినా పెళ్లి పెటాకులే. కాని వెయ్యి కాదు లక్ష అబద్దాలు చెప్పి అయినా గెలువాలి అధికారంలోకి రావాలని రాజకీయాల్లో శుక్రచార్యుని మాట ఆచరిస్తున్నారు. అబద్దాలు పుకార్ల వ్యాప్తికి లక్షలాది మంది జీతాలిచ్చి వాట్సాప్ యూనివర్సిటీలో నియమించుకొని ప్రచారం చేస్తున్నారు.

ప్రమాదం లేని అబద్దాలు కొంత హాయిగొలుపుతాయి. మీరెంతో అందంగా ఉన్నారు. మీరు మాట్లాడే తీరు ముచ్చటేస్తుంది. మీ కథ, నవల, వ్యాసం, ప్రసంగం బాగుంది. ఈ చీర మీరు కట్టుకోవడం వల్ల చీరకే అందం పెరిగింది. సారీ! అర్జంటు పని వల్ల హాజరు కాలేక పోయాను. ఇవాళ వంట చాలా బాగుంది. రాజకీయ సభలో మీ ప్రసంగం అదిరింది. వంటివి ప్రమాదం లేని అబద్దాలు.

**అబద్దాలకు మరో పేరే హామీలు**

కొందరు హామీల రూపంలో అబద్దాలాడుతారు. దళితుడే ముఖ్యమంత్రి. ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తాము. స్విస్ బ్యాంకు ఖాతాలు తెరిచి మనిషి 15 లక్షలు మీ ఖాతాల్లో వేస్తాము. ఐదేళ్లలో పేదరికం, అవినీతి, అక్రమాలు నిర్మూలిస్తాము. ఇలా ఎన్నో అబద్దాలను హామీల రూపం ఇస్తుంటారు. రెండు నెలల్లో వడ్డీతో సహా ఇచ్చేస్త. ఫలాన కాడ రావాలి. అప్పు తీసుకోవడానికి చెప్పే హామీల అబద్దాలన్నీ అప్పు ఎగవేయడానికే!ఓట్లుపడడానికి చెప్పే హామీలన్నీ ఓట్లు పడ్డాక ఎగవేయడానికే!

**కొన్ని నిజాలు ఎవరికీ చెప్పవద్దు డైరీలో రాయవద్దు**

పార్టీలకు ఎవరు ఎన్ని కోట్ల విరాళాలు ఇస్తున్నారో చెప్పవద్దు. అదంతా బ్లాక్ మనీ కనక తెలిస్తే ఇరుపక్షాలకు ప్రమాదమే. అలాగే జీవితంలో కొన్ని నిజాలు ఎప్పుడూ ఎవరికీ చెప్పకూడదు. పెళ్లికాకముందు,లేదా అయ్యాక సాగిన సాగుతున్న ప్రేమలు, అక్రమ సంబంధాలు. రెండో వ్యక్తికి తెలిస్తే సంసారం ఇచ్చుల్లారం, అవుతుంది. అబద్దాలడితే కొన్ని కష్టాలుంటాయి. ఎవరితో ఏ అబద్ధం ఎపుడు చెప్పారో యాదికి పెట్టుకోలేకపోతే చాలా కష్టాలెదురవుతాయి. కనక నిజాలు చెప్పి మరిచిపోయినా ఫర్లేదు. ఒక అబద్దానికి అది నిజమని చెప్పడానికి వంద అబద్దాలు ఆడవలసి వస్తుంది


అప్పు పుట్టడానికి పుట్టెడు అబద్దాలు. అప్పు ఎగ వెట్టడానికి పుట్టెడు అబద్దాలు. ప్రేమించేటపుడు అబద్దాలు. పెళ్లయ్యాక అబద్దాలు. సెలవు దొరకడానికి అబద్దాలు. బదునాం చేయడానికి అబద్దా లు. ఆ పెళ్లి ఇచ్చగొట్టడానికి అబద్దాలు. ఇదివరకే ఫలాన ఫలాన జరిగిపోయాయి అని అబద్దాలు. ఆకాశ్ రామన్న రాసే అబద్దా లు. వాట్సాప్ అబద్దాలు, యూట్యూబ్, ఫేస్ బుక్ అబద్దాలు.ఫలానా వారికి ఏయిడ్సు ఉందనే ఒక్క మాటతో ఎన్ని భావాలో!

**కొంపలు ముంచే, రాజ్యాలు కూల్చే అబద్దాలు**

పుకార్లు అనేవి నిరూపణకు నిలువని అతి పెద్ద అబద్దాలు. వాటిని నమ్మకూడదు. ప్రోత్సహించకూడదు. ప్రచారం చేయకూడదు. కాని కొన్ని సంస్థలు పార్టీలు అదొక ఉద్యమగా నడిపిస్తున్నారు. పుకార్ల కొంపలు ముంచుతాయి. ప్రాణాలు తీస్తాయి. పుకార్లు, కొన్ని అబద్దాలు, అబద్దాల హామీలు కొంప ముంచుతాయి. రాజ్యాలు కూలి పోతాయి. అధికారం కోల్పోవచ్చు. సెల్ఫోన్ స్పెక్ట్రం వేలంలో లక్ష కోట్ల అవినీతి అని బిజేపీ మురళీ మనోహర్ జోషి పదే పదే అబద్దాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదునాం చేసి కూల్చారు. చివరకు అలాంటిదేమీ జరగలేదని తేల్చారు. రాజును / దేశాధినేత ను చంపడానికి అబద్దాలు. ఇరాక్ లో అణ్వాయుధాలు ఉన్నాయని అబద్దాలు ప్రచారం చేసి సద్దాం హుసేన్‌ను అమెరికా చంపింది. చనిపోయాక చూస్తే అలాంటిదేమీ లేదు. అక్రమ సంబంధం అంటగడితే ఆత్మ హత్య చేసుకున్నాక అలాంటిదేమీ లేదని తేలుతుంది. అని అనలేదని పత్రికలు తప్పుగా రాసాయని రాజకీయ అబద్దాలు. భార్యాభర్తల మధ్య కూడా ఈ వ్యవహారం సాగుతుంది. రియాక్షన్ బట్టి తనను తాను సవరించుకోవడానికి చేసే ప్రయత్నం మంచిదే కద.



**బి ఎస్ రాములు**
**సామాజిక తత్వవేత్త**
**8331966987**



## యోగం

యోగ చేస్తే
రోగం పోదు!
రోగాలన్నీజి
నీ మనోరాగాలు!

నీ మనసు ఒక
బందిలదొడ్డి!
రాగాలు భోగాలు
అందులోకట్టేశావ్!

మన సమాజం నిండా
అవక తవకలు
ఎక్కువతక్కువలు
నిచ్చెనమెట్లు!

లాభంకోసం మోసాలు
కల్తీ పదార్థాలు
అంతా కాలుష్యం
వీటినుండి బైటపడు!

ఆర్థిక సమస్యలు
విద్య వైద్యం.. వామ్మో!
ఒకప్రక్క దరిద్రం
మరోప్రక్క దోపిడీ!

వ్యక్తి సమాజం
రెండూ రోగపూరితం!
యోగా చేసే నీ మనసు
నిండా భయభ్రాంతం!

వీటిని పరిష్కరిస్తేనే
నిలుస్తుంది ధ్యానం!
అప్పుడు ఉండదు రోగం
అదే నిజమైన యోగం!

**తమ్మినేని అక్కిరాజు**
**హైదరాబాద్**

# మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసిన జయశంకర్

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, జూన్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ సైద్ధాంతిక కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రత్యేక రాష్ట్ర మలిదశ ఉద్యమానికి ఊపిరిపోశారని మాజీ వ్యవసాయ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని నాగవరం గ్రామ శివారులో గల బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం దివంగత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని జరుపుకున్నారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిగా ముల్కీ ఉద్యమములో, ఉద్యమపంతులుగా 1969 ఉద్యమములో చురుకైన పాత్ర పోషించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. అనంతరం తెలంగాణ ఉద్యమ నిప్పురవ్వను ఆరిపోకుండా మూడు దశాబ్దాలపాటు రాష్ట్ర అభిలాషను సజీవంగా ఉంచిన తెలంగాణ కర్మయోగి, నిస్వార్థ, నిడంబర, విశ్వమానవ తేజోమూర్తియని తెలిపారు. కె.సి.ఆర్ ప్రారంభించిన మలిదశ తెలంగాణ ఉద్యమానికి దశాబ్దంపైగా సైదాంతిక ఊపిరులూదిన తెలంగాణ జ్ఞాన శిఖరం ఆచార్య జయశంకర్ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆయన ఆశించిన విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అందరం పాటు పడుదామని పిలుపునిచ్చారు జయంశంకర్ సార్ ఆశయ సాధనకు కృషిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ప్రధాన కార్యదర్శి గంధం. పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీమ్, సూర్యవంశం గిరి.చిట్యాల రాము,మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు మాజీ జెడ్పీటీసీ భీమన్న,మాజీ ఎం.పి.పిలు,సంధ్య తిరుపతయ్య, సేనాపతి, శివరాం రెడ్డి మతీన్,శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాల విక్రయం

- చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 21 (జనం సాక్షి) :** ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఎంఆర్పీ ధరలకు మించి అమ్ముతున్నాయంటూ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని కవాడిపల్లి గ్రామంలో ఉన్న సదాశివ స్కూల్‌లో విద్యార్థులకు అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్నారని,దీనికి తోడు అధిక ఫీజులు వసూలు చేస్తుండటం తీవ్రంగా ఖండించతగిన విషయమన్నారు. సదాశివ స్కూల్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై మండల విద్యాధికారి (ఎంఈఓ) నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఎంఈఓ స్కూల్ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. స్కూల్లో పుస్తకాలు సీజ్ చేయకుండా చీలికపాటు తీరుతో వ్యవహరించడాన్ని ఆయన సిగ్గుచేటుగా అభివర్ణించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణమే తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల హక్కుల కోసం విద్యాసంస్థల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షుడు పాషా, కార్యదర్శి ప్రణయ్, నాయకులు హరీష్, చందు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దస్తగిరి ఫామ్‌హౌస్‌లో పేకాట

- పోలీసులకు పట్టుబడిన పేకాట రాయలు

**జిల్లేడుచౌదరిగూడ, జూన్ 21 (జనం సాక్షి) :** పేకాట రాయలు పట్టుబడిన ఘటన జిల్లేడు చౌదరి గూడా మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై విజయ్ తెలిపిన వివరణ మేరకు దస్తగిరి అనే వ్యక్తి ఫార్మ్ హౌస్ లో శనివారం 5 గం: పేకాట ఆడుతూ పోలీసులకు చిక్కారని పేర్కొన్నారు. దస్తగిరి తో పాటు శివానుల్లా భాస్కర్, ఊరడి లక్ష్మణ్, మీది గడ్డ శ్రీనివాస్, ఆలుగొండ సతీష్, రాజు, వారి వద్ద 5,26,340/-రూపాయల నగదు.5 సెల్ఫోనులు.1బైక్ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

## రెండు కేసుల్లో 2.3 కేజీల గంజాయి పట్టివేత



**ఉప్పల్, జూన్ 21 (జనం సాక్షి) :** ఉప్పల్, దూల్పేట్ ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు రెండు కేసుల్లో కలిపి 2.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఉప్పల్లో సిరికొండ భాను ప్రకాష్ వద్ద 1. 2 కేజీలు, దూల్పేట్లో కృష్ణ సింగ్ వద్ద 1. 1 కేజీల గంజాయి పట్టుకున్నారు. మిగతా నిందితులు బీమ్ సింగ్, రేణుక భాయ్, గోపాల్ సింగ్పై కేసులు నమోదు చేశారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని స్టేషన్లకు అప్పగించారు.

## వీరశైవ సమాజానికి అండగా ఉంటాం

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, జూన్ 21 (జనంసాక్షి) :** వీరశైవ సమాజానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో ని వీరశైవ కల్యాణ మండపం గత రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురి కావడంతో శనివారం వీరశైవ సమాజం సభ్యులతో కలిసి మండపాన్ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సందర్శించి, అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరశైవ సభ్యులు నిరుపేదలకు మానవత్వ దృక్పథంతో తక్కువ రుసుముతో అందించడం అభినందనీయమని, దీని వల్ల ఎంతో మందికి మేలు జరిగిందని గుర్తు చేశారు. అనంతరం కళ్యాణ మండపం మరమత్తులకు ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందిస్తామని సమాజం సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు, పట్టణ నాయకులు,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇల్లు



**శివ్వంపేట, జూన్ 21 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని శివంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తాలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారం తో శనివారం మండల పరిధిలోని కొంతాన్ పల్లి, పోతులబోగూడ, బంజార, తౌర్యా తాండలల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కలిసి వారు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, , పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, నర్సాపూర్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ డైరెక్టర్ అంజిరెడ్డి, నాయకులు బానోత్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, నాయకులు బోనకుల శరభయ్య, భిక్షపతి, విశ్వనాథం, నర్సింలు, సీవీఆర్ యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడం దారుణం

- సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం




**మాగనూరు, జూన్ 21 (జనం సాక్షి) :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరుతూ శనివారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ, మంచినీరు అందిస్తూ వీధి దీపాలు వెలిగిస్తూ ప్రజల శ్రేయసే తమ శ్రేయస్సుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వకుండా వారితో పస్తులతో పనిచేయించుకోవడం దారుణమని విమర్శించారు. గత మూడు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికులకు యూనిఫార్మ్, చెప్పులు, బూట్లు చీపురు కట్టలు తదితర పనిముట్లు ఇవ్వడం లేదని సొంత డబ్బులతో పనిముట్లు కొనుక్కొని పనిచేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కరోబాలను ప్రత్యేక కార్యదర్శులుగా గుర్తించాలన్నారు, అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రం ఎంపీడీవో రహీముద్దీన్ ,ఎంపీ ఓ విజయలక్ష్మిలకు వినతి పత్రం అందించారు. ఈ ధర్నాలో గ్రామపంచాయతీ ఉద్యోగ కర్మల సంఘం మాగనూరు మండల అధ్యక్షులు అశోక్ , నాయకులు హనుమంతు చెప్ప ఆశప్ప అనీఫ్ నర్సింలు బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు

# సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 21 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల సహకారంతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్, ఆధునికీకరించిన తరగతి గదులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భముగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ బడి బయట పిల్లలు అందరిని ప్రభుత్వ పాఠశాలల్లో నే చేర్పించాలని విద్యాధికారులను ఆదేశించారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫారమ్స్, డిజిటల్ విద్యాబోధన, పాఠశాలకు కావలసిన వసతుల గురించి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాధికారి శంకర్, తహసీల్దార్, వాటర్ ఎయిర్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్, తవక్కం సంస్థల ప్రతినిధులు కృష్ణకుమార్ సురేష్, దినేష్ బాబు, కె. దుర్గా ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఓయూలో సత్యాగ్రహ దీక్ష



**ఓయూ, జూన్ 21 (జనం సాక్షి) :** బీసీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద బీసీ సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. దీక్షకు మాజీ ఐపీఎస్ అధికారి ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ పూర్ణచందర్రావు, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

# మల్లాపూర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాచారం, జూన్ 21 (జనంసాక్షి) :** మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలోని రెండవ అంతస్తులో నిర్మించిన సమావేశపు ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి , మీర్పేట్ – హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వివిధ కుల సంఘాలకు, కాలనీ సంక్షేమ సంఘాలకు, సమావేశాలు నిర్వహించేందుకు చాలా ఉపయోగంగా ఉంటుందని అన్నారు. అలాగే మల్లాపూర్ డివిజన్ పరిధిలోని, కె. ఎల్. రెడ్డి నగర్ కాలనీలో 14 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు, 9 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జి ఎచ్ ఎం సి, కాప్రా సర్కిల్ డి. ఈ రూపా, ఏ. ఈ శ్రవంతి, జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, వివిధ సంఘాలు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

**సదాశివపేట, జూన్ 21 (జనం సాక్షి) :** మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని సదాశివపేట సిఐ మహేష్ గౌడ్ సూచించారు. శనివారం సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సీఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మహేష్ గౌడ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని అన్నారు.గంజాయి, డ్రగ్స్ ఆల్కహాల్ వంటి చెడు వ్యసనాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ గౌడ్, భవిత కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజు, కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, కళాశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కేజీబీవీ పాఠశాల నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం

- ఏకరూప దుస్తుల పంపిణీలో ఆలస్యంపై కలెక్టర్ అసహనం
- సదాశివపేట కేజీబీవీ నీ ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
- స్పెషల్ ఆఫీసర్, ఇంచార్జి ప్రిన్సిపల్‌కు షోకేస్ నోటీసులు



**సదాశివాపేట, జూన్ 21 (జనం సాక్షి) :** కస్తూరిబా గాంధీ పాఠశాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ రోడ్‌లో గల కేజీబీవీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఉదయం టిఫిన్ మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుంది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూ ప్రకారం అందించాలని ఈ సందర్భంగా సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీలో జాప్యం జరగడం పట్ల కలెక్టర్ ఎంఈఓ శంకర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రంలోగా విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ పూర్తి కావాలని ఎంఈఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఊర్మిళ, స్పెషల్ ఆఫీసర్ లలిత లకు షోకాసు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థినికి మాజీ మంత్రి కూతురు ఆర్థిక సాయం



**వనపర్తి, జూన్ 21 (జనంసాక్షి) :** ఫీజులు కట్టడానికి ఇబ్బందులు పడుతున్న ఓ పేదింటి విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసి గొప్ప మనసును చాటుకుంది మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కూతురు డాక్టర్ ప్రత్యూష. పెబ్బేరు మండలం కొత్త సూగూరు గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్త జూదం.రాజు ఇటీవల మరణించారు. రాజు కూతురు జూదం మానసకు మిర్యాలగూడలోని తిరుమల నర్సింగ్ కాలేజ్ లో బీఎస్సీలో సీటు వచ్చింది.భర్త మరణించడంతో ఆర్థిక స్థోమత లేదని తల్లి సునీత మానసను చదివించడానికి నిరాకరించింది. ఈ విషయాన్ని పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన కూతురు డాక్టర్ ప్రత్యూషకు చెప్పి రూ .40 వేలు ఆర్థిక సాయం చేయడానికి ఒప్పించారు. లండన్ లో ఉన్న లండన్ లో ఉన్న ఆమె డబ్బులు పంపియడంతో మానసను ఆమె తల్లి సునీతను పిలిపించి మాజీ మంత్రి నివాసంలో నగదు సాయాన్ని శనివారం అందజేశారు. భవిష్యత్తులో మానస చదువుకు అండగా ఉంటానని డాక్టర్.ప్రత్యూష హామీ ఇచ్చారు. జూదం రాజు కుటుంబ సభ్యులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి,డాక్టర్ సింగిరెడ్డి ప్రత్యూషకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాయకులు పెద్దింటి వెంకటేష్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | ఆదివారం 22 జూన్ 2025

# యోగా నిత్యజీవితంలో భాగం కావాలి

● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 21 (జనం సాక్షి) :** యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ ఆచరించాలనీ నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ 2015 లోనే ప్రపంచానికి యోగాను బహుమతిగా ఇచ్చారని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పతాంజలి యోగా సమితి-భారత స్వాభిమాన్ ట్రస్టు ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని అభినందన్ గార్డెన్స్‌లో ఉదయం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజీ, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్, మున్సిపల్ కమిషన ర్ భోగేశ్వర్లు తదితరులు హాజరై యోగాసనాలు వేశా రు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ తన మాట్లా డుతు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యరాజ్యసమితి యోగా ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినో త్సవంగాప్రకటించిందన్నారు. నేడు ఎన్నో దేశాలలో యోగా దినోత్సవం జరపడం ద్వారా యోగా కు నిత్య జీవితంలో ఉన్న ప్రాధాన్యత తెలియజే స్తుందన్నారు. ప్రతి పాఠశా లలోనూ విద్యార్థులకు చదు వుతో పాటు యోగా కూడా చేయించాలన్నారు. యోగా అనేది శారీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానం అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేసి ఆరో గ్యంగా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిదని చెప్పారు. మనఆధ్యాత్మిక,శారీరక,మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర చడంలో ఒక అద్భుతమైన సాధనం యోగ. నిత్యం యోగ సాధన ద్వారా మన జీవనశైలిని మెరుగుపర చుకుందాం అన్నారు. ఎమ్మె ల్యే డాక్టర్ పర్నికా రెడ్డి మాట్లాడుతూయోగ జీవన విధానంలో మన ఆరోగ్యానికి ఎంతోఉపయోగపడుతుందని తెలిపారు. యోగాను ప్రతి రోజు ఉదయం తప్పకుండా ఒక ఉద్యమంలో చేస్తే అందరి ఆరోగ్యం కూడా బాగుంటుంద న్నారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక,ఆధ్యా త్మిక, ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, అలాగే ఆచరించాలన్నారు. బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ మాట్లాడుతు ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసి ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి బహుమతి ఇచ్చారని అన్నారు. నేడు ప్రపంచ దేశాలు యోగా ను ఆచరించడం గర్వకారణమని అన్నారు.

# గ్రామ రెవెన్యూ సదస్సులకు అనూహ్య స్పందన

● భూ సమస్యల పరిష్కారం కోసం 285 మంది రైతులు దరఖాస్తులు

● సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ అధికారుల చర్యలు



**న్యాల్‌కల్, జూన్ 21 (జనం సాక్షి) :** భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గ్రామ రెవెన్యూ సదస్సులు" కార్యక్రమానికి మండలంలో రైతుల నుండి అనూహ్య స్పందన లభించింది. జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారుల ఉత్తర్వుల మేరకు "భూభారతి చట్టం - 2025".. "గ్రామ రెవెన్యూ సదస్సులు" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 3 నుండి 20 వరకు 18 రోజుల పాటు సదస్సులను నిర్వహించారు. జహీరాబాద్ ఆర్డిఓ రాజిరెడ్డి, స్థానిక తహసిల్దార్ ప్రభులు పర్యవేక్షణలో.. ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు ఆధ్వర్యంలో మండలంలోని 39 గ్రామాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 285 గురు రైతులు, భూ నిర్వాసితులు రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్ కోసం 87, పౌతి కోసం 42, భూమి స్వభావం 36, పెండింగ్ మోటేషన్ పరిష్కారం కోసం 7, తదితర భూ సమస్యల కోసం రైతులు, భూ నిర్వాసితులు దరఖాస్తు చేసుకున్నారు. నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జహీరాబాద్ ఆర్డిఓ రామిరెడ్డి, స్థానిక తహసిల్దార్ ప్రభులు సదస్సులకు హాజరై భూభారతి చట్టం, రెవెన్యూ సదస్సుల కార్యక్రమాల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను త్వరలోనే పరిశీలించి, స్థానిక రెవెన్యూ పరిధిలో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలను జహీరాబాద్ ఆర్డిఓ కార్యాలయానికి వివరాలను వెల్లడిస్తామని స్థానిక ఉప తహసిల్దార్ రాజిరెడ్డి ఆయా గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతులకు వివరణ ఇచ్చారు. ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావులు మండలాన్ని రెండు విభాగాలుగా విభజించి రెవెన్యూ గ్రామ సభలను నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది భీంసింగ్, సాయన్న, లాల్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, ప్రకాష్, రాములు, ఖాసిమ్, బిక్షపతి, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

● ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 21 (జనం సాక్షి) :** రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతింటి కళ నెరవేర్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. శనివారం నారాయణపేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలంలో ఇండ్ల నిర్మాణం సంబంధించిన భూమి పూజ, ముగ్గు వెయడం కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ నిర్వహించారు. అప్పిరెడ్డిపల్లి గ్రామానికి మొదటి విడతలో 28 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందనీ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు లేని ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఈ రైతాంగాన్ని ఆదుకోనాలని ఉద్దేశంతో ప్రతి ఒక వ్యవసాయం చేసే ప్రతి ఎకరాకు కూడా రైతు భరోసా పథకాన్ని అమలు చేయండం జరిగిందన్నారు ఈరోజు వరకు వరకు పది ఎకరాల వరకు రైతుబంధు వాళ్ల వాళ్ల ఖాతాలో జమ చేయడం జరిగిందనీ తెలిపారు. సోమవారం మిగతా రైతులకు మొత్తం రైతు భరోసా నిధులు అందరి అకౌంట్లో జామ కావడం జరుగుతుందని చెప్పారు. ఇందిరమ్మ పాలనలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచితంగా బస్సు, ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నడని అన్నారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలని ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ అవకాశం వినియోగించుకొవాలనీ ప్రజలను కోరారు. మీకు ఏ అవసరం వచ్చినా సమాచా రం అందించండి నేరుగా మీ దగ్గరకు వచ్చి కలిసిన మీ అవసరం తీరుస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసుదన్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాధవ్, హనుమంతు, కన్కప్పా, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలి

● కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్



**కల్వకుర్తి, జూన్ 21 (జనం సాక్షి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇస్తున్నటువంటి రేషన్ బియ్యాన్ని మూడు నెలలకు సరిపడా ఒకేసారి ఇస్తున్న తరుణంలో దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించని చందంగా కొంతమంది రేషన్ డీలర్లు సమయపాలన పాటించకుండా ప్రజలను ఇబ్బందిలకు గురి చేస్తున్నారని లబ్ధిదారులను మళ్లీమళ్లీ తిప్పుకుంటున్నారని రేషన్ డీలర్లు సమయపాలన పాటించే విధంగా చూడాలని కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ బియ్యం ఇచ్చినప్పుడు లబ్ధిదారులకు రసీదులు ఇవ్వట్లేదని చివరి లబ్ధిదారుడు వరకు రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని దానికోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ప్రతిరేషన్ షాప్ లో బియ్యం అందుబాటులో ఉంచాలని ప్రతి రేషన్ షాపు వద్ద ప్రధానమంత్రి ఫోటో కనపడేలా పెట్టాలని అన్నారు. బియ్యం తూకంలో అవకతవకలు జరగకుండా చూడాలని ఈనెల 30వ తేదీ చివరి రోజు కాబట్టి ఆ రోజు పూర్తిగా తెరిచి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహా, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, రూరల్ మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, సీనియర్ నాయకులు కుదుముల రాంరెడ్డి, కృష్ణ బాలరాజ్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు అభిగౌడ్, కొల్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి నాప శివ, కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్, రాఘవేందర్, సాగర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలి



**చిన్నశంకరంపేట, జూన్ 21 (జనం సాక్షి) :** ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని ఎంపికైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో దామోదర్ అన్నారు మండలంలోని మిర్జాపల్లి,రుద్రారం, సూరారం, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపికైన లబ్ధిదారులతో మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్, పవన్ కుమార్ గౌడ్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మిర్జాపల్లి, సూరారం గ్రామంలో ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. మిర్జాపల్లిలో 18 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారని, సూరారంలో 23 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారని తెలిపారు. ముగ్గు పోసిన లబ్ధిదారులు తొందరగా ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చే ఇంటి నిర్మాణ ఖర్చులను పొందాలని సూచించారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లోకేష్, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, పోతరాజు మనోజ్ కుమార్, సంఘం సంజీవులు, భాస్కర్, పవన్ గౌడ్, శంభుని రాజకుమార్ గౌడ్, కార్యదర్శి నాంపల్లి,తోపాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ సంగీత దినోత్సవం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 21 (జనం సాక్షి) :** సాంప్రదాయకళలకు జీవం పోస్తున్నది బాలు అభిమాన సంఘమని సంగీతంలోమహెూ త్తరశక్తి దాగిఉందని చదువుతోపాటు చిన్నారులు తమకు నచ్చిన కళలు నేర్చుకోవాలని మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్, లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ జిల్లా సేవా బారతి ప్రతినిధి డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం బాలకేంద్రంలో బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహి పాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు వినాయక నటరాజ సరస్వతి మాత చిత్రపటాలతో పాటు సంగీత వాయిధ్య పరికరాలకు పూజలు నిర్వహించి ప్రముఖ కూచిపూడి నృత్య కళా కారిణి డాక్టర్ దిపిక ప్రసాద్ శెట్టి, సీనియర్ గాయకులు చంద్రశేఖర్ హార్మోని వాయి ద్యకారుడు వసంత్ కుమార్ లను ఘనంగా సత్కారించారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాధ్ డాక్టర్ ప్రసాద్ శెట్టి ఎంవి,నాగరాజు,సంగ నర్సింహులు వసంత్ కుమార్ జ్ఞానా మృత తదితరులు పాల్గొన్నారు.

## యోగా డేను నిర్వహించిన జిల్లా ఎస్పీ



**నాగర్‌కర్నూల్ ఆర్సీ, జూన్ 21 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా శనివారం నాడు అంతర్ జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యోగ శరీరానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడుతుందని యోగను మన దైనందిన కార్యక్రమంలో భాగంగా రోజు యోగా చేస్తే మనకు జీవితంలో ఎటువంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉంటామని, అందరూ ప్రతిరోజు కొంత సమయాన్ని ఏదైనా ఫిజికల్ యాక్టివిటీస్ కి కేటాయించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతిరోజు ఒక గంట సమయాన్ని ఏదైనా ఫిజికల్ యాక్టివిటీస్‌కి ఉపయోగించి మన అరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఫిజికల్ యాక్టివిటీస్ ప్రతిరోజు చేయాలని పోలీస్ సిబ్బందితో జిల్లా ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, ఏఆర్ అడిషనల్ ఎస్పి టిపి భరత్, నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్, కల్వకుర్తి డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూల్ సీఐ కనకయ్య, అచ్చంపేట సీఐ నాగరాజు, కల్వకుర్తి సీఐ నాగార్జున, ఆర్ ఐ జగన్ మరియు రాఘవరావు తో పాటు నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న అందరూ ఎస్ఐలు మరియు దాదాపుగా 200 మంది పోలీస్ సిబ్బంది తో పాటు యోగ మాస్టర్ గోపాల్ రెడ్డి మరియు స్కూల్ విద్యార్థులు అందరూ కలిసి దాదాపు 400 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఆరోగ్యం కోసం అందరూ యోగా చేయాలి

● జిల్లా జడ్జి శ్రీనివాస్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 21 (జనం సాక్షి) :** యోగాతో ఆయుషు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారనీ జిల్లా న్యాయ సేవా అధికార ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాస్ అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన యోగ కార్యక్ర మంలో సీనియర్ సివిల్ జడ్జ్ వింధ్య నాయక్ తో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ యోగా అంటే ఏమిటి..? యోగా అనేది 5000 సంవ త్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానము యొక్క అంతర్భాగమనీ. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలంకొన్ని శారిరిక కదలికలు (ఆసనాలు) ఇంకా శ్వాస ప్రక్రియ అని మాత్రమే అనుకుంటారనీ అన్నారు. కానీ నిజానికి మానవుని యొక్క అనంత మైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయిక. విజ్ఞానశాస్త్ర ప్రకార ము యోగా అంటేపరిపూర్ణ జీవనసారవిధానము అన్నా రు..దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము),భక్తి యోగ ము , రాజ యోగము, కర్మ యోగములు ఉన్నాయనీ అన్నారు. యోగాసనాలు అంటే రాజయోగ ప్రక్రియలో పైనచెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని, ఏకత్వాన్ని తీసుకువస్తాయన్నారు. ఈ యోగాలో ఉన్న అందమే మిట్టంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని,శక్తిని ఇస్తాయన్నారు. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగా ఉన్నవారైన, లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారన్నారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుందన్నారు. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారిరిక క్రమము నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుందన్నారు. యోగ మన జీవితంలోని అంతర్భాగమే కానీ అన్య భాగము కాదనీ ఇది పుట్టి నదగర నుంచి చేస్తున్న ప్రక్రియ అన్నారు. పసిపిల్లల్ని చుస్తున్నట్లిత వారు రోజు మోతంలో మకరాసనం, పవనముక్తసనం ఎన్నో సార్లు వేస్తూనే వుంటారన్నారు. యోగ అనేది ఒక్కొక్క రకం గా అర్థమవుతుంది. కానీ మాకు మాత్రం యోగ ధృడంగా "మా జీవనవి ధానం" అని ఎదుటివారిచేత ఆవిష్కరిమ్పచేయడం మా లక్ష్యం. మానసిక, శారీరక, ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని సూచిం చారు. యువతీ యువకులు వ్యసనాలకు బానిస కాకుండా మంచి ఆరోగ్యం కోసం యోగా చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం వేళలా కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్ర మాలు నిర్వహించాలని, యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు దరి చేరకుండానే ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. అనంత రం యోగ ఆసనాలలో ప్రతిభ కనబరిచిన యోగ మాస్టర్ అశోక్‌ని శాలువాతో సత్కరించి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ న్యాయవాది నాగురావు నామాజీ,న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న నిత్య యోగా మహిళా మణులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 21 (జనం సాక్షి) :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన గృహిణులు నిత్యం యోగా చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నరు. యోగా జాతీయ దినోత్సవం రోజు మాత్రమే తంతుగా చేయడం కాదని నిత్యం చేస్తేనే ఆరోగ్యకరమనీ నిదర్శనంగా నిలుస్తున్నారు. కొటకొండ కు చెందిన పి.పద్మ,బి.జయ,వై. మదురిక,వరంగల్ ఎన్.అరుణ,బి.చంద్రమ్మ,సునీత,పద్మమ్మ 8మంది మహిళలు ఇంటి పనులతో పాటు ఉదయమే కొంత సమయం ఇచ్చి యోగా ఆసనాలు చేస్తూ ప్రతి నిత్యం యోగా చేస్తూ తమ ఆరోగ్యం పరిపూర్ణంగా ఉంచు కుంటు న్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి పనులు ఎన్ని ఉన్నా వాటిని చేసుకోవడానికి ఆరోగ్యం ముఖ్యమని అందుకోసం రోజు యోగా చేయాలని సూచించారు.

# రాబోవు సీజన్లో డయేరియా మరణాలను అరికట్టాలి

• జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

**వరంగల్ ప్రతినిధి, జూన్ 21(జనంసాక్షి) :** రాబోవు వర్షాకాలం సీజన్లో గ్రామీణ ప్రాంతాలలో డయేరియా మరణాలను అరికట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్టాప్ డయేరియా క్యాంపియన్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుందని గ్రామాలలో క్లోరినేషన్ చేసి నీటిని అందించాలన్నారు. డయేరియా నివారణకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహి ంచాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ-శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, విద్యాశాఖ, రూరల్ డెవల ప్మెంట్, మిషన్ భగీరథ శాఖలు సమన్వయంగా పని చేయాలన్నారు. గ్రామాలలో 0 - 5 సంవ త్సరాల పిల్లలు ఉన్న ఇళ్ల ఓఆర్ఎస్, జింక్ ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. ఈనెల 16 నుండి 31 వరకు జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాల లో నిర్వహిస్తున్నామని తెలిపారు . ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలల్లో కూడా డయేరి యా పై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యాధి లక్షణాలు ఉన్నట్ల యితే వైద్య ఆరోగ్య సేవలు



వినియోగించుకొని డయేరియా వ్యాధి గురికాకు ండా ఉండాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబ శివరావు మాట్లాడుతూ జిల్లాలో 78840 ఐదు సంవత్సరాల లోపు మంది పిల్లలు ఉన్నారని, ప్రతి శిశువుకు ఈ క్రింది లక్షణాలు తీవ్రనీళ్ల విరోచ నాలు, బంక విరోచనాలు, వాంటింగ్స్, అస్వస్థత, మగతగా ఉండడం, జ్వరము ఉన్నట్లయితే వారికి ఓఆర్ఎస్ ద్రావణంతో పాటు జింక్ టాబ్లెట్లు లేదా సిరప్ ఇస్తామని తెలిపారు. . జిల్లాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు రెండు లక్షలు జింక్ టాబ్లెట్లు 25000 జింక్ సిరప్ బాటిల్స్ 2350 అందుబాటులో ఉన్నాయని తెలిపినారు. ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది ఓఆర్ఎస్ తయారు చేయు విధానము మరియు జింకు తీసుకునే విధానమును గృహ సందర్శనకు వెళ్ళినప్పుడు తెలియజే స్తున్నారని తెలిపారు. ప్రజలకు నిరంతరము ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించినారు. సాధారణంగా వర్షాకాలంలో కలుషితమైన నీరు కలుషితమైన ఆహారము వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం వలన ఈగల వలన ఈ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపినారు పై లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు వివిధ శాఖలు వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయ పరచుకొని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మున్సి పాలిటీ ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వర్ధన్నపేట మున్సిపాలిటీ కమిషనర్ సుధీర్ ,సి డబ్ల్యూ ఓ రాజమణి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన సుజన్ తేజ, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## 352.557 కోట్లు రైతు భరోసా నిధులు జమ

• నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో న్యూస్, జూన్ 21(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందుకే రైతు భరోసా సహాయం సకాలంలో విడుదల చేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. వ్యవసాయ రంగం రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు నాగర్ కర్నూల్ జిల్లాలోని 2,84,557 మంది రైతుల ఖాతాల్లో రూ. 352.557 కోట్ల నిధులు జమ అయ్యాయని శనివారం నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. వానాకాలం 2025 సీజన్కు సంబంధించి జిల్లాలో మొత్తం మంది రైతులకు నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల ప్రయోజనాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఎక రానికి 6000 రూపాయలను రైతుల ఖాతాల్లో కి విడుదల చేస్తూ వ్యవసాయ పనుల సహకారాలకు తోడ్పాటు అంది స్తుందని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ భూముల పంటలకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు తదితర వ్యవసాయ పనుల కోసం రైతు భరోసా నిధులను ఖర్చు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై
## అదనపు కలెక్టర్ కీలక ఆదేశాలు



**నిర్మల్ బ్యూరో, జూన్21(జనంసాక్షి):** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరి ంత వేగంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు. శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రెండో దశ ఇండ్లకు సంబంధించిన మార్కింగ్, గ్రౌండింగ్ పనులను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన స్థలాల్లో నిర్మాణం ప్రారంభించేందుకు అవస ర్రమైన ఏర్పాట్లు చేయాలనీ, పనులపై అధికారులు స్పష్టతతో వ్యవహరించాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) లబ్ధిదారుల ఓటిపి వెరిఫి కేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, ఇందుకోసం వార్డు స్థాయి అధికారులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ ఇవ్వాల ని ఆదేశించారు. పట్టణాల్లో నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులందరూ నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, గృహ నిర్మాణ, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగ ప్రాచీన సంస్కృతిలో ఒక భాగం

• మంత్రి జూపల్లి కృష్ణారావు
• యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి
• నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో/కొల్లాపూర్, జూన్21(జనంసాక్షి):** యోగా సాధనతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ లో పతాంజలి యోగా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. మంత్రి జూపల్లి ప్రజలు, విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ యోగా భారతీయ ఘన వారసత్వ సంపదని, యోగా ప్రాచీన సంస్కృతిలో ఒక భాగమని, మన జీవన విధానంలో వచ్చిన మార్పుల కారణంగా పడుతున్న ఇబ్బందులను అధిగమించడానికి ప్రాచీన జీవన విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. భారతీయుల పురాతన సంపద అయిన యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి ఉర్దూ జర్నలిస్ట్ ఫోరం వినతి



**ఖమ్మం జూన్ 21 (జనంసాక్షి) :** తెలుగు జర్నలిస్టులతో పాటు ఉర్దూ జర్నలిస్టు లకు కూడా అక్రిడేషన్ల జారీలో సమాన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఏతే మాద్ ఉర్దూ దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఉర్దూ జర్నలిస్టు ఫోరం నాయకులు హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రానికి సమర్పించారు. అక్రిడేషన్ లతోపాటు ఇళ్ల స్థలాలకు సంబంధించిన విషయంలోనూ అదే విధంగా అక్రిడేషన్ కమిటీలలో ఉర్దూ జర్నలిస్టులకు కూడా స్థానం కల్పిం చాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉర్దూ భాష ద్వితీయ అధికార భాషగా గుర్తింపు పొందిన విషయాన్ని గుర్తు చేస్తూ ఉర్దూ జర్నలిస్టుల కు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఉర్దూ భాష పట్ల ఖమ్మం జిల్లాలో అధికారులు చవితి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఉర్దూ భాష , ఉర్దూ జర్నలిస్టుల విషయంలో సరైన వైఖరి అవలంబించడం లేదని విమర్శించారు. జీవోలు ఉన్నప్పటికీ ఉర్దూ భాష విషయంలో అమలు, అక్రిడేషన్ కమిటీలలో ఉర్దూ పేపర్ నుండి ఇతర జిల్లాలలో స్థానం కల్పించిన ప్పటికీ ఖమ్మం జిల్లాలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని విమర్శించారు . ఉర్దూ దిన పత్రికలకు సంబంధించి నియోజక వర్గానికి ఒక్కో అక్రిడేషన్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ప్లాట్ల విషయంలో కూడా ఉర్దూ జర్నలిస్టులకు తగిన సమంజసమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో సహారా ఉర్దూ దిన పత్రిక బ్యూరో ఇంతియాజ్, మున్సిప్ టీవీ బ్యూరో మహమ్మద్ అబ్దుల్ ఆహద్ ఉన్నారు.

## సైబర్ నేరస్తుడు అరెస్ట్



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి) :** ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు నాగర్ కర్నూల్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాల్లోకి వెళితే.. ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన నేరస్థుడు అయిన నేనవత్ అఖిల్ (23)ని గుర్తించి నాగర్ కర్నూల్ జిల్లాలో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఇదే కేసులో గతంలోను నలుగురు నేరస్థులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ ఫణిందర్ ని, ఎస్సైలు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సిపి అభినందించారు.

## రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవించిన జయశంకర్ సార్

• మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, జూన్ 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జడ్చర్లలోని తన నివాసంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణే శ్వాసగా ధ్యాసగా జీవించిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చైతన్య గౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు పిట్టల మురళి, రామ్మోహన్, రఘుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, ప్రనిల్ చందర్, వల్లూరు వీరేష్, కరాటే శ్రీను తదితరులు పాల్గొన్నారు. బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి పూలమా



లలు వేసి నివాళులు అర్పించారు. బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. జయశంకర్ సార్ ఆశించిన సామాజిక తెలంగాణ సాధన కోసం ముందుండి పోరాల్సిన నైతిక బాధ్యత బీసీలపై ఉందని, ఆయన ఆశయ సాధన కోసం బీసీలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిరంజన్, నర్సింలు, విజయ్ కుమార్, శేఖర్, బీమ్ రాజ్, చెన్నయ్య, శివశంకర్, శివరాములు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర వైద్య సేవలకు వైద్య సిబ్బంది ఉండాలి

• జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, జూన్ 21 (జనంసాక్షి):** శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, డీఆర్డీఓ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, వ్యాధులు ప్రబలితే అత్యవసర వైద్య సేవలు అందించుట, డ్రై డే అమలు, డిప్యూటేషన్లు అనుమతి లేకుండా చేయొద్దని, వ్యక్తిగత పరిశుభ్రత, విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలకు అత్యవసర వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. గత 2 సంవత్సరాల డేటా ఆధారంగా వ్యాధులు ప్రబలిన హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో వైద్య క్యాంపులు నిర్వహించి వ్యాధులు నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ర్యాపిడ్ టెస్టు లు నిర్వహిస్తూ తక్షణ వైద్య అత్యవసర వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ నీటి నిల్వలలో దోమల వ్యాప్తిని నివారించేందుకు చర్యలు తీసుకోవా లని, గ్రామ, వార్డులలో మురుగునీరు నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. ప్రభుత్వ, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల కు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. తన అనుమతి లేకు ండా సిబ్బందికి డిప్యూటేషన్లు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. మహిళా సమాఖ్యల సమావేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. టిబి విముక్త్ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎం హెచ్ఓ డా మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షణ డా నవీన్ కుమార్, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాల కృష్ణ పాల్గొన్నారు.

## భారీగా క్లోరో హైడ్రేడ్ పట్టివేత

• 425 కేజీల క్లోరో హైడ్రేడ్ స్వాధీనం
• 1కేజీ ఆల్ఫాజోలం, రెండుకార్లు సీజ్
• ఐదుగురు వ్యక్తుల అరెస్ట్

**నిర్మల్ రూరల్, జూన్ 21(జనంసాక్షి):** ఈత చెట్టు ఒట్టి మొద్దుల య్యాయి. ఈత కల్లు బంగారం అయ్యింది. మందు కలిపిన కల్లు తాగిన కళ్ళకు నిండు శూలాలయ్యాయి అన్న విధంగా తయారవుతుంది నిర్మల్ జిల్లాలో కల్తీకల్లు. కల్తీకల్లు తయారీకి వినియోగించే క్లోరో హైడ్రేడ్ తయారీ యూనిట్ ను శనివారం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ సిబ్బంది కలిసి యూనిట్ ను పట్టుకున్నారు. ఈ యూనిటీలో తయారైన 425 కేజీల క్లోరో హైడ్రేడ్ ను స్వాధీనం చేసుకున్నారు. మరో అడుగు ముందుకు వేసిన ఈ ప్రత్యేక బృందాలు వారి వద్ద గుప్తంగా దాచిపెట్టిన రూ10 లక్షల విలు వచేసే 1కేజీ ఆల్ఫా జోలంను, 2 కార్లను సీజ్ చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. తాజాగా వివరాల్లోకి వెళితే...నిర్మల్ నుండి బైంసాకు వెళ్లే రహదారిలో చిట్యాల్ ప్రాంతంలో ఒక మారుమూల ప్రాంతంగా ఉన్నటువంటి వ్యవసాయ క్షేత్రంలో నిర్మాణం చేపట్టిన గృహంలో క్లోరోహైడ్రేడ్ తయారీ యూనిట్ని ఏర్పాటు చేశారు. బుర్ర రమేష్ గౌడ్, రామా గౌడ్ అనే ఇద్దరు వ్యక్తులు కలిసి ఈ యూనిట్ ని ఏర్పాటు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ యూనిట్ తయారీ దగ్గర శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, రాజు గౌడ్ అనే ముగ్గురు వ్యక్తులు అక్కడే ఉండి తయారీని పర్యవేక్షణలో వారు ఉన్నట్లు తెలిపారు. ముంబైలోని భీమండి ప్రాంతంలో క్లోరో అనే ద్రవ పదార్థాన్ని తీసుకువచ్చి 50 లీటర్లకు, 9 లీటర్ల నీటిని కలిపి




డ్రంబుల్లో పోసి గుంతలు తవ్వి చుట్టూ ఐస్ గడ్డలను ఏర్పా టు చేసి సుమారు పది రోజులపాటు అనంతరం గడ్డ కట్టిన తర్వాత దానిని క్లోరోహైడ్రేడ్గా తయారుచేసి కల్తీ కల్లు విక్రయా నికి వినియోగిస్తున్నట్టు నిందితులు విచారణలో అంగీకరించిన ట్లు అధికారులు తెలిపారు. నలుగురు వ్యక్తులతో పాటు 5 సెల్ ఫోన్లను, 17 క్లోరో హైడ్రేడ్ బ్యాగులు, కేజీ ఆల్ఫా జోలం, 2 కార్లను స్వాధీనం చేసు కొని నలుగురిని అరెస్టు చేసి నట్లు ఎస్టిఎఫ్బి టీం లీడర్ ప్రదీప్ రావు తెలిపారు. ఈ దాడిలో టీజీ న్యాబ్ రూపేష్ (ఐపీఎస్)సిఐరమేష్, పూర్ణే శ్వర్, నిర్మల్ సిఐ రంగస్వామి, ఎస్టిఎఫ్బి ఎస్సై బాలరాజు, నితిన్ కౌశిక్లతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. పట్టుకున్న 425 కేజీల క్లోరోడ్ విలువరూ, పది లక్షల వరకు ఉంటుందని, 15 లక్షల విలువ చేసే రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్టిఎఫ్బి పోలీసులు తెలిపారు. కల్తీ కల్లు తయారిలో వినియోగించేలోరో హైడ్రేడ్ యూనిట్ని పట్టుకున్నందుకు అండ్ ఫోర్స్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం సిబ్బందిని అభించారు.

## జి.ఓ 49 ను పునఃపరిశీలించి, నిలుపుదల చేయాలి

• పిసిసిఎఫ్ కు వినతి పత్రం అందజేత


**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జూన్ 21 (జనంసాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ను టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ గా ప్రకటిస్తూ, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 49 ని పున పరిశీలించి, నిలుపుదల చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ కోరారు. శనివారం హైదరాబాదులో గల అరణ్య భవన్ లో పిసిసిఎఫ్ (ప్రొటెక్షన్ విజిలెన్స్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్స్) ఏలు సింగు కు ఎమ్మెల్యేలు వినతిపత్రం అందజేశారు. ఈ జీవో వల్ల జిల్లా అభివృద్ధి కొంటుపడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని చాలా మండలాల్లో గల అటవీ ప్రాంతాల్లో గ్రామాలు అభివృద్ధికి నోచుకోకుండా పోయినట్లు పేర్కొన్నారు. రోడ్లు వేయడానికి అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయకపోవడంతో రోడ్లు నిలిచిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని వందల గ్రామాలు ఈ టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ జీవో వల్ల వారి గ్రామాలను కాలీ చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతో, ప్రజా ప్రతినిధులతో ఇలాంటి సభలు సమావేశాలు, సంప్రదింపులు జరుపుకుంటా విడుదల చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.



టైగర్ కారిడార్ పేరుతో ఇప్పటికే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అట వీశాఖ అధికారులు రైతులను భూములు సాగు చేసుకునేయ కుండా అడ్డుపడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పిసిసిఎఫ్ దృష్టి కి తీసుకువచ్చారు. ఈ జీవో అమలు చేసినట్లయితే గిరిజనులు, గిరి జన ఇతరులతో కలిసి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఫలిస్తున్న బడిబాట

• బడిలో చేరిన 800 మంది విద్యార్థులు



**న్యాల్ కల్, జూన్ 21, (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతి లక్ష్యంగా.. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "బడిబాట" కార్యక్రమం మండలంలో ఫలిస్తోంది. మండల విద్యాధికారి మారుతి రాథోడ్ పర్యవేక్షణలో మండలంలోని ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, అంగన్వాడీలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువకుల కృషితో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల, బీసీ గురుకుల పాఠశాలలో "బడిబాట" కార్యక్రమంలో భాగంగా దాదాపు 800 విద్యార్థునులు ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు పొందారు. ఈనెల 6 నుండి 19 వరకు 14 రోజుల పాటు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తల కృషితో మండలంలోని పలు ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థునులు ప్రభుత్వ బడిలో ప్రవేశాలు పొందారు. ఈ మేరకు మండల విద్యాధికారి పర్యవేక్షణలో మండలంలోని పాఠశాలలకు అవసరమగు పాఠ్యపుస్తకాలను అందజేశారు. మండలానికి 19000 పాఠ్య పుస్తకాలు, 6 నుండి పదవ తరగతి విద్యార్థునులకు మాత్రమే నాట్ బుక్కులను పంపిణీ చేశామని ఎంఈఓ వివరించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం న్యాల్ కల్ లోని మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలకు వర్క్ బుక్కులను పంపిణీ చేశారు. దాదాపు 4800 విద్యార్థునులకు అవసరమగు డ్రెస్ సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు ఎంఈఓ వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది సుధాకర్ రావు, పాండయ్య, రవి, విశ్వనాథ్, జ్యోతి, మాణిక్, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంట వరి ముందస్తుగా
## రైతులకు అవగాహన కల్పించాలి

• వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి



**వరంగల్ ప్రతినిధి, జూన్ 21(జనంసాక్షి) :** వరి, పత్తి కొనుగోలులో ఈ-టోకెన్ సిస్టం ఏర్పాటు కు ప్రణాళిక సిద్ధం చేయాలని, పత్తి, మిరప పంటల దిగబడి మార్కెటింగ్లో నాణ్యత పెంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ మరియు వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు హార్టికల్చరల్ అధికారి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాన కాలపు పంటల ప్రణాళిక - 2025 ముందస్తు ఏర్పాట్ల పైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారధ సంబంధిత వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అన్నదాతకు అందుబాటులో ఉంటూ జూన్ మాసంలోనే వరినారులు పోసుకొని ముందస్తుగా పంటలు వేయాలని రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని రానున్న ఖరీప్ సీజన్లో పంట మార్పిడి పంటలు, కూరగాయలు ఎక్కువగా వేయుటకు, మిరప పండించు రైతులకి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నాణ్యమైన మిరప దిగబడిన సాధించడానికి అలాగే కందులు ఇతర పంటలు వెయ్యాలని శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేయాల్సిందిగా ముందస్తు విత్తనాలు వేయుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ ఆదేశించారు. రైతులకి అవసరమైన వరకే పురుగుమందులు ఎరువులు సూచించారు. అవసరం ఉన్న ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారుగత అనుభ వాలను దృష్టిలో పెట్టుకుని ఈ టోకెన్ సిస్టంని ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనసూయ జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ జిల్లా కోపరేటివ్ అధికారి నీరజ సహాయ వ్యవసాయ సంచాలకు నర్సంపేట దామోదర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలబడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి పొంగులేటి స్పష్టం



**కల్లూరు, జూన్ 21 (జనం సాక్షి) :** పేదవాడి ముఖంలో ఆనందం చూడటం కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించి వారికి అండగా నిలబడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని డీఎస్పీ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాత్రి జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా ఐక్యంగా కలసి సైనికుల్లా పనిచేయాలన్నారు . సాధ్యమైనంత వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యే విధంగా అందరం కలిసి కృషి చేద్దాం అన్నారు. గ్రామాల్లో ప్రతిపక్ష నాయకుల జిత్తుల మారి మాటలు నమ్మి పార్టీ కార్యకర్తలు నాయకులు సహనం కోల్పోవద్దని సూచించారు. గతప్రభుత్వ పాలకులు చేసిన సుమారు 8 లక్షల 19 వేల కోట్ల అప్పులో రాష్ట్రం ఉన్నప్పటికీ ,రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాలనే తపనతో ఏడాదిన్నర కాలంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు..200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆడబిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసిన ఒక్క రూపాయి చార్జీ లేకుండా ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, సన్నాలకు రూ. 500 బోనస్, కొత్త రేషన్ కార్డులు పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు.రైతన్నలకి ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాల్లో రూ. 17వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తే ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన పది నెలలోనే రూ. 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయటం జరిగిందన్నారు..పేదవాడు కలలు కన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటి కలను ఆనాటి ప్రభుత్వం పదేళ్లుగా కలలాగానే మిగిలిస్తే ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి రాగానే ఆ కోరిక నెరవేరుస్తూ అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వటం జరుగుతుంది.ఆనాటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రైతుబంధు ద్వారా ఎకరానికి రెండు విడతల్లో రూ.పదివేల రూపాయలు ఇస్తే మన ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ.12 వేల రూపాయలు ఇస్తున్నాం.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదవాడికి అండగా ఉండాలనే సదుద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని తెలిపారు.రైతుల భూ సమస్యల పరిష్కారానికి 2025 భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యల పరిష్కారం కోసందరఖాస్తులు చేసుకున్న రైతుల భూ సమస్యలను స్వయంగా అధికారులు పరిశీలన చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. గత పాలకులు చేసిన అప్పుల భారం తో ఆర్థిక వ్యవస్థ కొంత ఇబ్బందికరంగా తయారైనప్పటికిని ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ లబ్ధిదారులకు రానున్న మూడు సంవత్సరాల కాలంలో మూడు విడతలగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. 9000వేల కోట్ల రూపాయలతో సాగు యోగ్యమైన ప్రతి ఎకరానికి రైతు భరోసా పెట్టుబడి సహాయం అందించడం జరుగుతుందన్నారు. గత అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజల్లో నిరంతరం తిరుగుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వారికి స్థానిక సంస్థల్లో అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి తదితరులు ప్రసంగించారు. అనంతరం మండలంలో ఇందిరమ్మ పథకం ద్వారా గృహాలు మంజూరైన పలువురు లబ్ధిదారులకు మంజూరి పత్రాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంతాన వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ ధారా రంగా, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండపల్లి శ్రీమన్నారాయణ, పసుమర్తి మోహన్ రావు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, లక్కినేని కృష్ణ, పొట్రు అర్జున్ రావు, భాగం ప్రభాకర్ చౌదరి,తోటకూర శేషగిరిరావు, భూక్య శివకుమార్ నాయక్, బోల్లం రామారావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ బాజీ భాయ్, మరుసకట్ల బాలరాజు, యాస శ్రీకాంత్.నల్లగట్ల పుల్లయ్య, లింగన్న బోయిన పుల్లారావు, బొల్లమ్ శంకర్,కెవిఆర్ చౌదరి, శిరసాని జమలయ్య, యాస వెంకటేశ్వరరావు, పొట్రుసత్యం, పలువురుకార్యకర్తలు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ టౌన్, జూన్ 21 (జనంసాక్షి) :** నేర నివారణలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు.శనివారం కోదాడ పట్టణ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రూ.27.50 లక్షలతో ఏర్పాటు చేసిన 73 సీసీ కెమెరాల పోలీస్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని శాంతి భద్రతలను పరిరక్షించాలన్నారు.సీసీ కెమెరాల ఉపయోగంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. నేరస్థులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు.రాత్రి సమయాల్లో అల్లరి మూకలను, సంఘ విద్రోహ శక్తులను, ప్రమాదాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతా యన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐలు శివశంకర్ నాయక్, రజితా రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, భరత్ రెడ్డి, డాక్టర్ సుబ్బారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, నాగుబండి రంగా, డాక్టర్ అందే సత్యం, మేళ్లచెరువు కోటేశ్వరరావు, కొమరగిరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కింద రూ. 201.00 కోట్లు జమ

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జూన్ 21 (జనం సాక్షి) :** రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు, తద్వారా వారి ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 12,000 పంట పెట్టుబడి సాయం (రెండు విడతల్లో) వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. దీన్ని రెండు విడతల్లో (వానా కాలం 6000,యాసంగి సీజన్లకు రూ. 6,000 చొప్పున) అందజేస్తారని. ఈ మొత్తం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారని చెప్పారు.. ఎన్ని ఎకరాల భూమి ఉంటే (సాగుకు యోగ్యమైనది), అన్ని ఎకరాలకు రైతు భరోసా అందిస్తున్నారు. రైతు భరోసా కింద. ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో 2,53,020 మంది రైతుల ఖాతాల్లో రూ.201.00 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.

# ఆలయ అభివృద్ధికి పాటుపడండి

- మహమ్మద్ షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 21 (జనం సాక్షి) :** ఆలయ అభివృద్ధికి కమిటీ పాటుపడాలని, స్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం ముఖ్య సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు.కామారెడ్డి పట్టణంలోని పంచముఖి హనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు.కామారెడ్డి పట్టణ కేంద్రంలో పంచముఖి హనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు.పంచముఖి హనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వైద్య కిషన్ రావు. డైరెక్టర్లుగా. కొత్త భీమరాజ్. దాసోజు శ్రీనివాస్. రెడ్డి,గజవాడ గంగమని, శంకరయ్య, లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ పంచముఖి హనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం చాలా పురాతన మైనదని, మహిమలు గలదని అన్నారు. నాకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన స్వామివారు ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామీ వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని స్వామి వారి కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోరికలు కోరుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని, ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు.ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పంచముఖి హనుమాన్ కాలనీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాచూర్ బీటీ రోడ్డును పూర్తి చేయండి

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**వెల్దండ, జూన్ 21 (జనంసాక్షి) :** వెల్దండ మండలంలోని రాచూర్ గ్రామానికి ఆరు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు ఉండడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి శనివారం అన్నారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి రాచూరు గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించలేదని, ఏడాదిన్నర క్రితం ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీటీ రోడ్డు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చి కంకర పరిచి బీటి రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. ప్రతినిత్యం మండల కేంద్రానికి రాచూరు గ్రామస్తులు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో తీవ్ర అవస్థలు వర్ణాతీతం అన్నారు. రాచూరు గ్రామస్తుల బిటి రోడ్డు సాకారం చేయాలన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీటీ రోడ్డు పూర్తి చేయకపోతే.. రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేస్తే ప్రధానమంత్రి సడక్ యోజన పథకం ద్వారా బీటీ రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు బెక్కరి సురేష్ రెడ్డి, కొవ్వూరు గంగాధర్ రావు, గణేష్ పలువురు బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిజం విలువలు పెంపొందించేందుకు కృషి చేద్దాం

- టీయూడబ్ల్యూజే - ఐజేయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమిది బాల్ రాజు గౌడ్



**బోడుప్పల్, జూన్ 21 (జనంసాక్షి) :** నేటి మారిన పరిస్థితులకు అనుగుణంగా జర్నలిజం విలువలను పెంపొందించేందుకు గాను జర్నలిస్టులు సమన్వయంతో ముందుకు సాగాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమిది బాల్ రాజు గౌడ్ అన్నారు. శనివారం నాడు మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డీ.వెంకట్రాం రెడ్డి తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజిక మాధ్యమాలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా జర్నలిస్టులుగా మన కర్తవ్యాలను నిస్సందేహంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళేలా మన పాత్ర ఉండాలని అన్నాడు. సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా ముందుకు సాగాలని తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి మాట్లాడుతూ నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జర్నలిస్టులుగా మన వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఈ ఎన్నికలకు సమన్వయ కర్తలు గా వీఎస్ఎన్ రెడ్డి, కల్వూరి ఎల్లయ్యలు వ్యవహరించగా . నూతన కమిటీ అధ్యక్షుడిగా చిర్ర శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వడ్డెమాను సుందర్, కోశాధికారిగా మరాటి మల్లేష్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కోశాధికారి ఎన్.రాములు యాదవ్, మేడిపల్లి మండల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంధత్వ నివారణే ప్రత్యేక లక్ష్యం

- 50 మంది వృద్దులకు కంటి పరీక్షలు
- కాంగ్రెస్ పార్టీ యువనేత పేరి రాజేందర్ రెడ్డి




**తాండూరు, జూన్ 21 (జనంసాక్షి) :** అంధత్వ నివారనే ప్రత్యేక లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ యువనేత పేరి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. యాలాల గ్రామంలోని చావిడి సమీపంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఎల్.ఎన్.ఆర్ సహకారంతో పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ఆధ్వర్యంలో గడిచిన18వ తేదీన యాలాల మండల వివిధ గ్రామాలకు చెందిన 50 మంది కంటి చూపు అందత్వ సమస్యతో ఇబ్బంది పడుతున్నవారికి యువనేత రాజేందర్ రెడ్డి హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రిలో దగ్గరుండి కంటి ఆపరేషన్స్‌ని విజయవంతంగా చేయించి హైదరాబాద్ నుండి తిరిగి వీరిని మండలంలో వారిని వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా, మారుతి హైమద్ తదితరులు రిస్యు చేసుకొని వారిని మండలంలోని వారి వారి గ్రామ స్వస్థలాలకు క్షేమంగా తరలించారు. పేరి రాజేందర్ రెడ్డి మరియు వారి టీం మెంబర్స్ వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా, మండల యుత్ కాంగ్రెస్ యువ నాయకులు రఫీక్ మారుతి, శేఖర్, అశోక్, హైమద్, ఉమేష్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యోగాతో మానసిక దృఢత్వం

- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 21 (జనంసాక్షి) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ నరసింహ పాల్గొని యోగా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగిందని,విరామం ఉన్న పోలీసు సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.పోలీసులు విధి అంటే కఠినమైన విధులు అనే భావన ఉందని, సిబ్బంది ఒత్తిడి లేకుండా పని చేస్తే ఎలాంటి విధులైనా ఆనందంగా చేయవచ్చని అన్నారు. ఒత్తిడిని అధిగమించడం కోసం యోగా చేయాలని సిబ్బందికి సూచించారు. యోగా వల్ల మనస్సు నిశ్చలంగా ఉంటుందని, స్వేచ్ఛా అనుభూతి కలుగుతుందన్నారు. మానసిక, శారీరక ఆరోగ్యం కోసం యోగా చాలా తోడ్పడుతుందని అన్నారు.దృఢమైన సమాజం నిర్మాణంలో పోలీసు భాగం అవుతున్నారు.ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ యోగా చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు.మరి ముఖ్యంగా యువత మేలుకొని డ్రగ్స్ కు దూరంగా ఉంటూ మంచి నిచ్చలమైన స్థితి కోసం, ఏకాగ్రత కోసం, వ్యసనాల నుండి బయటపడటం కోసం యోగా చేయాలని తద్వారా దృఢమైన సమాజం నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.మనసు నిశ్చలంగా ఉంటే పనిపై ధ్యాస, సంకల్పం ఉంటుందని అన్నారు.శాంతియుత సమాజ నిర్మాణంలో పోలీసులు నిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. విశ్రాంతి సమయంలో సిబ్బంది కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రవీందర్ రెడ్డి, ఏఆర్ ఏఎస్పీ జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, సీఐలు రాజశేఖర్, శివ కుమార్, ఆర్ఐ నరసింహ,ఆర్ఎస్ఐలు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, మహేష్,ఎస్ఐలు సాయిరాం, సైదులు, ఏడుకొండలు, మహేశ్వర్, మౌనిక, నీలిమ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 21 (జనంసాక్షి) :** ఆరోగ్యవంతమైనా సమాజం కోసం ప్రజలు తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.శనివారం కలెక్టరెట్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.యోగా కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదిదుకుల ఒత్తిడిలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకి యోగా సాధన ఉపశమనంలా ఉంటుందని అన్నారు.ప్రతి రోజు యోగా సాధన ద్వారా ఒత్తిడి దూరమవుతుందని, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని అన్నారు. ప్రజలందరికి యోగా డే శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు మానసిక ఒత్తిడి వల్ల బిపి, షుగర్, థైరాయిడ్, అస్తమా లాంటి ఆనారోగ్య సమస్యలు ఎదుర్కొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు నిత్యం యోగా, ధ్యానం చేయాలని సూచించారు.ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగా చేయటం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, రోగ నిరోధక శక్తి పెరిగి అనారోగ్య సమస్యలని ఆదిగమించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఎంహెచ్ఓ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ రామకృష్ణ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కుమార్, కరుణాకర్ రెడ్డి,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ఇక ఖాళీ స్థలాలకు రుణాలు!



న్యూఢిల్లీ(జనంసాక్షి):సాధారణంగా అపార్ట్‌మెంట్లు, వ్యక్తిగత గృహాలు, విల్లాలు వంటి నిర్మాణ సంబంధమైన ప్రాపర్టీలకు బ్యాంక్‌లు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీ)లు గృహ రుణాలు ఇస్తుంటాయి.ఓపెన్ ప్లాట్లు, స్థలాల కొనుగోళ్లకు రుణాల మంజూరు విషయంలో ఆచితూచి వ్యవహరిస్తుంటాయి. పలు థర్డ్ పార్టీ ఏజెన్సీలు ఓపెన్ ప్లాట్లకు సైతం రుణాలను మంజూరు చేపిస్తున్నాయి.ఓపెన్ ప్లాట్ల మార్కెట్ బాగుండి, మంచి అనుభవం ఉన్న డెవలపర్లకు ఫండింగ్ చేస్తుంటారు. ప్లాటింగ్ వెంచర్‌లో నిర్మాణ వ్యయం తక్కువగా ఉంటుంది. స్థలం కొన్న తర్వాత రోడ్లు, లైటింగ్, ఎలక్ట్రిసిటీ వంటి ఖర్చులకు మినహా పెద్దగా వ్యయం కాదు. అందుకే స్థలం కొనేందుకు కూడా లోన్లను ఇస్తుంటారు. బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీల నిధుల కొరతతో రియల్టీ ప్రాజెక్ట్‌లకు రుణాలు అంత ఈజీగా దొరకడం లేదు. కొత్త ప్రాజెక్ట్‌లకు లోన్స్ సంగతి దేవుడెరుగు నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్‌లకూ ఫండింగ్ దొరకటం కష్టంగా మారింది. నాలుగు గోడల ఇంటికి కాలం చెల్లింది. కాంక్రీట్ భవనాలకు కొనుగోలుదారులు స్వస్తి పలికేశారు. సాంకేతికతను వినియోగించే టెకీ భవనాలు, ఆధునిక వసతులుండే విలాస గృహాలకు జై కొడుతున్నారు.

**ఖరీదైన 1164 ఫ్లాట్లు.. 7 రోజుల్లో ఫినిష్!**

సౌర విద్యుత్, హోమ్ ఆటోమేషన్, ఎస్‌టీపీ, రెయిన్ హార్వెస్టింగ్ వంటి ఏర్పాట్లు ఉన్న గృహాల కొనుగోళ్లకే మద్దతు పలుకున్నారు. కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు ఇద్దరూ ఈ తరహా ప్రాజెక్ట్‌ల పెట్టుబడులకే మొగ్గుచూపుతున్నారు. అందుకే డెవలపర్లు కూడా ఇలాంటి ప్రాజెక్ట్‌ల నిర్మాణాలనే చేపట్టాలి. దీంతో బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీల నుంచి రుణాలు, ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్ల నుంచి పెట్టుబడులు వస్తాయి.


# యూఎస్ స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు

## ఎన్ఆర్ఐల కోసం ఆర్థ గ్లోబల్ మల్టిప్లైయర్ ఫండ్ ప్రారంభించిన ఆర్థ భారత్




**ఆర్థ భారత్ ఇన్వెస్ట్మెంట్ మేనేజర్స్ ఐఎఫ్ఎస్సీ ఎల్ఎల్పీ, ప్రముఖ ఫండ్ మేనేజర్లు సచిన్ సావ్రికర్ మరియు నచికేతా సావ్రికర్‌ల మద్దతుతో స్థాపించబడిన ప్రధాన ప్రత్యామ్నాయ పెట్టుబడి సంస్థ, ఆర్థ గ్లోబల్ మల్టిప్లైయర్ ఫండ్' ను ప్రారంభించింది. ఈ లాంగ్/షార్ట్ హెడ్జ్ ఫండ్‌ను ఎన్ఆర్ఐలు (నాన్-రెసిడెంట్ ఇండియన్స్), ఓసీఐలు (ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా), పీఐఓలు (పర్సన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్), మరియు విదేశీ పెట్టుబడిదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించారు. అధిక వృద్ధిశీలత కలిగిన యూఎస్ ఈక్విటీ మార్కెట్లలో వ్యూహాత్మక బహిర్గతం పొందేందుకు ఇది సహాయపడుతుంది.**

**ముంబై(జనంసాక్షి):** యూఎస్ స్టాక్ మార్కెట్ ఎంఎస్సీఐ వరల్డ్ ఇండెక్స్‌లో దాదాపు 74% ప్రాతినిధ్యం కలిగి, దీర్ఘకాలిక పెట్టుబడి చక్రాలలో భారతీయ మార్కెట్లను స్థిరంగా అధిగమించింది," అని మిస్టర్. సచిన్ సావ్రికర్, మేనేజింగ్ పార్టనర్, ఆర్థ భారత్ ఇన్వెస్ట్మెంట్ మేనేజర్స్ ఐఎఫ్ఎస్సీ ఎల్ఎల్పీ తెలిపారు. "వైవిధ్య భరితమైన, వృత్తిపరంగా నిర్వహించబడే వ్యూహం ద్వారా ప్రపంచంలోని అతిపెద్ద, అత్యంత డైనమిక్ ఈక్విటీ మార్కెట్ అయిన యునైటెడ్ స్టేట్స్‌లో పెట్టుబడి చేసే అవకాశాన్ని ఈ ఫండ్ గ్లోబల్ భారతీయులకు కల్పిస్తుంది," అని ఆయన పేర్కొన్నారు.ఆర్థ గ్లోబల్ మల్టిప్లైయర్ ఫండ్ అనేది ఎన్ఆర్ఐల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఒక హెడ్జ్ ఫండ్.టెక్నాలజీ, రిటైల్, కన్స్యూమర్ స్టేపుల్స్, విచక్షణ,ఏఐ, ఇన్నోవేషన్, ఆర్థిక సేవలు, ఆరోగ్య సంరక్షణ, బయోటెక్నాలజీ, పునరుత్పాదక, క్లీన్ ఎనర్జీ"వినియోగదారుల వ్యయం యూఎస్ జిడిపిలో సుమారు 70% పాత్రను పోషిస్తుంది, తద్వారా ఇది స్థిరత కలిగిన, లాభదాయకమైన విభాగంగా మారింది. ఈ ఫండ్, బలమైన వినియోగదారుల ధోరణుల నుంచి లాభపడగల అవకాశమున్న కంపెనీలను చురుకుగా లక్ష్యంగా చేసుకుంటుంది," అని సచిన్ సావ్రికర్ తెలిపారు.ఈ ఫండ్ మేనేజర్ నచికేతా సావ్రికర్, యూఎస్ ఆధారిత సంస్థలు, భారతీయ ఫండ్ హౌసుల్లో కీలక నాయకత్వ పాత్రలను నిర్వహించిన అనుభవంతో పాటు, 24 సంవత్సరాల గ్లోబల్ ఫైనాన్స్ అనుభవాన్ని ఈ ఫండ్‌కు తీసుకువస్తున్నారు. అతను ఐఐఎం అహ్మదాబాద్ నుంచి ఎంబీఏ, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఇంజినీరింగ్ సీఎఫ్ఏ చార్టర్ హోల్డర్. అతను యూ ఎస్ మార్కెట్లలో లోతైన నైపుణ్యం కలిగి ఉన్నాడు. "ఈక్విటీ స్టాక్స్, ఇండెక్స్ ఫ్యూచర్స్,విఐఎక్స్ ఫ్యూచర్స్ వంటి సాధనాల్లో అవకాశాలను వినియోగించడం ద్వారా, మార్కెట్ దిశపై ఆధారపడకుండా సంపూర్ణ రాబడిని అందించడం ఆర్థ గ్లోబల్ మల్టిప్లైయర్ ఫండ్ ముఖ్య లక్ష్యం," అని నచికేతా సావ్రికర్ తెలిపారు. "మేము డెరివేటివ్స్‌ను లాభాలను మెరుగుపరచడానికే కాకుండా, ప్రతికూల ప్రమాదాలను సమర్థంగా పరిమితం చేయడానికి కూడా వినియోగిస్తాము" అని ఆయన చెప్పారు. 50% నుండి 1 50% వరకు లెవరేజ్ పరిధితో, ఫండ్ అధునాతన పెట్టుబడిదారుల కోసం నిర్మించబడింది, రిటైల్ పాల్గొనేవారు కాదు. ఆర్థ భారత్ బలమైన పనితీరు, మూలధన రక్షణను నిర్ధారించడానికి దాని వ్యూహాన్ని తిరిగి పరీక్షించింది. యూఎస్ స్టాక్ మార్కెట్ వృద్ధిలో ప్రాప్యత కోరుకునే విదేశాలలో ఉన్న భారతీయుల కోసం, ఆర్థ గ్లోబల్ మల్టిప్లైయర్ ఫండ్ ను ఒక స్మార్ట్, వైవిధ్యభరితమైన పెట్టుబడి పరిష్కారంగా రూపొందించారు. ఇది సంస్థాగత స్థాయి రిస్క్ మేనేజ్మెంట్ విధానాలు, సెక్టోరల్ అంతర్దృష్టులతో మద్దతు పొందినది. ఈ పథకం, 10% కనిష్ఠ అంతర్గత రాబడి రేటు కంటే అధిక రాబడులపై, 2% నిర్వహణ రుసుము, పెట్టుబడి నిర్వహణ సంస్థకు 20% లాభ వాటాకు లోబడి ఉంటుంది.




## మళ్లీ బంగారం ధరలకు రెక్కలు

**స్థిర ఆదాయం సమకూర్చే కమొడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతు న్నారు.ఇటీవల తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్న బంగారం ధరల్లో మార్పులొస్తున్నాయి.**




## 61 లక్షల యూజర్లను కాపాడిన ఎయిర్‌టెల్

దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత మోసాలను గుర్తించే వ్యవస్థను ప్రారంభించిన 37 రోజుల్లోనే ఝార్ఖండ్, బిహార్ రాష్ట్రాల్లోని 6.1 మిలియన్ల మంది వినియోగదారులను ఆన్‌లైన్ మోసగాళ్ల బారిన పడకుండా కాపాడినట్లు ఎయిర్‌టెల్ తెలిపింది.పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నుంచి వినియోగదారులను రక్షించే చర్యల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు చెప్పింది. వినియోగదారులకు సైబర్ దాడుల నుంచి రక్షించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫ్రాడ్ డిటెక్షన్ సిస్టమ్‌ను ఎయిర్‌టెల్ దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావాలని యోచించింది. అందులో భాగంగా ఎయిర్‌టెల్ ఈ విధానాన్ని ప్రారంభించిన 37 రోజుల్లోనే రెండు రాష్ట్రాల్లో 6.1 మిలియన్లకు పైగా వినియోగదారులను విజయవంతంగా రక్షించిందని ఒక ప్రకటనలో తెలిపింది. అధునాతన వ్యవస్థ ఎస్ఎంఎస్‌లు, సోషల్ మీడియా ఖాతాలు, ఈ-మెయిల్స్, ఇతర బ్రౌజర్లలోని లింక్‌లను స్కాన్ చేసి ఫిల్టర్ చేస్తుందని తెలిపింది.ఇది ప్రతిరోజూ ఒక బిలియన్ యూఆర్ఎల్స్‌ను (యూనిఫాం రిసోర్స్ లొకేటర్లు) పరిశీలించడానికి రియల్ టైమ్ థ్రెట్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తున్నట్లు చెప్పింది.

### బజాజ్ ఫ్రీడమ్ 125 సీఎన్‌జీ మోటార్ సైకిల్‌పై

## రూ.5వేలు డిస్కౌంట్

ప్రపంచంలోనే తొలి సీఎన్‌జీ బైక్ ఫ్రీడమ్ 125పై బజాజ్ ఆటో డిస్కౌంట్ ప్రకటించింది. ఈ బైక్‌ను విడుదల చేసి ఏడాది పూర్తికావొస్తున్న వేళ ఎంట్రీ లెవల్ డ్రమ్ వేరియంట్‌పై రూ.5 వేలు డిస్కౌంట్ ప్రకటించింది. దీంతో ఈ బైక్ రూ.85,976కే (ఎక్స్‌షోరూమ్, దిల్లీ) లభించనుంది. మిగిలిన వేరియంట్ల ధరలను మాత్రం యథావిధిగా కొనసాగించింది. ఫ్రీడమ్ 125 సీఎన్‌జీ మొత్తం మూడు వేరియంట్లలో లభిస్తుంది. డ్రమ్, డ్రమ్ ఎల్ఈడీ , డిస్క్ ఎల్ఈడీ మోడళ్లను ప్రస్తుతం మార్కెట్‌లో బజాజ్ విక్రయిస్తోంది. బేస్ వేరియంట్ గ్రే, బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. మిగిలిన రెండు వేరియంట్లు ఐదు రంగుల్లో లభ్యమవుతాయి. ఫ్రీడమ్ 125పై గతేడాది కూడా బజాజ్ ఆటో ఆఫర్లు ప్రకటించింది. బేస్ వేరియంట్‌పై రూ.5వేలు, టాప్ వేరియంట్‌పై రూ.10 వేలు చొప్పున తాత్కాలిక డిస్కౌంట్ ఇచ్చింది.

**ఫ్రీడమ్ ఫీచర్లు ఇవే..**

ఇక ఫీచర్ల విషయానికొస్తే.. 125 సీసీ ఇంజిన్ కలిగిన ఫ్రీడమ్ 125లో 2 కేజీల సీఎన్‌జీ ట్యాంక్, 2 లీటర్ల పెట్రోల్ ట్యాంక్ ఉంటుంది. సీఎన్‌జీ 2 కేజీలకు 200 కిలోమీటర్లు, పెట్రోల్ రెండు లీటర్లకు 130 కిలోమీటర్లు కలిపి 330 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని వెల్లడించింది.

## న్యాయవివాదానికి దారితీసిన భూమి అమ్మకం

బెంగళూరులో దాదాపు రెండు దశాబ్దాల క్రితం జరిగిన భూమి అమ్మకం ఇప్పుడు న్యాయ వివాదానికి దారితీసింది. 2006లో భూమిని విక్రయించిన ఓ వ్యక్తి కుమార్తె తన అనుమతి లేకుండా ఆస్తిని అమ్మారని పేర్కొంటూ ప్రస్తుత యజమానులకు లీగల్ నోటీసులు పంపింది. బృహత్ బెంగళూరు మహానగర పాలకే(బీబీఎంపీ) పరిధిలో ఉన్న ఈ ఆస్తిని మహిళ తండ్రి 19 ఏళ్ల కిందట విక్రయించాడని, ఇప్పుడు కొనుగోలుదారు తనకు నష్టపరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు.రెడ్డిట్‌లో భూమి కొన్న వ్యక్తి తరపువారు తమ అనుభవాన్ని పంచుకున్నారు. '19 ఏళ్ల కిందట కొంత భూమిని బెంగళూరులో ఓ




వ్యక్తి నుంచి కొనుగోలు చేశాం. ఆ సమయంలో తన కూతురు పెళ్లి కోసం తాను ఈ ఆస్తిని అమ్ముతున్నట్లు చెప్పాడు. పవర్ ఆఫ్ అటార్నీ (పీఓఏ) ప్రమేయం లేదు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ఆస్తి పన్నులు చెల్లిస్తున్నాం. కొనుగోలు చేసిన వ్యక్తి పేరుమీద సర్టిఫికేట్ కూడా ఉంది. 19 ఏళ్ల తర్వాత ఇప్పుడు తనను సంప్రదించలేదని ఆస్తి అమ్మిన వ్యక్తి కూతురు ఆరోపిస్తుంది. అమ్మకానికి ముందు తనను అడగలేదని, తనకు సమాచారం తెలియజేయలేదని పేర్కొంటుంది. ఆ సమయంలో తానేం మైనర్ కాదు. పైగా ఆ భూమి అమ్ముతుంది ఆమె పెళ్లి కోసమే. అయినప్పటికీ ప్రస్తుతం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. ఇది కుటుంబ వ్యవహారమని, సామరస్యంగా పరిష్కరిస్తామని అమ్మిన వ్యక్తి కుమారుడు తొలుత చెప్పారు. అయితే కొన్ని నెలల తర్వాత మాట మార్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెబుతున్నాడు. కోర్టు వెలుపల సెటిల్మెంట్ కోసం ఒత్తిడి తెస్తున్నాడు. న్యాయమూర్తి ఆమెకు అనుకూలంగా తీర్పు ఇస్తే ఏమిటి పరిస్థితి?' అని పోస్ట్‌లో పేర్కొన్నారు.ఏదైనా ప్రాపర్టీ కొనుగోలు, అమ్మే సమయంలో అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి లావాదేవీలు జరపాలని నిపుణులు చెబుతున్నారు. ఏదైనా పొరపాటు జరిగితే తర్వాత ఇబ్బంది పడాల్సి వస్తుందని సూచిస్తున్నారు.

## తెరుచుకున్న ఇరాన్ గగనతలం..

### ఢిల్లీకి మరో 290 మంది విద్యార్థులు

న్యూఢిల్లీ: ఇరాన్‌లో యుద్ధమేఘాలు కమ్ముకున్న దరిమిలా అప్రమత్తమైన భారత్ అక్కడ చిక్కుకుపోయిన భారత విద్యార్థులను 'ఆపరేషన్ సింధు' పేరుతో స్వదేశానికి తరలిస్తోంది. తాజాగా ఇరాన్ తన గగనతల ఆంక్షలను ఎత్తివేసిన తర్వాత, 290 మంది భారతీయ విద్యార్థులను ప్రభుత్వం ఢిల్లీకి తీసుకువచ్చింది. వీరంతా జమ్ముకశ్మీర్‌కు చెందినవారు.ఇరాన్ తాజాగా వెయ్యిమంది భారతీయులను తరలించడానికి తన గగనతలాన్ని తెరిచింది. దీంతో భారత్ మూడు విమానాల ద్వారా భారతీయులను స్వదేశానికి తరలిస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడుల తరువాత భారతీయులను రక్షణకోసం టెహ్రాన్(ఇరాన్) నుండి మషద్‌కు తరలించారు. భారతీయుల తరలింపు విమానాలను ఇరానియన్ ఎయిర్‌లైన్ మహాన్ నడుపుతుండగా, న్యూఢిల్లీ వాటిని ఏర్పాటు చేసింది.

# పాక్, అమెరికా దోస్తానా

### ఏకంగా నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరు ప్రతిపాదించిన దయాది దేశం



ఇస్లామాబాద్: అగ్రరాజ్యం అమెరికా, దాయాది దేశం పాకిస్తాన్ మధ్య ఉన్న అనుబంధం మరోసారి బహిర్గతమైంది. ట్రంప్ విషయంలో పాకిస్తాన్ సంచలన నిర్ణయం తీసుకుంది.ఏకంగా నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరు పాక్ ప్రతిపాదించింది. దీంతో, ఈ విషయంలో హాట్ టాపిక్‌గా మారింది.వివరాల ప్రకారం.. 2026 నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరును పాకిస్తాన్ ప్రతిపాదించింది. ఈ సందర్భంగా పాకిస్తాన్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ట్రంప్ కుదిర్చారని తెలిపింది. ఆయన వల్లే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ప్రశంసలు కురిపించింది. భారత్ మాత్రం పాకిస్తాన్‌పై దాడికి పాల్పడి ప్రాణ నష్టానికి కారణమైందని ఆరోపించింది. ట్రంప్ దౌత్యం వల్లే యుద్ధం ముగిసిందని చెప్పుకొచ్చింది.రెండు దేశాల మధ్య జోక్యం నిజమైన శాంతి స్థాపకుడిగా అధ్యక్షుడు ట్రంప్ పాత్రను స్పష్టం చేసింది. చర్చల ద్వారానే వివాదాలను పరిష్కరించాలనే ఆయన నిబద్ధతకు ఇది నిదర్శనం అని కీర్తించింది. కశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం వహించడానికి ట్రంప్ పదే పదే చేసిన ప్రతిపాదనలకు ఇస్లామాబాద్ కూడా ప్రశంసించింది. ఆయన ప్రమేయంతో దక్షిణాసియాలో శాశ్వత శాంతి నెలకొంటుందని పేర్కొంది. చివరగా.. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాల ప్రకారం కశ్మీర్ వివాదం పరిష్కారం కాకుండా.. ఈ ప్రాంతంలో ఎప్పటికీ శాంతి నెలకొనదు అం టూ సంచలన వ్యాఖ్యలు చేసింది.అయితే, ట్రంప్ పేరును ప్రతి పాదించిన సందర్భంగా భారత్ విషయాలు, కశ్మీర్ అంశంపై ప్రస్తావించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ట్రంప్.. కశ్మీర్ అంశమై పలుమార్లు వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్ మధ్య కశ్మీర్ వివాదంపై తాను మధ్యవర్తిత్వం కూడా తీసుకుంటాని చెప్పుకొచ్చారు. ఆయన వ్యాఖ్యలు, తాజా గా పాక్ సైతం ఇదే ప్రస్తావన తేవడంతో కొత్త ప్లాన్ ఉన్నట్టు అర్థమవుతోంది. ఇక, ఆపరేషన్ సిందూర్ సమ యంలో కశ్మీర్, పీఓకే విషయంలో భారత్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

**ట్రంప్‌కు నోబెల్ అంటే ఎంత ఇష్టమంటే..**

అధ్యక్షుడు ట్రంప్‌కు నోబెల్ అవార్డుపై ఎప్పటినుంచో ఆసక్తిగా ఉన్నారు. పలుమార్లు తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన నాటి నుంచి దీనికోసం తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఫిబ్రవరిలో ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహుతో సమావేశం సందర్భంగా వాళ్లు నాకు ఎప్పటికీ నోబెల్ ప్రైజ్ ఇవ్వరు. అది ఏమాత్రం బాగోలేదు. నేను అర్హుడను అని అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనికి తోడు మాజీ అధ్యక్షుడు ఒబామాకు దీనిని ఇవ్వడాన్ని ఆయన తప్పుపడుతూ వచ్చారు. ఈ క్రమంలో ప్రపంచంలోని పలు వివాదాల సమయంలో తానే సంధి కుదిర్చానని చెప్పుకోవడం ఆయనకు అలవాటుగా మారింది. దీనిని పాక్ బాగానే గమనించింది. ఇటీవల ఫీల్డ్ మార్షల్ అసిం మునీర్ మాట్లాడుతూ భారత్-పాక్ మధ్య అణుయుద్ధాన్ని ఆపిన ట్రంప్ నోబెల్ ప్రైజ్‌కు పూర్తిగా అర్హుడంటూ ఓ సర్టిఫికెట్ జారీ చేశారు. ఆ తర్వాత ఆయనకు శ్వేతసౌధం నుంచి భోజనానికి ఆహ్వానం అందింది.దించడంలో యోగా ఎంతగానో దోహదపడుతుందన్నారు.టోక్యోలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో రెండు వేలకు పైగా యోగా ఔత్సాహికులు పాల్గొనగా, రెవరెండ్ మైయోకెన్ హయామా, రెవరెండ్ టోమోహిరో కిమురా, సీనియర్ ప్రభుత్వ అధికారులు, రాయబారులు, దౌత్యవేత్తలు పాల్గొన్నారు. ఈ యోగా దినోత్సవ కార్యక్రమ వివరాలను భారత రాయబార కార్యాలయం 'ఎక్స్'లో తెలిపింది.




# పెట్రోకు ధరలకు 'హర్మూజ్' దెబ్బతప్పదా?

### అదే జరిగితే పెట్రోల్, డీజిల్ రేట్లకు రెక్కలే!

న్యూఢిల్లీ:ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో ముడిచమురు రేట్లు భగ్గుమన్నాయి. యుద్ధం మొదలైన గత శుక్రవారం నాడు (జూన్ 13న) ఒకే రోజున ఏకంగా 11 శాతం ఎగిసింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ రేటు ఎకాయెకిన 70.50 డాలర్ల నుంచి 78.50 డాలర్లకు పెరిగి, ఆరు నెలల గరిష్టానికి చేరింది. వారం రోజులుగా ఆ గరిష్ట స్థాయిలోనే తిరుగుతోంది.యుద్ధం ఇదే విధంగా కొనసాగి, చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని ఇరాన్ గానీ మూసివేస్తే ముడి చమురు రేట్లు 120-130 డాలర్ల వరకు కూడా ఎగిసే అవకాశం ఉందని అంచనాలు నెలకొన్నాయి. ఒకవేళ అదే జరిగితే, దేశీయంగా పెట్రోల్, డీజిల్ రేట్లకూ రెక్కలు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. భారతదేశం ఇరాన్ నుండి నేరుగా చమురు దిగుమతి చేసుకోకపోయినా, మధ్యప్రాచ్య స్థిరత్వం ప్రభావం భారతీయ మార్కెట్‌పై పడుతుంది.పర్షియన్ గల్ఫ్ ను గల్ఫ్ ఆఫ్ ఒమన్, అరేబియా సముద్రంతో కలుపుతూ హర్మూజ్ జలసంధి ప్రపంచంలోని అత్యంత కీలకమైన చమురు రవాణా కేంద్రాలలో ఒకటిగా ఉంది. ఇది ఇరాన్, ఒమన్ మధ్య ఇరుకైన జలమార్గం. పర్షియన్ గల్ఫ్ నుండి ముడి చమురు ఎగుమతుల్లో 85% కంటే ఎక్కువ దీని ద్వారా వెళుతుంది. 2024లో ఈ జలసంధి రోజుకు సగటున 20 మిలియన్ బ్యారెల్స్ ప్రవాహాన్ని చూసింది. ఇది ప్రపంచ పెట్రోలియం వినియోగంలో ఐదవ వంతు.ఇరాన్ ఈ జలసంధిని అడ్డుకోవడం గానీ, ఏదైనా అంతరాయం జరిగితే చమురు కొరత తీవ్రమై ధరల పెరుగుదలకు దారితీస్తుంది. భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు ఈ మార్గం గుండా వెళ్ళే చమురును అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్నందున, సరఫరాలో అంతరాయాల వల్ల ఈ దేశాలు ఏదైనా ఎక్కువగా ప్రభావితమవుతాయి.

### దేశీయ కళలకు జీవం పోసేలా

# ఎన్ఎంఏసీసీ భారీ ఈవెంట్



భారతీయ కళలు ఉట్టిపడేలా నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ఇండియా వీకెండ్‌ను న్యూయార్క్ నగరంలోని లింకన్ సెంటర్‌లో ఏర్పాటు చేయనున్నట్లు నీతా అంబానీ తెలిపారు.ఈ వేడుక 2025 సెప్టెంబర్ 12 నుంచి 14 వరకు జరగనుందని చెప్పారు. ఈమేరకు 'ఎన్ఎంఏసీసీ.ఇండియా వీకెండ్' ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో వివరాలు వెల్లడించారు. భారతీయ కళల వారసత్వం, సంప్రదాయ నృత్యాలు, సంగీతం, ఫ్యాషన్, వంటకాలు.. వంటి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు ఇం దులో ఉండనున్నాయని తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లోని వివరాల ప్రకారం.. 'ది గ్రేట్ ఇండియన్ మ్యూజికల్: సివిలైజేషన్ టు నేషన్' ఈవెంట్‌లో భాగంగా సాంప్రదాయ నృత్యాలు ఉంటాయని నీతా అంబానీ తెలిపారు. దాంతోపాటు ఈ హైప్రొఫైల్ ఈవెంట్ సెలబ్రిటీల ఫ్యాషన్ షో, దేశ హస్తకళలు, సమకాలీన డిజైన్లకు వేదికగా నిలుస్తుందని చెప్పారు. క్రీస్తుపూర్వం 5000 నుంచి 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకు దేశీయ పరిణామాలను తెలియజేసేలా నాటకాలుంటాయని చెప్పారు. ప్రదర్శనలు, దృశ్యాలు, కథల ద్వారా ఈ ఈవెంట్ చరిత్రకు జీవం పోస్తుందని నీతా అంబానీ చెప్పారు.



## ఉత్సాహంగా జపాన్ ప్రధాని భార్య యోషికో యోగాసనాలు


టోక్యో: అంతర్జాతీయ యోగా దినోత్సవం. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా పలు యోగా సంబంధిత కార్యక్రమాలు జరుగుతున్నాయి. జపాన్‌లోని టోక్యోలోగల భారత రాయబార కార్యాలయంలో11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐడీవై) ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెండువేల మందికిపైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా భార్య యోషికో ఇషిబా యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోషికో ఇషిబా అందరితో పాటు యోగా ఆసనాలు వేయడంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. జపాన్ విదేశాంగ మంత్రి తకేషి ఇవాయా భార్య సతోకో ఇవాయా కూడా యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఐడీవై ఈవెంట్ భారత్- జపాన్ దేశాల సాంస్కృతిక, దౌత్య సంబంధాలకు ప్రతీకగా నిలిచింది. జపాన్‌లో భారత రాయబారి సీబీ జార్జ్ మాట్లాడుతూ మనకు శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడంలో యోగా ఎంతగానో దోహదపడుతుందన్నారు.టోక్యోలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో రెండు వేలకు పైగా యోగా ఔత్సాహికులు పాల్గొనగా, రెవరెండ్ మైయోకెన్ హయామా, రెవరెండ్ టోమోహిరో కిమురా, సీనియర్ ప్రభుత్వ అధికారులు, రాయబారులు, దౌత్యవేత్తలు పాల్గొన్నారు. ఈ యోగా దినోత్సవ కార్యక్రమ వివరాలను భారత రాయబార కార్యాలయం 'ఎక్స్'లో తెలిపింది.

## ఇరాన్‌లో భూకంపం..అణు పరీక్షలే కారణమా?

టెహ్రాన్(జనంసాక్షి):ఇజ్రాయెల్ దాడులతో తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న ఇరాన్‌లో భూకంపం సంభవించింది. సెమ్నాన్ ప్రాంతంలో 5.2 తీవ్రతతో ఇది చోటుచేసుకోగా..10కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. అయితే, టెల్ అవీవ్‌తో ఉద్రిక్తతల వేళ టెహ్రాన్ రహస్యంగా అణు పరీక్షలు నిర్వహించి ఉండవచ్చని, భూకంపానికి ఇది కారణం కావచ్చనే అనుమానాలు మొదలయ్యాయి. అంతరిక్ష, క్షిపణి కాంప్లెక్స్ ఉన్న నగరానికి సమీపంలోనే భూకంపం సంభవించడం ఈ ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది.ఇరాన్‌లోని సెమ్నాన్ ప్రావిన్సులోనే అంతరిక్ష కేంద్రం, మిస్సైల్ కాంప్లెక్స్‌లు ఉన్నాయి. అక్కడి రక్షణశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. వీటికి సమీపంలోనే తాజాగా భూకంపం చోటుచేసుకుంది. బలమైన ప్రకంపనలు ఉత్తర ఇరాన్‌లో అనేక ప్రాంతాలను తాకినట్లు సమాచారం. అయితే, దీని కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని, నష్ట తీవ్రత తక్కువగానే ఉందని ఇరాన్ న్యూస్ ఏజెన్సీ ఏఆర్ఎన్ఏ వెల్లడించింది.ప్రపంచంలో భూకంప ముప్పు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇరాన్ కూడా ఒకటి.

## నాన్న మాటే నాకు ఆర్థిక వేదమైంది

### ప్రముఖ నటుడు, పారిశ్రామికవేత్త వివేక్ ఒబెరాయ్



ప్రముఖ నటుడు, పారిశ్రామికవేత్త వివేక్ ఒబెరాయ్ సంపద ఫోర్బ్స్ ఇండియా ప్రకారం దాదాపు రూ.1,200 కోట్లుగా ఉంది. 'సాథియా', 'మస్తీ', 'రక్తచరిత్ర' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న వివేక్ ఒబెరాయ్ ఇప్పుడు సినిమాల్లో తక్కువగానే కనిపిస్తున్నారు. ?ప్రస్తుతం దుబాయ్ వెళ్లి ఫుల్ టైమ్ ఆంత్రప్రెన్యూర్‌గా మారారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యాపార సామ్రాజ్య పునాదికి దారితీసిన అంశాల గురించి, తండ్రి సురేష్ ఒబెరాయ్ చిన్నతనం నుంచే తనకు ఫైనాన్షియల్ ఫ్రీడమ్ గురించి ఎలా నేర్పించారో చెప్పారు.దదుబాయ్ ప్రాపర్టీ ఇన్‌సైడర్ పాడ్‌కాస్ట్‌లో వివేక్ ఒబెరాయ్ మాట్లాడుతూ.. 'వ్యాపార మెలకువలు నేర్చుకునే తొలినాళ్లలో నాలో ఆర్థిక అవగాహన పెంపొందించిన ఘనత నా తండ్రికే దక్కుతుంది. అతను ఒక ప్రొడక్ట్ తీసుకొచ్చి నేను దాన్ని ఎలా విక్రయించబోతున్నాననే దానిపై వ్యాపార ప్రణాళికను రూపొందించమని అడిగేవారు. దాంతో నేను 10 ఏళ్ల వయసు నుంచే వ్యాపారంలోని సూక్ష్మాంశాలను అర్థం చేసుకోవడం ప్రారంభించాను. సంపన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ నా తండ్రి ఒక విషయం స్పష్టంగా చెప్పారు. తాను ధనవంతుడినని.. మేము కాదనే చెబుతుండేవారు. మేము ఎలా ఉండాలో నిర్ణయించుకోమన్నారు' అని చెప్పారు.'ఈ కఠినమైన ప్రేమతో కూడిన విధానం టీనేజ్ నుంచే నన్ను తోటివారి కంటే భిన్నంగా ఆలోచించేలా చేసింది. చాలా మంది టీనేజర్లు స్కూళ్లలోని పాఠాలు నేర్చుకుంటుంటే.. నేను మాత్రం మార్కెట్, వ్యాపారం, స్టాక్స్.. వంటి ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. దాంతో నా మొదటి కంపెనీ కోసం 3 మిలియన్ డాలర్లు కూడబెట్టగలిగాను. అప్పుడు నా వయసు 19 ఏళ్లు. తర్వాతి కాలంలో నా పెట్టుబడిదారుల కోసం చాలా డబ్బు సంపాదించాను. నా 23 ఏళ్ల వయసులో ఆ కంపెనీని విక్రయించాను. తర్వాత ఇతర కంపెనీలను కొనుగోలు చేశాను. ప్రస్తుతం తొమ్మిది సంస్థలను భారత స్టాక్ మార్కెట్లోకి తీసుకెళ్లగలిగాను. మరో నాలుగు కంపెనీలను స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయాలని యోచిస్తున్నాను' అని తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
22 జూన్ 2025
తెలంగాణ

# అల్ఫోర్స్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, జూన్ 21 (జనంసాక్షి) :**
యోగా అందరికి అవసరమని యోగా ద్వారా సుఖవంతమైన జీవితాన్ని గడపవచ్చని తద్వారా రోజు వారి కార్యకళాపాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా చేసుకోగలగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వేడుకగా నిర్వహించినటువంటి యోగా దినోత్సవ్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యోగా అనేది పురాతన శాస్త్రమని ఈ శాస్త్రం ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరికి లాభాలు చేకూరుతాయని కాని దీనిని ప్రతి ఒక్కరు సరియైన పద్ధతిలో యోగా శాస్త్రంలో తెలుపబడినటువంటి నియమావళిని పాటించినట్లైతే ఎటువంటి వైద్య సలహాలు అవసరముండదని అభిప్రాయడుతూ మన భారతదేశంలో ఆవిర్భవించినటువంటి ఈ యోగా శాస్త్రానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదని, దీనిని మన దేశంలోనే కాకుండ ఇతర దేశాలలో సైతం ఒక గొప్ప ప్రక్రియగా పరిగనిస్తున్నారని తెలిపారు.

యోగా అనేది రోజువారి కార్యక్రమంలా రూపొందిచుకోవాలని, క్రమం తప్పకుండా సాదన చేసేవారికి ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. 5000 సం॥ల క్రితం నాటి యోగా శాస్త్రం ఋగ్వేదలో స్పష్టంగా రూపొందించబడినదని వాటిలోని సూత్రాలను పాటించినట్లైతే ఎటువంటి కార్యక్రమానైన చాలా సులభంగా చేయగలుగుతామని చెప్పారు. భారతదేశంలో అమలు చేస్తున్న



ఈ యోగా సాదన ప్రపంచంలోని అన్ని దేశాల వారు అమలు చేస్తున్నారని ఆరోగ్యంగా ఉండగలుగుతున్నారని పలు నివేదికల ద్వారా స్పష్టంగా తెలుస్తున్నదని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఈ వేడుకలను చాలా గొప్పగా ఆదర్శనీయంగా నిర్వహించడం ఒక ఆనవాయితి అని ఆ ఆనవాయితిని ఈ సం. సైతం రెట్టింపు ఉత్సాహంతో నిర్వహించడం చాలా హర్షదాయకమని తెలిపారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు ఆసనాలు, ప్రాణయామం ఆసనాలు చాలా ఆకర్షనీయంగా నిలిచాయి. ముఖ్యంగా చిన్నారులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు నాటికలు నూతన ఉత్సాహాన్ని నింపాయి. చివరగా ప్రతి ఒక్కరు యోగను మర్చిపోవద్దని యోగా మూలాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తు అందరికంటే అగ్రగామిగా ఉండి సమాజ హితానికి తోడ్పాటును అందించాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




**కరీంనగర్ బ్యూరో, జూన్ 21 (జనంసాక్షి) :** స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు ముఖ్య అతిథి గా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలలో భాగంగా పాఠశాల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి యోగాసనాలు వేసారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన యోగాసనాలు, యోగా ప్రాముఖ్యత ని తెలిపే నృత్యాలు అందరినీ ఆశ్చర్య పరిచాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ... ప్రపంచానికి యోగా ని పరిచయం చేసింది మన దేశమే అని, నిత్యం యోగా సాధన వల్ల ప్రతీ ఒక్కరూ జీవితంలో ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటారని, యోగా సాధన వల్ల విద్యార్థులు వారి చదువులలో మంచిగా రాణిస్తారని తెలిపారు. అలాగే ఈ వయసులో తను ఆరోగ్యంగా ఉండడానికి కారణం నిత్య యోగా సాధననే అని, తనువు ను మనసును ఏకం చేసేదే యోగా అని, ప్రతీ ఒక్కరు రోజూ యోగా సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత, టి.యస్.వి.రమణ, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, కవితాప్రసాద్, సమన్వయకర్తలు, యోగా శిక్షకుడు రాజశేఖర్, ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పొలంలో వెళ్లనివ్వకుండా బిఆర్ఎస్ నాయకుడి దౌర్జన్యం

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**

**ఆర్మూర్, జూన్ 21 (జనంసాక్షి):**
తన సొంత పొలంలోనికి కౌలుకి ఇచ్చిన వ్యక్తిని పొలంలోకి అడుగు పెట్టకుండా బిఆర్ఎస్ నాయకుడు బియాంక్ గణేష్ దౌర్జన్యానికి పాల్పడుతూ, దూషిస్తున్నాడని బీయాంక్ రేఖ ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో శనివారం ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. భార్యభర్తలైన లక్ష్మీనారాయణ, బీయాంక్ రేఖలకు ఆలూరు మండలం దేగం గ్రామంలో పది ఎకరాల 39 గుంటల స్థలం ఉంది. మరిది గణేష్ గత పది సంవత్సరాలుగా తమ భూమిని కౌలుకు తీసుకొని కౌలు డబ్బులు చెల్లించలేదు. కౌలు డబ్బులు చెల్లించకపోవడంతో ఈసారి కౌలును గణేష్ కు ఇవ్వలేదు. ఈసారి కౌలుకు వేరొక రైతైన రంగోని శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తికి ఇచ్చారు. ఇందుకు ప్రతికారంగా పొలం ప్రాంతా నికి కౌలు రైతు వెళ్తే ఇష్ట రీతిన బూతు మాటలు తిడుతూ, చంపేస్తానని బెదిరిస్తు న్నాడు. అనవ సరంగా, అకారణంగా చంపేస్తానని బెదిరిస్తున్న గణేష్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకో వాలని బాధి తురాలు పోలీసులకు ఫిర్యాదులో తెలిపింది.

## అర్హులైన ప్రజలకు పరిహారం అందిస్తాం

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని, (జనంసాక్షి) :**
సింగరేణి గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూములు కోల్పోతున్న అర్హులైన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లింపు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిళ్ల గ్రామ పంచాయతీ భవనం వద్ద నిర్వహించిన సింగరేణి మైనింగ్ లీజు భూముల ఎక్స్ గ్రేషియా చెల్లింపు పై నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. రామగిరి మండలం సుందిళ్ళ గ్రామంలో సింగరేణి ఆర్జి 1 మైనింగ్ లీజు క్రింద 269 ఎకరాలలో సర్వే చేయడం జరిగిందని, ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ భూములు సింగరేణి లీజు భూముల ఉన్నాయని, ఒక్కో సర్వే నెంబర్ లో ఉన్న భూమి పై 4, 5 రైతులు యాజమాన్య హక్కు క్లెయిమ్ చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి పట్టాలు అధికారికంగా లేనప్పటికీ కబ్జాలో ఉన్న ప్రజలు నష్టపోతారని ఉద్దేశంతో మానవతా దృక్పథంతో ఎకరానికి 6 లక్షల 50 వేల రూపాయల పరిహారం అందించేందుకు సింగరేణి సంస్థను ఒప్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పరిహారం అర్హులైన వారికి మాత్రమే చేరే విధంగా జాబితా రూపొందించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గ్రామ సభలో ప్రజల సమక్షంలో అర్హులైన వారికి మాత్రమే సింగరేణి మైనింగ్ లీజ్ పరిహారం చెల్లించడం జరుగుతుందని, జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాల సమస్యలు ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఎవరి కబ్జాలో భూమి ఉందో పరిశీలించి ప్రజల నుంచి వివరాలు సేకరించి ఎక్స్ గ్రేషియా చెల్లింపు జరుగుతుందని అన్నారు. రెవెన్యూ, సింగరేణి అధికారులు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో వచ్చిన సమాచారం ప్రకారం భూ హక్కులను గ్రామ సభలో చదివి వినిపించామని, దీని పై ఉన్న అభ్యంతరాలను తెలియజేయాలని అన్నారు. ప్రతి సర్వే నెంబర్ పరిధిలో ఎంత భూమి ఉంది, ఎవరి ఆధీనంలో ఉందో పరిశీలించి పరిహారం అందిస్తామని, వివాదరహిత భూములకు వారం రోజులలో పరిహారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జి. యం.ఆర్. జి.1 లలిత్ కుమార్, తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే పరిపూర్ణ ఆరోగ్యం

**కాటారం డీఎస్పీ సూర్యనారాయణ**
**ఆదర్శలో అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**కాటారం జూన్ 21 (జనం సాక్షి ) :**
మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన కార్యక్రమానికి కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యోగ సాధకులతో కలిసి యోగా ఆసనాలు, మెడిటేషన్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యోగా శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ప్రశాంతతను అందిస్తుందన్నారు. ప్రతిరోజూ యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ధైర్యాన్ని పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరు యోగాను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో ముందుకెళ్లాలని అన్నారు. క్రమ శిక్షణతో మేలుగుతు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ యోగా ఆసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, నాయకులు, యోగ సాధకులు కుమార్, వనిత, రవీందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

- జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్




**ములుగు ప్రతినిధి, జూన్ 21(జనంసాక్షి) :**
సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ అన్నారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫిరెన్స్ సమావేశ మందిరం లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు అంకితభావంతో అధికారులు కృషి చేయాలని, ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు కటుదిటమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, జిల్లా లో ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని, ఈ దిశగా పోలీస్, ఎక్సైజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని, విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టికి వస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు తెలుపాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో ఇ సూర్యనారాయణ, డిసిఈ, సెక్రటరీ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీస్ ములుగు మోహన్, సూపరింట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ములుగు డాక్టర్ గోపాల్ రావు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, ములుగు. దుర్గేశ్వర్ డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ములుగు, కె సైదులు డీఎస్పీ టి ఎస్ఏఎన్బి వరంగల్, బి దుగ్నేశ్వర్ డిప్యూటీ సీటిఓ ములుగు, సిహెచ్ రవీందర్ రెడ్డి జిల్లా బిసి అభివృద్ధి అధికారి ములుగు, పి సురేష్ జూనియర్ అసిస్టెంట్, ఇంటర్మీడియట్ విద్య విభాగం ములుగు, వి శ్రీనివాస్ డిస్ట్రిక్ట్రాహిబిటీ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ములుగు తదితరులు పాల్గొన్నారు.

# యోగా.. ప్రపంచానికి మోదీ అందించిన మహా 'యోగం'

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు.
- కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తిమ్మాపూర్ రామచంద్రమిషన్‌లో యోగా వేడుకులకు హాజరు

**కరీంనగర్ బ్యూరో, జూన్ 21 (జనంసాక్షి) :**
మల్లె పూవులు పెట్టుకునే మహిళలను కించపరుస్తూ ఆంధ్రాలో కొందరు చేస్తున్న వ్యాఖ్యల వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇట్లాంటి వ్యాఖ్యలతో హిందూ మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి అన్యమతంలోకి మార్చుకోవాలనే కుట్ర జరుగుతోందన్నారు. ఇది ముమ్మాటికీ హిందూ ధర్మంపై జరిగిన దాడిగా భావించి తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం రోజు మధ్యాహ్నం మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలంలోని రామక్రిష్ణానగర్ కాలనీలో రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన యోగా వేడుకలకు బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ... అన్ని టెన్షన్లు దూరం చేసిన మానసిక ప్రశాంతత కలిగించే శక్తి యోగా, ధ్యాన ప్రక్రియలకు ఉందని చెప్పారు. ఈ విషయంలో రామచంద్ర మిషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. హిందూ ధర్మ రక్షణ కోసం రామచంద్ర మిషన్ చేస్తున్న సేవలు ఎనలేనివని అభిప్రాయపడ్డారు. అంతకుముందు ఉదయం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ యోగా వేడుకలకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు ప్రధానమంత్రి మోదీయేనని కొనియాడారు. ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన 2014లో ఇదే రోజున (జూన్ 21)





ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వేదికగా 'యోగా' గొప్పతనాన్ని, యోగావల్ల జరిగే మేలును వివరిస్తూ 'అంతర్జాతీయ యోగా డే' నిర్వహించాలని ప్రతిపాదించిన నాయకుడు మోదీ. ఆయన కృషివల్లే ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' జరుపుకోవాలని ప్రకటించింది. ఇయాళ ప్రపంచలోని 200 దేశాలకుపైగా ప్రజలు యోగా దినోత్సవాలు జరుపుకుంటున్నారంటే మోదీ చేసిన కృషి, మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలపట్ల ఉన్న నిబద్ధతే కారణంనఅని పేర్కొన్నారు. ఇయాళ ప్రపంచంలో ఏ దేశాల మధ్య చూసినా ఉద్రిక్త పరిస్థితులే కన్పిస్తున్నాయని రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధాలతోపాటు పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాద చర్యలతో ప్రపంచమంతా ఆందోళన చెందుతోంది. ఇటువంటి తరుణంలో దేశాల మధ్య, మనుషుల మధ్య వైరం తగ్గించడానికి 'యోగా' ఎంతో మేలు చేస్తుంది. టెన్షన్లను దూరం చేసి మానసిక, ఆధ్యాత్మిక ప్రశాంతత కలిగించే సాధనమే యోగా, యోగ అంటే సాధన చేయడం, అంతిమంగా మానవత్వాన్ని సాధించడమే యోగా లక్ష్యం అని ప్రపంచమంతా మానవత్వం పరిమళిస్తే ఇక యుద్ధాలకు తావే ఉండదు. అంతటి గొప్ప శక్తిని మోదీ నాయకత్వంలో ప్రపంచానికి అందించిన మహా'యోగమే యోగా అని తెలిపారు. పోటీ ప్రపంచంలో తీవ్రమైన ఒత్తిళ్లకు లోనవుతూ బీపీ, షుగర్ వంటి అనారోగ్యాలను కొనితెచ్చుకుంటున్నామని యోగాతో వాటిని దరి చేరనీయకుండా చేయవచ్చు, సంవత్సరంలో ఒకరోజు మాత్రమే యోగా చేసి చేతులు దులుపుకునేందుకు ఇది పెళ్లిరోజో, పుట్టినరోజో కాదని గుర్తుంచుకోండి. మీ ఆరోగ్యం బాగుండాలంటే, టెన్షన్ ను జయించాలంటే నిత్య సంతోషంగా ఉండాలంటే ప్రతిరోజు యోగాను మన జీవితంలో తప్పనిసరిగా భాగం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.



## నగర అభివృద్ధికి కేంద్రబిందువు కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్

**కరీంనగర్ బ్యూరో, (జనంసాక్షి) :** కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్‌కు కొత్తగా నియమితులైన ప్రఫుల్ దేశాయ్ మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అలాగే రంజిత చికిలే (డిప్యూటీ డైరెక్టర్) మునిసిపల్ కార్యాలయంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం (టిఎన్జీవోలు) కరీంనగర్ ఆధ్వర్యంలో నూతన అధికారులను మర్యాద పూర్వకంగా మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, మునిసిపల్ విభాగాల ఉద్యోగులు పాల్గొని నూతన అధికారులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కరీంనగర్ మునిసిపల్ కార్యాలయం నగర అభివృద్ధికి కేంద్రబిందువుగా పని చేస్తోందని, ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ఈ కార్యాలయ పాత్ర కీలకంగా నిలుస్తోందని, ఈ బాధ్యతల్ని నూతన అధికారులు సత్సంకల్పంతో నిర్వర్తిస్తారని, వారి నాయకత్వంలో మునిసిపల్ పరిపాలన మరింత ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంగేమ్ లక్ష్మణ్ రావు, టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపెల్లి కాళీచరణ్, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహా స్వామి, సర్దార్ హర్మీందర్ సింగ్, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు ఓంటేల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ జిల్లా టీఎన్జీవో నాయకులు సరితా ఎడ్ల మహేష్, నర్సయ్య రేవంత్ , లవ కుమార్, కరుణాకర్, పవన్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# తారురోడ్డు నిర్మాణానికి మోక్షం




కంకర పోశారు....తారు మరిచారు..!
జనంసాక్షి
15 Jun 2025 · Page 7

- తారు రోడ్డు నిర్మాణ పనులను షురూ చేసిన కాంట్రాక్టర్
- జనంసాక్షి దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**మంగపేట జూన్ 21(జనంసాక్షి) :**
మండలంలోని బోరు నర్సాపురం నుంచి నర్సాయిగూడెం గ్రామం వరకు సుమారు 7 కిలోమీటర్ల వరకు రోడ్డు నిర్మాణ పనుల కొరకు నిధులు మంజూరు కాగా మొదటి దఫ్ఫా కింద బోరు నరసాపురం గ్రామం నుండి చెరుపల్లి (కొత్తపేట) రోడ్డు అలాగే తిమ్మంపేట క్రాస్ రోడ్డు నుండి తిమ్మంపేట అంబేద్కర్ సెంటర్ వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేరకు గ్రామీణ ప్రాంతాల రోడ్డు నిర్మాణం కోసం సుమారు రూ4 కోట్ల రూపాయల నిధులతో తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క సుమారు 4 నెలల క్రితం రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు రోడ్డు నిర్మాణ పనులను దక్కించుకున్న సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి కంకర, చూర పోసి వదిలివేయడంతో రోడ్డు నిర్మాణం పనులు అసంపూర్తిగా నిలిచిన విషయాన్ని జనంసాక్షి దినపత్రికలో " కంకర పోశారు...తారు మరిచారు..! "అనే వార్తను ప్రచురించగా వెంటనే స్పందించిన పంచాయతీ రాజ్ రోడ్డు నిర్మాణశాఖ అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ ను వెంటనే రోడ్డు నిర్మాణపాలనను కొనసాగించి తారు వేయవలసిందిగా ఆదేశించగా శనివారం తిమ్మంపేట క్రాస్ రోడ్డు నుండి తార రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.

తిమ్మంపేట క్రాస్ రోడ్ నుండి నిర్మాణపురాలు పూర్తికాగానే బోరు నరసాపురం నుండి చెరుపల్లి కి వెళ్ళే రోడ్డు మార్గాన్ని కూడా తారు రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడం జరుగుతుందని సంబంధిత కాంట్రాక్టు సిబ్బంది తెలిపారు. అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినందుకు గ్రామస్తులు జనంసాక్షి దినపత్రికకు, అలాగే తారు రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించిన పంచాయతీరాజ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సన్న బియ్యం పంపిణీ 75 శాతం పూర్తయింది

**అదనపు కలెక్టర్ రెవిన్యూ అశోక్ కుమార్ తెలిపారు**



**భూపాలపల్లి, జూన్ 21 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు 3 నెలల రేషన్ ఒకే సారి పంపిణీ చేయాలన్న లక్ష్యం మేరకు జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేయు ప్రక్రియలో బాగంగా ఇప్పటి వరకు 75 శాతం మంది లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకున్నారని, మిగిలిన లబ్ధిదారులు ఈ నెలాఖరులోగా తీసుకోవాలని, చౌక దుకాణాల్లో స్టాకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ జూన్, జులై, ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ సన్న బియాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభించడం జరిగినదని తెలిపారు. జిల్లాలోని 277 రేషన్ షాపుల్లో ఇప్పటి వరకు 6746.616 మెట్రిక్ టన్నులు సన్న బియ్యంను చౌక ధరల దుకాణాల లో అందుబాటులో ఉంచడం ద్వారా మన జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉన్నట్లు తెలిపారు. రేషన్ కార్డు దారులకు ఎలాంటి ఇబ్బందుల కలుగకుండా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాధితులకు ఉపశమనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :**
కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దాదాపు 16 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోనీ పలు గ్రామాలలోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామని, రుణమాఫీ చేసి చూపించామని, రైతు భరోసా అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకము ద్వారా నిరుద్యోగ యువతి యువకులు ఉపాధి పొందచ్చని, భూభారతి ద్వారా రైతుల సమస్యలు శాశ్వతంగా తొలిగిపోతాయి అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY



## "కండరాలు పట్టేసినా క్రీజు వదల్లేదు

భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ విదేశీ పర్యటనల్లో తన ట్రాక్ రికార్డును కొనసాగిస్తున్నాడు. నిరుడు అరంగేట్రంలోనే వెస్టిండీస్ గడ్డపై శతకగర్జన చేసిన ఈ కుర్రాడు.. ఆతర్వాత ఆస్ట్రేలియా, ఇప్పుడు ఇంగ్లండ్ మీద కూడా సెంచరీతో చెలరేగాడు. టెస్టు క్రికెట్‌లో తన టెక్నిక్, ఆటకు తిరుగులేదని చాటుతూ ఐదో సెంచరీ నమోదు చేశాడు. హెడింగ్లే టెస్టులో 90ల్లోకి వచ్చాక యశస్వీ రెండు చేతుల కండరాలు పట్టేశాయి. అయినా సరే ఫిజియో పరీక్షించిన అనంతరం బ్యాటింగ్ కొనసాగించిన ఈ యంగ్‌స్టర్ టీమిండియా భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన ఈ యువకెరటం తనకు ప్రతి శతకం ప్రత్యేకమే అంటున్నాడు. 'నాకు ప్రతి సెంచరీ ప్రత్యేకమే. అందుకే.. నేను మూడంకెల స్కోర్ చేరుకున్న ప్రతిసారి సంతోషంతో గాల్లో తేలిపోతా. నేను సాధించిన శతకాల్లో కొన్ని మరింత స్పెషల్. ఇంగ్లండ్ గడ్డపై తొలి సిరీస్‌లోనే వంద కొట్టడం మర్చిపోలేని అనుభూతి. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో బ్యాటింగ్‌ను ఆస్వాదించాను. తొలిరోజు లంచ్‌లోపే రెండు వికెట్లు పడిన తర్వాత.. గిల్, నేను సెషన్ వారీగా సాధ్యమైనన్ని పరుగులు చేసి స్కోర్‌బోర్డును ఉరికించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.



**ఓపెనర్ గా వచ్చిన జైస్వాల్ 159 బంతులు ఎదుర్కొని 101 పరుగులు చేశాడు. ఇందులో 16 ఫోర్లు, 1 సిక్స్ ఉన్నాయి. ఇక నాలుగో స్థానంలో బ్యాటింగ్కు దిగిన శుబ్మన్ గిల్ కెప్టెన్గా తన తొలి మ్యాచ్లోనే సెంచరీతో అలరించాడు. 175 బంతుల్లో 127 పరుగులతో నాటౌట్గా ఉన్నాడు. గిల్ కూడా ఇప్పటివరకు తన ఇన్నింగ్స్లో 16 ఫోర్లు 1 సిక్స్ బాదాడు. ఈ నేపథ్యంలో క్రికెట్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. టెస్ట్ క్రికెట్లో టీమ్ ఇండియా ప్రయాణం.. రో-కో (రోహిత్ శర్మ, కోహ్లి) శకం నుంచి... జై-శు (జైస్వాల్, శుబ్మన్ గిల్) శకంలోకి చేరుకుందంటూ పోస్టులు పెడుతున్నారు. మొదటిరోజు ఆటలో భాగంగా హ్యాండ్స్ క్రాంప్స్కు గురైన జైస్వాల్కు ఫిజియో సపర్యలు చేస్తుంటే. శుబ్మన్ గిల్ స్వయంగా తన చేతులతో అరటిపండు తినిపిస్తున్న ఫొటోను షేర్ చేసుకుంటున్నారు. మొదటిరోజు ఆటలో సత్తా చాటిన టీమ్ ఇండియా.. రెండోరోజూ అదే రీతిలో రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇంగ్లండ్ టూర్లో టీమ్ ఇండియా విజయంతో శుభారంభం చేయాలని ఆకాంక్షిస్తున్నారు.**





**రిషభ్ పంత్(178 బంతుల్లో 12 ఫోర్లు, 6 సిక్స్‌లతో 134), శుభ్‌మన్ గిల్(227 బంతుల్లో 19 ఫోర్లు, సిక్స్‌తో 147), యశస్వి జైస్వాల్(159 బంతుల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 101) సెంచరీలతో రాణించారు.**

# జైశు శకం

### టీమ్ ఇండియా మొదటి ఇన్నింగ్స్ 471 పరుగులకు ఆలౌట్

**లీడ్స్ :** ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా తమ మొదటి ఇన్నింగ్స్‌ను 471 పరుగులకు ముగించింది. రెండో రోజు ఆటను 359/3 స్కోరుతో ప్రారంభించిన భారత జట్టు, మరో 112 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను ముగించింది. ఒక దశలో 500 పరుగులకు పైగా స్కోరు చేసేలా కనిపించిన టీమ్ ఇండియా, 41 పరుగుల వ్యవధిలో 7 వికెట్లు కోల్పోయి ఆశ్చర్యపరిచింది.
కెప్టెన్ శుభ్మన్ గిల్ 127 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ ప్రారంభించి, 227 బంతుల్లో 147 పరుగులు (19 ఫోర్లు, 1 సిక్స్) సాధించి ఔటయ్యాడు. రిషభ్ పంత్ 65 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో ఆడటం మొదలుపెట్టి, 178 బంతుల్లో 134 పరుగులు (12 ఫోర్లు, 6 సిక్స్‌లు) చేసి శతకంతో చెలరేగాడు. అయితే, ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో జాతీయ జట్టులోకి తిరిగి వచ్చిన కరుణ్ నాయర్ నిరాశపరిచాడు. కేవలం 4 బంతులు ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరిగాడు. రవీంద్ర జడేజా (11), శార్దూల్ ఠాకూర్ (1) కూడా పెద్దఇన్నింగ్స్ ఆడలేకపోయారు.
తొలి రోజు యశస్వి జైస్వాల్ 159 బంతుల్లో 101 పరుగులు (16 ఫోర్లు, 1 సిక్స్) చేసి శతకం సాధించగా, కేఎల్ రాహుల్ 42 పరుగులతో రాణించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ మరియు జోష్ టంగ్ చెరో 4 వికెట్లు, బ్రైడన్ కార్స్, షోయబ్ బషీర్ చెరో వికెట్ తీసుకున్నారు. ఈ స్కోరు 2019లో సిడ్నీలో భారత్ సాధించిన 622/7 డిక్లేర్డ్ తర్వాత విదేశాల్లో టీమ్ ఇండియా చేసిన అత్యధిక మొదటి ఇన్నింగ్స్ స్కోరు. అయితే, వరుస వికెట్ల కోల్పోవడంతో భారత్ 500 మార్క్‌ను అందుకోలేకపోయింది. ఇప్పుడు ఇంగ్లాండ్ బ్యాటింగ్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది,



## "'నేను రెఢీ' అంటున్న డేంజరస్ పేసర్

హెడింగ్లే టెస్టులో బౌలింగ్ యూనిట్‌గా తేలిపోయిన ఇంగ్లండ్‌కు గుడ్‌న్యూస్. ప్రధాన పేసర్లు లేకుండానే భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడుతున్న స్టోక్స్ సేన.. మార్క్ వుడ్ సేవల్ని ఉపయోగించు కోనుంది. మోకాలి గాయం నుంచి వేగంగా కోలుకుంటున్న వుడ్ త్వరలోనే ఫిట్‌నెస్ సాధించనున్నాడు. బౌలింగ్ ప్రాక్టీస్ మొదలెట్టిన అతడు జూన్ 31న జరుగబోయే ఆఖరి టెస్టులోపు జట్టుతో కలుస్తాడని టాక్. ఈ విషయంపై శనివారం స్పందించిన ఈ స్పీడ్‌స్టర్ చివరి టెస్టు ప్రారంభం వరకూ తాను ఫిట్‌నెస్ సాధించే అవకాశముందని తెలిపాడు. రిహాబిలిటేషన్ అద్భుతంగా సాగుతోంది. నెమ్మది నెమ్మదిగా బౌలింగ్ సాధన చేస్తున్నాను. మరో రెండు వారాల్లో నేను బౌలింగ్ లయ అందుకుంటా. అంటే.. నేను ట్రాక్‌లో పడుతున్నట్టే అని వుడ్ వెల్లడించాడు. ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో వుడ్ గాయపడ్డాడు. మోకాలికి తీవ్ర గాయం కావడంతో కుంటుతూ మైదానం వీడాడు. మార్చిలో సర్జరీ చేయించుకున్న ఈ పేసర్ నాలు గు నెలల పాటు రిహాబిలిటేషన్‌లో ఉన్నాడు. నిపుణుల పర్యవేక్షణలో వేగంగా కోలుకుంటున్న ఈ స్పీడ్‌స్టర్ భారత్‌తో చివరి టెస్టుకు అందుబాటులో ఉండనున్నాడు. అయితే.. అప్పటివరకూ టెస్టు సిరీస్‌లో ఆధిక్యంలో ఉండేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది.

## అప్పుడు "స్టుపిడ్.. ఇప్పుడు సూపర్బ్..

లీడ్స్: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత వికెట్కీపర్ రిషబ్ పంత్ (134, 178 బంతుల్లో 12 ఫోర్లు, 6 సిక్సు) శతకంతో విరుచుకుపడ్డాడు. దీంతో అతడిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. గత బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో పంత్ నిరాశపర్చాడు. మెల్బోర్న్ టెస్టులో స్కాట్ బోలాండ్ బౌలింగ్లో లో చెత్త షాట్ ఆడి పంత్ ఔటయ్యాడు. ఆ సమయంలో కామెంట్రీ చేస్తున్న సునీల్ గావస్కర్ "స్టుపిడ్.. స్టుపిడ్.. స్టుపిడ్" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఇంగ్లాండ్పై పంత్ అద్భుతమైన సెంచరీ చేసిన సమయంలోనూ గావస్కర్ కామెంట్రీ బాక్స్లో ఉన్నారు. ఈ సారి ఆయన 'సూపర్బ్.. సూపర్బ్.. సూపర్బ్" అంటూ పంత్ని ప్రశంసించారు. సెంచరీ అనంతరం పంత్ 'సోమర్సాల్ట్' విన్యాసంతో వినూత్నంగా సంబరాలు చేసుకున్నాడు. 27 ఏళ్ల పంత్ ఇప్పటివరకు టెస్టుల్లో ఏడు సెంచరీలు చేయగా.. ఇందులో ఐదు విదేశీ గడ్డపై చేసినవే కావడం గమనార్హం.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న పీవీ సింధు

**విశాఖపట్నం :** ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు శని వారం విశాఖపట్నంలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆల యం (సింహాచలం)లో సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకు న్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. సింధు ముందుగా ఆలయంలోని కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని, అనంతరం స్వామివారి దర్శనం చేసుకున్నా రు. దర్శనానంతరం ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛారణతో ఆమెకు ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు సింధుకు ప్రసాదాలు అందజేశారు. పీవీ సింధు, రెండు ఒలింపిక్ పతకాలు సాధించిన భారతదేశ మొట్టమొదటి మహిళా క్రీడాకారిణిగా గుర్తింపు పొందారు.

# కెప్టెన్ అదుర్స్

- బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో చరిత్ర సృష్టి
- గాలె టెస్ట్‌లో రెండు శతకాలతో రికార్డు

**గాలె :** బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో శ్రీలంకతో గాలె ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో చరిత్ర సృష్టించాడు. ఒకే టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో శతకాలు సాధించిన తొలి బంగ్లాదేశ్ కెప్టెన్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో షాంటో మొదటి ఇన్నింగ్స్‌లో 148 పరుగులు (279 బంతుల్లో, 15 ఫోర్లు, 1 సిక్స్), రెండో ఇన్నింగ్స్‌లో అజేయంగా 125 పరుగులు (199 బంతుల్లో) చేశాడు, మొత్తం 273 పరుగులతో బంగ్లాదేశ్ కెప్టెన్‌గా ఒకే టెస్ట్‌లో అత్యధిక పరుగుల రికార్డును కూడా సొంతం చేసుకున్నాడు. ఇది 2013లో ముష్ఫికర్ రహీమ్ సాధించిన 200 పరుగుల రికార్డును అధిగమించింది.
జూన్ 17న ప్రారంభమైన ఈ టెస్ట్ మ్యాచ్ ఐదో రోజున ఆసక్తికరంగా సాగింది. బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో 495 పరుగులు సాధించగా, షాంటో యొక్క 148తో పాటు ముష్ఫికర్ రహీమ్ (163) శతకం, లిటన్ దాస్ (90) గణనీయమైన స్కోరు సాడించారు. శ్రీలంక తమ మొదటి ఇన్నింగ్స్‌లో 485 పరుగులతో సమాధానమిచ్చింది, ఇందులో పతుమ్ నిస్సంక (187) రాణించాడు. బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో 285/6తో డిక్లేర్ చేసింది, షాంటో (125) మరియు షద్మాన్ ఇస్లామ్ (76) కీలక భాగస్వామ్యంతో శ్రీలంకకు 296 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.
శ్రీలంక చివరి రోజు 37 ఓవర్లలో 296 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగింది, కానీ రెండు వికెట్లు త్వరగా కోల్పోయి 34/2 వద్ద ఉంది. పతుమ్ నిస్సంక (24) మరియు లహిరు ఉదార ఔటయ్యారు, ప్రస్తుతం ఆంగ్లో మాథ్యూస్ మరియు దినేష్ చండిమల్ క్రీజ్‌లో ఉన్నారు. మ్యాచ్ డ్రా వైపు దాదాపు సాగుతోంది, ఎందుకంటే గాలె పిచ్ బౌలర్లకు పెద్దగా సహాయం చేయలేదు. షాంటో యొక్క ఈ రికార్డు ప్రదర్శన ఒత్తిడి సమయంలో ఆయన బ్యాటింగ్ నైపుణ్యం మరియు కెప్టెన్సీ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. "నేను ఈ రికార్డు గురించి తెలియదు, కానీ జట్టుకు సహకరించినందుకు చాలా సంతోషంగా ఉంది. ముష్ఫికర్‌తో కలిసి బ్యాటింగ్ చేయడం అద్భుతంగా ఉంది," అని షాంటో మ్యాచ్ అనంతరం అన్నాడు. ఈ మ్యాచ్ శ్రీలంక ఆటగాడు ఆంగ్లో మాథ్యూస్ యొక్క చివరి టెస్ట్ మ్యాచ్‌గా ఉంది, అయినప్పటికీ శ్రీలంక బౌలింగ్ మరియు బ్యాటింగ్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. షాంటో యొక్క ఈ విజయం బంగ్లాదేశ్ క్రికెట్ అభిమానులకు గర్వకారణంగా నిలిచింది, ఆయన నాయకత్వంలో జట్టు విదేశీ పర్యటనలలో స్థిరత్వం సాధించే దిశగా అడుగులు వేస్తోంది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు విడనడాలి



- ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించాలి
- ఆపరేషన్ కగార్ ను సిపిఐ వ్యతిరేకిస్తుంది
- మావోయిస్టులను శాంతిచర్చల పేరిట మార్చాలి
- తెలంగాణ నదీ జలాల విషయంలో అఖిలపక్షం ఏర్పాటు చేయాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**మంచిర్యాల ప్రతినిధి జూన్ 21 జనంసాక్షి :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు ప్రజా పోరాటాల ద్వారా ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతామని భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుస్పష్టం చేశారు. శనివారం మంచిర్యాల ఎం కన్వర్షన్ హాలులో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుకూ, ఒక వైపు కేంద్రంలోని మోడీ సర్కార్ అధికారం ఉందని ఇష్టానుసారం ప్రవర్తిస్తు ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందని, ఇటు రాష్ట్రంలో కూడా రేవంత్ సర్కార్ చేపట్టే ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతామని అన్నారు. బిజెపి భావజాలంతో కమ్యూనిస్టులు ఉండకూడదని , ఇటీవల మావోయిస్టులను ఏరివేత పేరుతో కాల్చి చంపడం సరికా దని ప్రశ్నించే వారంటే సహించడు లేదని ఆరోపించారు. మావోయిస్టులను శాంతిచర్చల పేరిట మార్చాలి గానీ బాసిస్టు భావజాలతో చంపడం సరికా చన్నారు. ప్రపంచంలో మూడవ ఆర్థిక దేశంగా ఎదిగినట్లు చెప్పుకుంటున్న మోడీ సర్కార్ అన్నింటా వెనుకబడి ఉందని గమనించాలని ఆకలి చావులు, వైద్య విద్య రంగంలో ఇంకా అనేక విధానాంగా వెనుకబడటంతో పాటు అప్పులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కగాన్ ఆపరేషన్ పేరుతో కేంద్రం చేపట్టిన మావోయిస్టు ఏరివేతకు కేంద్రంకు రాష్ట్రం జాయింట్ ఆపరేషన్లో పాల్గొనడంను సిపిఐ వ్యతిరేకిస్తుందని అన్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం బనకచర్ల వివాదం విషయంలో ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశంను ఏర్పాటు చేసి నిపుణుల అభిప్రాయాలు సేకరించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. చంద్రబాబు గోదావరి నది వృధాగా కలుస్తున్న మూడుడే టిఎంసి నీటిని వాడుకోవడానికి బనకచర్ల కడితే తప్పేంచని అనడు సరికా దని ఆ నీరు తెలంగాణ ప్రాంత హక్కు అని అన్నారు. వెంటనే తెలంగాణ రైకుల దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఈ నిర్ణయంను మార్చుకోవాలని సిపిఐ సూచిస్తుందన్నారు. కాళేశ్వరం నిర్మాణం ఎవరిది తప్పు అనేది త్వరలో కోర్టు నిర్ణయిస్తుందని ఇంచులో ఇంజనీరుగా పని చేసిన ఎన్ఇ. ఇఇ) వద్ద వందల కోట్లు దొరకడం అవినీతి జరిగిందనడానికి నిదర్శనం అన్నారు. ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలో వైఎస్ఆర్ ఉన్న సమయంలో రూపకల్పన చేసుకునే తరుణంలో ఉన్న ప్రాణహిత చేవెళ్ళ ఎత్తిపోతల పథకంను ఇప్పుడు తిరిగి నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. దీని వల్ల ఆదిలాబాద ఉమ్మడి జిల్లా రైతులకు జంచనరులు పెరగడంతో పాలు ఎల్లంపల్లి ప్రాజెక్టులోని నీటిని మళ్ళించడానికి తక్కువ ఖర్చుతో పథకం పూర్తవుతుందన్నారు. ఈ సమావేశం లో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు క చేన శంకర్, రాష్ట్ర కార్యవర్గసభ్యు- 1 వాసిరెడ్డి సీతారామయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు మేకల దాను, పట్టణ కార్యదర్శి కలీందర్ ఆలీఖాన్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో మెరుగైన వసతుల కల్పనకు చర్యలు

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ బ్యూరో,జూన్ 21(జనం సాక్షి) :**
జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అంగన్వాడీలలో వసతుల కల్పనకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీలు చిన్నారుల కోసం ప్రాథమిక విద్య కేంద్రాలుగా పనిచేస్తున్నందున, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి చెందేలా అవస రమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ప్రతి అంగన్వాడీలో ఆకర్షణీయమైన పెయింటింగ్స్, ఆటబొమ్మలు ఏర్పాటు చేసి పిల్లలకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని చెప్పారు.నాణ్యమైన, రుచికరమైన ఆహారం క్రమం తప్పకుండా అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. వర్షాకాలంలో చిన్నారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సిడిపిఓలు నాగమణి,నాగలక్ష్మి, సరిత, సమన్వయకర్త నిరంజన్ రెడ్డి, మండలాల పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

*టీమిండియా నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సహకారంతోనే సెంచరీ చేశానని ఓపెనర్ యశస్వి జైస్వాల్ తెలిపాడు. వికెట్ల మధ్య పరుగులు తీయడంలో గిల్ అండగా నిలిచాడని చెప్పుకొచ్చాడు.*

## యోగ సాధన వృత్తిలో వచ్చే వత్తిడిని తగ్గిస్తుంది






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 21 (జనం సాక్షి) :**
యోగ సాదన వృత్తిలో వచ్చే ఒత్తిడి తగ్గిస్తుందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, ప్రశాంత జీవనం సొంతం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రపంచ పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో అడిషనల్ ఎస్పీ కే. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మొదటగా సిబ్బందికి పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఈరోజు యోగా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. అతి చిన్న వయసులోనే రోగాలకు గురవుతూ ప్రమాద పరిస్థితులు నెలకొంటున్న నేటి పరిస్థితుల్లో యోగా, సూర్య నమస్కారాలు, నడక వంటివి మన దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు.
యోగ అనేది వయసుకు సంబంధం లేకుండా అందరూ చేసే ఒక సాధన మని పేర్కొంటూ, యోగా వల్ల, ఆసనాల వల్ల అనారోగ్య బారిన పడకుండా, శారీరక దృఢత్వాన్ని కాపాడుకో వచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసులు రేయింబవళ్లు 24 గంటలు విధులను నిర్వర్తిస్తుంటారని వారికి యోగ ఎంతగానో తోడ్పాటు అందజేస్తుందని, ఆరోగ్యాన్ని కాపాడుతూ విధులను నిర్వర్తించాలని సూచించారు. యోగ ప్రాణాయామము ఆసనాలు వలన మానసిక, శరీరక విశ్రాంతి, ఉపశమనం లభించి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.గుండెకు, శరీరానికి, మనసుకు అన్నిటికీ యోగ ఉత్తమమైన మార్గమని తెలిపారు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు పోలీస్టేషనలలో అధికారులు, సిబ్బంది యోగా దినోత్సవం నిర్వహించుకో వడం జరిగిందని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట,గంట పాటు యోగా చేస్తే చాలా వరకూ అనారోగ్యం పాలుకాకుండా ఒత్తిడి వంటివి లేకుండా ప్రశాంత జీవనం సొంతం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరపయ్య, సిఐలు శ్రీనివాస్, మురళి, శ్రీధర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఎప్పుడైనా ప్రజల సేవకుడినే..

- ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గాలు రెండు కళ్ళ వంటివి
- పూట తిండి లేకున్నా, ఫోన్‌లో డాటా కావాలి
- టెలికం వినియోగదారులకు రక్షణగా ఉండాలి
- రైల్వే, టెలికాం బోర్డు సభ్యులను సన్మానించిన రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి

**ఆర్మూర్ జూన్ 21 ( జనం సాక్షి):**
రైల్వే,టెలికాం బోర్డు నియమితులైన కొత్త సభ్యులు వినియోగదారులకు రక్షణగా ఉండాలని, చట్టాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని రాజ్యసభ సభ్యుడు, బిఆర్ఎస్ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ కే.సురేష్ రెడ్డి అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నియమితులైన రైల్వే టెలికామ్ బోర్డు సభ్యులను సన్మాన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, సభాపతిగా,ఎంపీగా ప్రజలకు సేవకుడిగానే పని చశానని చెప్పుకొచ్చారు. ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గలు తనకు రెండు కండ్ల లాంటివని మాట్లాడారు. దేశ,అంతర్జాతీయ అంశా లపై తెలంగాణ ప్రజల ప్రాంత గొంతుకగా తన గలాన్ని వినిపించానని చెప్పారు. టెలికాం సంబంధిత విషయం లో వినియోగదారుల ఫోరంకు సంబంధించి అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. పేద,ధనిక,ఐదేళ్ల పసి బాలుడి కైనా పూట తిండి లేకున్నా, ఫోన్ లో డాటా కావాలన్నా పరిస్థితికి వచ్చామన్నారు.సుమారు 115 కోట్ల మంది దేశంలో ఫోన్లు వాడుతున్నారని,వినియోదారుల సమస్యలపై స్పందిస్తూ మరో ఉద్యమాన్ని నేటి నుండే ప్రారంభించాలన్నారు.రైల్వే బోర్డు మెంబర్ గా నియమితులైన బొడ్డు గంగాధర్ క్రమశిక్షణకు మారుపేరుగా,నిబద్ధతతో కష్టపడే వ్యక్తి అని చెప్పారు.రానున్న రోజుల్లో అసెంబ్లీ సీట్లు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. చిన్నచిన్న అభివృద్ధి పనులకు సైతం నిధులు లేవని ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పడం విడ్డూరంగా ఉందని రాజకీయాలకు అతీతంగా చెప్పారు. ఆదా యం తెచ్చే ప్రయత్నాలు చేయాలి తప్ప దివాలా తీసిన మాటలు మాట్లాడి పెట్టుబడిదారులను అయోమయంలో గురి చేయడం తప్పన్నారు. తెలంగాణకు శ్రీరామరక్ష కెసిఆర్ అని అన్నాం.. ప్రజల్లో మళ్లీ తీర్పు కెసిఆర్‌కే ఉంటుందని ఉద్ఘాటించారు. అనంతరం కొత్తగా ఎన్నికైన రైల్వే బోర్డు సభ్యుడు బొడ్డు గంగాధర్, టెలికాం సభ్యులు సాయి రెడ్డి,ప్రసాద్ గౌడ్ తాజుద్దీన్, మోహన్, భాస్కర్,మంథని అజయ్, సింగిడి మోహన్ లకు పూలమాలలు శాలువాతో సురేష్ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు.ఈ సమావేశంలో ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ గంగా మోహన్ చక్రు, అర్గుల్ సురేష్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కేసి ముత్తేన్న,ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
22 జూన్ 2025

# ఆషాఢ బోనాలకు రంగం సిద్ధం

## హైదరాబాద్‌లో ఇక సందడిగా జాతర



**హైదరాబాద్, జూన్21 (జనంసాక్షి) :** ఆషాడ జాతర వచ్చేస్తుంది. గోల్కొంబోనాలతో ఆషాఢ బోనాల జాతర ఆరంభం కానుంది. అమ్మవారిని తమ ఇంటి బిడ్డగా భావించి అత్త ఇంటి నుంచి పుట్టింటికి తీసుకువచ్చి ఎంతో అందంగా అలంకరించి ధూప నైవేద్యాలతో సారె తో తిరిగి అత్తింటి వారికి పంపించేటటువంటి సాంప్రదాయమే ఈ బోనాల పండుగ. అంతేకాకుండా వర్షాలు పడేటటువంటి ప్రారంభం. దీంతో పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునేటటువంటి పండుగ కూడా.. అలాంటి బోనాల పండుగ అతి దగ్గరలోనే ఉంది. ఆషాడ మాసంలోని తొలి ఆదివారం లేదా తొలి గురువారం గోల్కొండ లోని జగదాంబిక ఆలయంలో నిర్వహించే ఉత్సవాలతో బోనాలు మొదలవుతాయి. అప్పటి నుంచి నెల రోజుల పాటు జరిగేటటువంటి ఈ పండుగ ఎన్నో విశేషాలతో కొనసాగుతుంది. ఈ ఏడాది జూన్ 26 నుంచి జూలై 26 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. జూన్ 26న గోల్కొండ బోనాలు ఉత్సవాలతో ప్రారంభమవుతాయి. జూన్ 29న విజయవాడ కనకదుర్గమ్మకు బోనం సమర్పిస్తారు. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉంటుంది. ఆ తర్వాత రోజు జులై 14న రంగం భవిష్యవాణి.. జులై 20న భాగ్యనగర లాల్ దర్వాజా బోనాల జాతర ఉంటుంది. జులై 21న ఉమ్మడి దేవాలయాల ఘట్టాల ఊరేగింపు నిర్వహించనున్నారు. 24న బోనాల ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయి. నెల రోజులు పాటు జరిగేటటువంటి బోనాలలో భక్తులు రద్దీ నెలకొంటుంది. దేశ విదేశాల నుంచి బోనాల జాతరను చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారు. ఈ విధంగా ఆషాడ మాసం అనగానే హైదరాబాదులో జరిగే బోనాలు జాతరే గుర్తుకొస్తుంది. ఈసారి ఈ బోనాల జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు కూడా సన్నద్ధమవుతున్నారు.

# డయాలసిస్ పేషెంట్లకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

## ఒక్క నెలలోనే 4021 మంది లబ్దిదారుల ఎంపిక



**హైదరాబాద్ (జనంసాక్షి) :** డయాలసిస్ పేషెంట్ల జీవితాల్లో కొత్త ఆశల వెలుగు నింపుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. కొత్తగా మొత్తం 4,021 మంది డయాలసిస్ రోగులకు నెలకు రూ.2,016 చొప్పున పెన్షన్లు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇది గత ప్రభుత్వ పరిపాలనతో పోలిస్తే అధికంగా ఉంది. బీఆర్ఎస్ హయాంలో కేవలం 4,011 మంది డయాలసిస్ పేషెంట్లకే ఆసరా పింఛన్ అందగా...కొత్త ప్రభుత్వంలో ఒక్క నెలలోనే దాన్ని మించి లబ్ధిదారులు ఎంపిక కావడం గమనార్హం. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి దనసరి అనసూయ సీతక్క చొరవతోనే నూతన లబ్ధిదారుల ఎంపిక జరిగింది. ముఖ్యంగా డయాలసిస్ బాధితులు ఏ పనిచేయలేరు. ప్రతి నెల ఆసుపత్రిలో చికిత్స చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి కష్టాలను గుర్తించిన ప్రభుత్వం వారికి పెన్షన్లను మంజూరు చేసింది. వీరితో పాటు త్వరలో హెచ్ఐవీ బాధితులకు కూడా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలుస్తోంది . ఇప్పటికే దాదాపు 13,000 మంది హెచ్ఐవీ పేషెంట్లు తమకు పెన్షన్లు మంజూరు చేయాలంటూ దరఖాస్తు చేసుకున్నారు. అన్ని రకాల నూతన పెన్షన్ దారుల ఎంపిక కోసం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆర్థిక శాఖ అనుమతుల కోసం వేచి చూస్తోంది. అనుమతులు రాగనే మరింత మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందే అవకాశముంది.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం పింఛన్ల కోసం నెలకు రూ.993 కోట్లు ఖర్చు చేస్తోంది. కొత్త పిన్షన్ దారుల గుర్తింపుప్రక్రియ పూర్తైతే ఇది మరింత పెరిగే చాన్స్ ఉంది.

# ఎయిరిండియా విమానప్రమాదంలో భద్రతా లోపం

## ముగ్గురు ఉద్యోగులపై వేటు వేయాలని డిజిసిఎ సిఫార్సు

**న్యూఢిల్లీ, జూన్21 (జనంసాక్షి) :** గత గురువారం గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో బిల్డింగ్‌పై కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. భద్రతా లోపానికి కారణమైన ముగ్గురు ఉద్యోగులను తొలగించాలని ఎయిర్ ఇండియాను ఆదేశించింది. ఈ విషయాన్ని సంబంధిత వర్గాలు శనివారం వెల్లడించాయి. ఆ ముగ్గురు అధికారుల్లో ఎయిర్‌లైన్ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ కూడా ఉన్నట్లు తెలిసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోని ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. విమానం కూలిన అనంతరం 1,000 డిగ్రీల ఉష్ణోగ్రతతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటలో మొత్తం 270 మందికిపైగా ప్రాణాలు కోల్పో యారు. పలువురు గాయపడ్డారు. ఇక ఈ ఘటనలో మృతదేహాల గుర్తింపు పక్రియ కొనసా గుతోంది. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో డీఎన్ఏ పరీక్ష ద్వారా మృతదేహాలను అధికారు లు గుర్తిస్తు న్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు.

# 369 మందిని పొట్టనపెట్టుకున్న 'కాసు'

## కేబీఆర్ పార్క్ పేరును జయశంకర్ పార్క్‌గా మార్చాలి

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్



**హైదరాబాద్, జూన్ 21 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారులను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపించిన నరరూప రాక్షసుడు కాసు బ్రహ్మానందరెడ్డి పేరుతో ఉన్న కేబీఆర్ పార్కును ప్రొ.జయశంకర్ నేషనల్ పార్కుగా మార్చాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్‌కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. శనివారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్దకు తెలంగాణ బీసీ సంఘాల నేతలతో కలిసి వచ్చిన చింతపండు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కేబీఆర్ పార్కు వద్ద ప్రొ. జయశంకర్ నేషనల్ పార్కు అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జై తెలంగాణ.. జై బీసీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. 1969లోని తెలంగాణ తొలిదశ ఉద్యమంలో సీఎంగా ఉన్న కాసు బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో 369 మందిని పొట్టన పెట్టుకున్నారని, అలాంటి వ్యక్తి పేరు నగరం నడిబొడ్డున పార్కుకు పెట్టడంతో పాటు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం యావత్ తెలంగాణ సమాజానికి సిగ్గుచేటు అన్నారు. బీసీ బిడ్డ అయిన ప్రొఫెసర్ జయశంకర్ పేరును కేబీఆర్ పార్కుకు పెడుతున్నామని, త్వరలోనే కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని ఇక్కడినుంచి ప్రొక్లెయిన్లతో పెకిలించి పారవేస్తామని హెచ్చరించారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్‌ను బెల్లి లలిత ఫ్లై ఓవర్‌గా మార్చాలని, ఎల్‌బీనగర్‌లోని మాధవరెడ్డి ఫ్లైఓవర్‌ను శ్రీకాంతచారి ఫ్లైఓవర్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. ప్రొ. జయశంకర్ నేషనల్ పార్కుగా నామకరణం చేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తే కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని కూల్చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ నందగాని హరిశంకర్ గౌడ్, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్ చారి, జేఏసీ నేతలు బందారపు నర్సయ్య, రాళ్లబండి విష్ణుచారి, నాగరాజు, బిక్షపతి, సోమాచారి, బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ ,పంతం శ్రీనివాస్, రవికిరణ్ , సీతా యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

## మరో ముగ్గురు ఇరాన్ టాప్ కమాండర్ల హతం

**టెహ్రాన్, జూన్21 (జనంసాక్షి) :** ఇరాన్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులతో విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో ఇప్పటికే పలువురు కీలక నేతలు, అణు శాస్త్రవేత్తలను కోల్పోయిన ఇరాన్ తాజాగా మరో ముగ్గురు టాప్ కమాండర్లను కోల్పోయింది. దీంతో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కు గట్టి దెబ్బ తగిలింది. ఈ దాడుల్లో మృతి చెందిన కమాండర్లలో ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ ఆయుధ సరఫరా విభాగం కమాండర్ బెహ్నామ్ షాహ్‌రియారీ కూడా ఉన్నట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. ఇజ్రాయెల్ సరిహద్దు నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని పశ్చిమ ఇరాన్‌లో బెహ్నామ్ షాహ్‌రియారీ నడుపుతున్న వాహనంపై బాంబు దాడి జరపడంతో అతను హతమైనట్టు ఐడీఎఫ్ ధ్రువీకరించింది. ప్రాక్సీలకు ఇరాన్ ఆయుధాల స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను పర్యవేక్షించడంలో ఇతను కీలకవ్యక్తిగా ఉన్నట్టు తెలిపింది. లెబనాన్‌లో హెజ్‌బుల్లా, గాజాలో హమాస్, యెమెన్‌లో హౌతీ మిలీటియాకు నేరుగా ఆయుధాల సరఫరాలో ఇతని ప్రమేయం ఉంది. ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణల్లో ఇజ్రాయెల్ పౌరులు, సైనిక బలగాలపై ప్రయోగించిన రాకెట్లు, క్షిపణులను సరఫరా చేయడంలో సాహ్‌రియారీ పాత్ర కీలకమని ఐడీఎఫ్ తెలిపింది. కాగా, ఇజ్రాయెల్ శనివారం ఉదయం జరిపిన మరో దాడిలో ఖుద్స్ ఫోర్స్ పాలస్తీనా డివిజన్ హెచ్ సయీద్ ఇజాదీ మరణించాడు. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న మమాస్ మారణహోమానికి పాల్పడడానికి ముందు ఈ ఘటనకు ప్లానింగ్, వనరుల సరఫరా వంటివి ఇజాదీ చేసినట్టు ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారంనాడే ఇరాన్‌కు చెందిన మరో కమాండర్ అమిన్ పౌర్ జోడకీ కూడా హతమైనట్టు పేర్కొంది. ఐఆర్‌జీసీ సెకెండ్ డ్రోన్ యూనిట్‌కు ఇతను డిప్యూటీ కమాండర్‌గా ఉన్నట్టు తెలిపింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఈ దాడులు చేపడుతోంది.

# పహాడీషరీఫ్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం

## డెకరేషన్ గోదాములో మంటలు



**హైదరాబాద్, జూన్21 (జనంసాక్షి) :** రాచకొండ కమిషనరేట్ పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి వాదియే ముస్తఫా కాలనీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పెళ్లి మండపాలలో డెకరేషన్ కు ఉపయోగించే సామగ్రి గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు అలుముకున్నాయి. పొగలను గమనించిన స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. గోదాం వద్దకు వెళ్లి చూడటంతో అప్పటికే మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్నాయి. విషయాన్ని పహాడ్ షరీఫ్ పోలీసులకు చెప్పడంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. మంటలు అదుపు చేశారు. అప్పటికే స్థానికంగా ఉండే కొందరు గోదాంలో నుంచి సామాన్లను బయటకు చేర్చే ప్రయత్నం చేశారు. అప్పటికే.. గోదాంలో చాలా సామగ్రి అగ్నికి ఆహుతి అయ్యింది. గోదాంలో మంటలు అంటుకోవడానికి కారణం షార్ట్ సర్క్యూట్ అని స్థానికులు అంటున్నారు. గోదాంలో మంటలు చెలరేగడానికి కారణం షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందా లేదా? ఇంకా ఏదైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.. తమకు బస్తీలో ఎలాంటి సౌకర్యాలు లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదం జరిగినప్పుడు ఎవరూ సమయానికి స్పందించడం లేదని అంటున్నారు. ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని జీవిస్తున్నామన్నారు. అధికారులకు సమాచారం అందించిన గంటన్నరకు ఇక్కడికి చేరుకున్నారని ఆరోపించారు.

# హైదరాబాద్‌లో ముగ్గురు బైక్ దొంగల అరెస్ట్

## మూడు టూ వీలర్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**హైదరాబాద్, జూన్21 (జనంసాక్షి) :** హైదరాబాద్ లో బైక్ దొంగలు రెచ్చిపోతున్నారు. నగరంలోని పలు చోట్లు పార్కింగ్ చేసిన బైకులను చోరీచేసి వచ్చిన డబ్బుతో ఎంజాయ్ చేస్తున్నారు. శనివారం బంజారా హిల్స్ పోలీసులు ముగ్గురు బైకు దొంగలను అరెస్టు చేశారు. వారి నుండి చోరీకి గురైన పదమూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిమ్మతి శ్రీకాంత్ (32), నవీన్ (22) వివిధ సినిమా షూటింగ్‌లలో దినసరి కూలీలుగా పని చేస్తున్నారు. నగరంలోని ప్రాంతాల్లో ఇద్దరూ నిరంతరం బైక్‌లను చోరీ చేస్తున్నారు. మూడవ నిందితుడు షేక్ కలీమ్‌కు ఈ బైకులను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. శ్రీకాంత్ అనే నిందితుడు 2020 నాటి నుంచి పదే పదే బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడని పోలీసులు చెప్పారు. హైదరాబాద్ సిటీలోని వివిధ పోలీస్ స్టేషన్లలో శ్రీకాంత్ పై ఇప్పటికే ఐదు కేసులున్నాయి. చోరీకి గురైన బైక్‌లపై బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, బేగంపేట, గోపాలపురం, బోరబండ, మేడ్చల్, పేట్ బషీర్‌బాగ్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

# విశాఖ యోగాంధ్ర సూపర్ హిట్

## స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం



**విశాఖపట్టణం, జూన్21 (జనంసాక్షి) :** యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'యోగా దినోత్సవం రోజు విశాఖలో రికార్డు సృష్టించబోతున్నాం. 1.44 లక్షల మంది యోగా శిక్షకులు ఈ కార్యక్రమంలో నమోదు చేసుకున్నారు. శుక్రవారం 22 వేల మంది గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలతో గిన్నిస్ రికార్డు సాధించారు. రోజూ గంట సేపు యోగా చేస్తే ఎంతో మంచి ఫలితాలు ఉంటాయి. యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు. యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయి. యోగా దినోత్సవాన్ని 130 దేశాల్లో నిర్వహించుకుంటున్నారు. యోగాను అన్ని క్రీడల్లో భాగం చేయాలి. స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం కల్పిస్తాం. యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా ప్రధాని మోదీ మార్చారు. వికసిత్ భారత్‌లో భాగంగా రాష్ట్రాన్ని హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీగా మారుద్దాం. ప్రధాని స్ఫూర్తితో ఏపీలో నెల పాటు యోగాంధ్ర నిర్వహించాం. శరీరం, మనసు, ఆత్మ కలయికే యోగా. దీని వల్ల రోగనిరోధక శక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. యోగా ప్రజా ఉద్యమంగా మారింది.. జీవనశైలిలో భాగమైంది. రోజూ గంట పాటు యోగా చేయాలని పిలుపునిస్తున్నా. ఆసియా క్రీడలు, కామన్వెల్త్, ఒలింపిక్స్‌లో యోగాను చేర్చాలి. వన్ ఎర్త్-వన్ హెల్త్ సాధనకు అందరం కృషి చేద్దాం. యోగాంధ్ర కార్యక్రమం ట్రెండ్ సెట్టర్‌గా మారింది. ఇందులో భాగంగా 1.44 లక్షల మందికి శిక్షణ ఇచ్చాం. 1.40 లక్షలకు పైగా ప్రాంతాల్లో 2.17 కోట్ల మంది యోగాలో పాల్గొన్నారు. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రలో 3 లక్షల మందికిపైగా పాల్గొన్నారు. యోగాంధ్రలో భాగంగా 1.70 కోట్ల మందికి ధ్రువపత్రాలు జారీ చేశాం' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. యోగాంధ్ర సూపర్ హిట్ అని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని తెలిపారు. 3 లక్షల 3వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని.. ఒకేసారి రెండు గిన్నిస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు.

# ఆందోళనకరంగా ఉద్యోగాల కల్పన

## కొత్తవారికి ఎదురుచూపు..ఉన్నవారి తొలగింపు

## ఫీల్‌గుడ్ భావనలో ప్రధాని మోడీ



**ముంబై, జూన్21 (జనంసాక్షి) :** దేశంలో ఐటి ఉద్యోగాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు దిగ్గజ సంస్థలు ఉద్యోగులను ఉన్నపళంగా తొలగించడం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొత్తగా ఉద్యోగాల కల్పన కూడా అంతంతమాత్రంగానే ఉంటోంది. పట్టాలు పుచ్చుకుని బయటకు వస్తున్న వారిలో చాలామంది ఉద్యోగాలు దొరక్క ఆందోళన చెందుతున్నారు. దేశీయ ఐటీ దిగ్గజ సంస్థలు ఆరేడు త్రైమాసికాలుగా వెల్లడిస్తున్న ఆర్థిక ఫలితాల్లో నికర ఉద్యోగుల సంఖ్య తగ్గడమే కానీ, పెరిగింది లేదు. అయితే తాజా జులై-సెప్టెంబరు ఫలితాల్లో మాత్రం ఇందుకు భిన్నంగా ఉద్యోగుల సంఖ్య పెరగడం, తాజా ఉత్తీర్ణుల ఎంపికలనూ ప్రణాళిక మేరకు చేపడుతున్నామని ఆయా యాజమాన్యాలు ప్రకటించడం.. ఉద్యోగార్థులకు భవిష్యత్తుపై ఆశలు చిగురింప చేశాయనే చెప్పాలి. వివిధ సంస్థల్లో ఉద్యోగుల క్షీణత గణనీయంగా పెరుగుతూ వచ్చింది. కృత్రిమమేధ ప్రాజెక్టుల్లోనూ ఆర్డర్లు వస్తున్నట్లు వెల్లడించడం, అధునాతన సాంకేతికతలపై మన నిపుణులకు ఉన్న సామర్థ్యాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థలు గుర్తించినట్లయ్యింది. కళాశాల ప్రాంగణాల్లో ఎంపిక చేసి, గతంలో ఆఫర్ లెటర్ ఇచ్చిన అందరినీ తప్పనిసరిగా చేర్చు కుంటున్నట్లు ఈ సంస్థలన్నీ ప్రకటించాయి. కానీ జీతాలు పెరిగే కొద్దీ కొత్తవారిని తీసుకుంటూ పాతవారిని తొలగిస్తున్నారు. దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని మోడీ అభివర్ణించారు. పేదలకు 3 కోట్ల కొత్త పక్కా గృహాలు ఇచ్చాం. రూ.9 లక్షల కోట్ల ఇన్ఫ్రా ప్రాజెక్టులపై పని మొదలైంది. 15 వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. 8 కొత్త ఎయిర్ పోర్టుల పనికి శ్రీకారం చుట్టాం. యువతకు రూ.2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీ ఇచ్చాం. రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లను బదిలీ చేశాం. 70 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేశాం. 5 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేశాం. స్టాక్‌మార్కెట్ సూచీల్లో దాదాపు 7 శాతం వృద్ధి నమోదైంది. విదేశీ మారకద్రవ్యం 700 బిలియన్ డాలర్లను దాటేసింది. అంటూ ప్రధాని ఎక్కడికి వెళ్లినా చెబుతున్నారు. ప్రపంచ భవిష్యత్తును భారత్ నిర్ణయిస్తుంది. మా ప్రభుత్వ మూడో విడత పాలనతో రేటింగ్ ఏజెన్సీలు దేశ వృద్ధిరేటును గణనీయంగా పెంచాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న దేశమని ప్రధాని మోదీ అభివర్ణించారు. పేదల కష్టాలు తమకు బాగా తెలుసన్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయని గుర్తించడం లేదు.

# మరోమారు ప్రణీత్ రావు విచారణ



**హైదరాబాద్, జూన్21 (జనంసాక్షి) :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు మరోసారి విచారించారు. 5 గంటల పాటు ప్రణీత్ రావును సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఉదయం 11గంటలకు హాజరయిన ప్రణీత్ రావు...విచారణ ముగిసిన తర్వాత సాయంత్రం 4గంటలకు తిరిగి వెళ్లిపోయారు. ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారు, అప్పటి పోలీసు ఉన్నతాధికారుల ప్రమేయం ఈ వ్యవహారంలో ఏ మేరకు ఉందనే కోణాల్లో విచారణ కొనసాగినట్లు సమాచారం.

# కడప కమిషనర్‌కు మేయర్ షోకాజ్ నోటీసు

**కడప, జూన్21 (జనంసాక్షి) :** కడప మున్సిపల్ కమిషనర్ సహా ఏడుగురు ఉద్యోగులకు మేయర్ సురేశ్ బాబు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విధులు సరిగా నిర్వహించలేదని, వారంలో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. శుక్రవారం మేయర్ అధ్యక్షతన కడప కార్పొరేషన్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఈ ఏడుగురు ఉద్యోగులు హాజరుకాలేదు. దీంతో మేయర్ సురేశ్ బాబు వారికి షోకాజ్ నోటీసులు పంపారు. సమావేశానికి ఎందుకు రాలేదో సరైనా వివరణ ఇవ్వాలని తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370